ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

**శుక్రవారము, డిసెంబరు 5, 2008**

**12 వ శా. స. XV స. వాల్యూం -- IX నంబరు -- 5**

**శక సంవత్సరము - 1930, అగ్రహాయణం - 14**

**FRIDAY, THE 5th DECEMBER, 2008**

**12 L.A. XV S. VOL-- IX No. - 5**

**14 - Agrahayan, 1930 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| ఉప సభాపతి | ః | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ గురునాధ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ కె. నగేష్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | ః | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శి | ః | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచారి |
| | | శ్రీ జి.ఎల్. నవర్సింహారావు |
| చీఫ్ రిపోర్టర్ | | ః శ్రీమతి టి. సుశీల |

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**
**( పదిహేనవ సమావేశము : ఐదవ రోజు)**
**శుక్రవారము, డిసెంబరు 5, 2008**
**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**
**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

### విషయ సూచిక


**1.** సభా కార్యక్రమము
వాయిదా తీర్మానముల గురించి
**2.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
**3.** స్వల్ప వ్యవధి ప్రశ్నలు (అనుబంధము -1)
**4.** ప్రకటనలు
**1.** ప్రశ్నల జాబితాలో చేరని ప్రశ్నలను సభాసమక్షము నందు ఉంచుట గురించి
**2.** శాసనసభ బిజినెస్ ప్రకారం అడ్మిట్ కాబడిన ఆయా డిపార్ట్‌మెంట్స్ నుండి జవాబురాని అంశములను గురించి

5. సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు

6. జీరో అవర్

7. సంతాప ప్రతిపాదనలు

   1. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ బలుసు రామారావు మృతిపట్ల
   2. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ టి.ఎస్. శ్రీనివాసులు రెడ్డి మృతిపట్ల
   3. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ తుమ్మల వెంకట రమణా రెడ్డి మృతిపట్ల
   4. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీమతి పత్తి మణెమ్మ మృతిపట్ల

8. ప్రభుత్వ తీర్మానము

   " గోదావరి నదిపై బాబ్లీ మరియు 11 ఇతర ప్రాజెక్టుల అక్రమ నిర్మాణం చేపట్టి నందున వాటిని తక్షణమే ఆపివేయుటకు వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా కేంద్రాన్ని కోరుతూ "

   (ఆమోదించబడినది)

9. పన్నెండవ శాసన సభ పదిహేనవ సమావేశపు గణాంక వివరముల పట్టిక

&&&&&&&&&&&

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: Adjournment Motion given notice of by Smt.Padala Aruna Garu and others regarding abnormal increase of essential commodities and non-assistance of subsidy on gas and also shortage of kerosene in the market thereby women are facing a lot of problems in the State is disallowed.

2. Adjournment Motion given notice of by Sri E.Rajender Garu and others regarding abnormal increase of prices of essential commodities causing hardship to the common man is disallowed.
3. Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah Garu and others regarding abnormal increase of prices of rice and essential commodities and the failure of Civil Supplies Department in controlling the prices causing hardship to the common man is disallowed.
4. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding abnormal increase of essential commodities day by day causing hardship to the common man is disallowed.

5. Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding the need to solve various problems of artisans and also to the physically handicapped persons by providing financial assistance through the Financial Corporations is disallowed.
6. Adjournment Motion given notice of by Sri Komireddi Ramlu Garu regarding the need to enhance the wages to beedi women workers and also to establish a Commission and Hospital to the beedi workers in Metpally Constituency is disallowed and
7. The Adjournment Motion given notice of by Sri Gummadi Narsaiah Garu regarding the need to protect the Coastal Corridor in the State is disallowed.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్): టమోటాకు తగిన ధరలు రాక కుప్పలు తగలబెట్టుకుంటున్నారు సార్..... (అంటూ సభలో టమోటాను ప్రదర్శించారు)

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి): నిత్యావసరాల ధరలు, కూరగాయల ధరలు మండిపోతుంటే రెండు రూపాయల కిలో బియ్యం ఇచ్చినా ఏం ప్రయోజనం సార్? ధరలు అదుపు లేకుండా పెరిగిపోయాయి.

MR.SPEAKER: Let us take up the Question Hour. Today is the last day. After completing the Question Hour, we have to complete Babli Project. తరువాత అకాల వర్షాల కారణంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల మీద as agreed to, there will be a Statement.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు "ఇందిరమ్మ రాజ్యంలో సామాన్యుల బ్రతుకు భారం......." "అధిక ధరలకు హద్దు లేదు- కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి లేదు......." "ధరలు ఆకాశంలో- బ్రతుకులు పాతాళంలో" అని రాసివున్న ప్లకార్డులు సభలో ప్రదర్శించారు.)

(INTERRUPTIONS)

Today is the last day and ఈ రోజు చాలా పెద్ద అజెండా వుంది. మళ్లీ మీరు ఒక కొత్త ఇష్యూ తెచ్చారు..

SRI M.A.GAFFOOR(Kurnool): The Government is not serious about anything.

పౌరసరఫరాల శాఖా మంత్రి (శ్రీ కాసు వెంకట కృష్ణా రెడ్డి): రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో కట్టుదిట్టమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నది.

MR.SPEAKER: They want a Statement. What is your view on that?

శ్రీ కాసు వెంకట కృష్ణా రెడ్డి: సార్, నేను రాష్ట్రం నలుమూలలా పర్యటిస్తున్నాను. ఎన్నడూ లేనివిధంగా సడన్ సర్‌ప్రైజ్ విజిట్స్ చేస్తున్నాను.......

MR.SPEAKER: The question is, they want a Statement. Would you like to make a Statement or would you suggest any other form?

SRI NOMULA NARASIMHAIAH: Now, itself the Minister is ready.

SRI KASU VENKATA KRISHNA REDDY: It is left to the Hon'ble Speaker.

MR.SPEAKER: O.K. You make a Statement.

శ్రీ జి.కిషన్ రెడ్డి(హిమాయత్ నగర్)ః సార్, గ్రామీణ చేతివృత్తుల వారైన కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, గీతపని మొదలైన వారికి ఏ కార్పోరేషన్ వాళ్లూ, ఏ బ్యాంకు వాళ్లు రుణాలివ్వడం లేదు. అందువల్ల వాళ్లు వాళ్ల వృత్తులు కొనసాగించలేని పరిస్థితుల్లో ఆత్మహత్యలకు కూడా సిద్ధపడుతున్నారు.....

MR.SPEAKER: I have one suggestion. You can take it up in Zero Hour. We have on record and from the Government side also seeing the response, గవర్నమెంటు సైడ్ నుంచి వచ్చే రిప్లైని బట్టి ఏం చెయ్యాలనేది నిర్ణయం తీసుకోండి.

శ్రీ కొమిరెడ్డి రాములు(మెట్‌పల్లి)ః సార్, బీడీ వర్కర్స్‌కు సంబంధించిన సమస్యలపై మీ ఛాంబర్స్‌లో ఒక మీటింగ్ పెట్టించండి.

MR.SPEAKER: It is important to you. నేను మీరు లేవనెత్తిన సమస్య యొక్క ఇంపార్టెన్స్ తగ్గిచటం లేదు. ఈ విషయాన్ని మీరు కూడా జీరో అవర్‌లో లేవనెత్తండి. అప్పుడు ప్రభుత్వం దానిపై ఏమి సమాధానం చెబుతుందో వినండి........ దయచేసి ఇప్పుడు కూర్చోండి. నౌ వుయ్ విల్ టేకప్ ది క్వశ్చనవర్.....

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## రుణమాఫీ పథకం క్రింద రైతులకు ప్రోత్సాహకాలు

**ప్రశ్న నెం.1( 9951)**

సర్వశ్రీ/శ్రీమతి వి.సునీతా లక్ష్మారెడ్డి(నర్సాపూర్), డి. శ్రీధర్ బాబు(మంథని),ఇ.ప్రతాప్ రెడ్డి (ఆత్మకురారు), ఎస్.శైలజానాథ్ (సింగనమల), నాదెండ్ల మనోహర్(తెనాలి), ఆర్.సూర్యప్రకాశరావు (రాజమండ్రి), డి.నరేంద్ర కుమార్ (పొన్నూరు), కె.కళా వెంకట రావు(వునుకూరు), కె.హరీశ్వర్ రెడ్డి(పరిగి), ఎన్.అమర్‌నాథ్ రెడ్డి(పుంగనూరు), పి.కేశవ్ (ఉరవకొండ), కె.సుబ్బరాయుడు(నరసాపూర్), వి.నరేంద్ర రెడ్డి – గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. రుణాలను చెల్లించి వేసిన, రుణ మాఫీ పథకం వర్తింపుకు రాని రైతులకు ప్రోత్సాహకాలను ఇచ్చేందుకు ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన వుందా?

ఆ. అయితే, ఇప్పటివరకు ప్రభుత్వం గుర్తించిన అట్టి రైతుల సంఖ్య ఎంత?

ఇ. అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

**వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి) ః**

అ. అవునండీ. సకాలంలో తమ పంటరుణాలను తిరిగి చెల్లించి, కేంద్రప్రభుత్వ "2008,రుణ మాఫీ పథకం" క్రింద ప్రయోజనం పొందని రైతులకు రు. 5000/-ల వరకు ప్రోత్సాహకాన్ని సమకూర్చేందుకు ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేసెంది.

ఆ. ప్రభుత్వం దాదాపు 35,87,801 మంది రైతులను అర్హులుగా గుర్తించింది.

ఇ. 9.11.2008 తేదీన ప్రారంభమయిన "రైతు ప్రోత్సాహక ఉత్సవాలు" సందర్భంగా అర్హులయిన రెతులకు ప్రోత్సాహకాన్ని పంపిణీ చేయడానికి మొదట రు. 1600/-ల కోట్ల మొత్తాన్ని విడుదల చేసింది.

ఉ.8.40

శ్రీ డి.నరేంద్ర కుమార్ : అధ్యక్షా, మంత్రిగారు సభ ముందు వివరాలు ఉంచారు. ఎవరైతే రైతులు తాము తీసుకున్న పంట రుణాలను సక్రమంగా చెల్లించారో వారి కోసం రూ. 5వేల చొప్పున ఇచ్చే ప్రోత్సాహకానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణ మాఫీ విధానంలో ఒక్కొక్క బ్యాంకు ఒక్కొక్క విధంగా తీసుకుని అస్తవ్యస్థంగా చేయడం జరిగిందో, ఈ ప్రోత్సాహకం ఇచ్చే విషయాన్ని రుణ మాఫీ విధానంతో పోల్చినపుడు, దీనికి చాలా నిబంధనలు అమలు చేసిన విషయం వాస్తవమేనా? ఎందుకంటే ఈ రూ. 5వేల ప్రోత్సాహకం ఏదైతే వుందో దాన్ని కేవలం క్రాప్ లోన్స్‌కు మాత్రమే అమలు చేశారు. అసలు ఈ ప్రోత్సాహకాలు ఎందుకు ఇస్తున్నారో మంత్రిగారు చెప్పివుంటే బాగుండేది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రుణ మాఫీ పథకం వల్ల ఎవరైతే తాము తీసుకున్న రుణాలను సక్రమంగా కట్టిన రైతులున్నారో – మేము ఆరుగాలం కష్టపడి పంటలు పండినా పండకపోయినా సక్రమం గా రుణాలు చెల్లిస్తే, మా రుణాలు మాఫీ చేయలేదనే ఒక ఆవేదన ఆ రైతాంగంలో వుంటే దాని కోసం ఈ ప్రోత్సాహకాలు తీసుకొచ్చిన మాట వాస్తవమేనా అని అడుగుతున్నాను. దాదాపు 35,87,800 మంది రైతులను ఈ రూ. 5వేల ప్రోత్సాహకానికి అర్హులుగా గుర్తించినట్లు మంత్రిగారు చెబుతున్నారు. ఈ 35 లక్షల మందిలో ఏ ఏ కేటగిరీ క్రింద ఎంతెంత మంది రైతులున్నారు, అంటే సన్నకారు, చిన్నకారు రైతులు ఎంతమంది వున్నారు, పెద్ద రైతులు ఎంతమంది వున్నారనే వివరాలు సభ ముందు చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

రెండు – మంత్రిగారిని ఇంకొక విషయం అడుగుతున్నాను. ఈ 35 లక్షల మందిలో యావరేజ్‌గా ఒక్కొక్క రైతుకు ఎంత రుణం వుందో చెప్పాలి. ఈ నిబంధనలు చూస్తే – జీ.ఓ . నెం . 291 ప్రకారం రుణ మాఫీకి సంబంధించి 1997 నుంచి మార్చి, 2007 వరకు అంటే పది సంవత్సరాల కాలాన్ని తీసుకున్నారు. కానీ ప్రోత్సాహకాలకు సంబంధించి ఈ ప్రభుత్వం వచ్చిన 01.04.2004 నుంచి 28.2.2008 వరకు మాత్రమే తీసుకున్నారు, ఎందుకని? ఏవిధంగానైతే రుణ మాఫీకి 1997 నుంచి తీసుకుని అమలు చేశారో, ఆవిధంగా ప్రోత్సాహకాలకు తీసుకోకపోవడానికి గల కారణాలేమిటో చెప్పాలని కోరుతున్నాను. రుణ మాఫీ క్రింద ఒక రైతుకు గోల్డ్ లోను, క్రాప్ లోను, ఎన్ని రకాలైన రుణాలైనా వుండచ్చు, అన్ని రుణాలు మాఫీ అయిన పరిస్థితి వుంది. అయితే ప్రోత్సాహకానికి సంబంధించి మాత్రం మీరేమి చెబుతున్నారంటే, గోల్డ్ లోను తీసుకున్న రైతుకు దీని క్రింద బెనిఫిట్ రాదని చెబుతున్నారు. మరొక విషయం ఏమంటే ఈరోజు మీరు ఇచ్చే ఈ రూ. 5వేలను రైతుల ఎకౌంటులో వేస్తే, ప్రైవేటు/ప్రభుత్వ బ్యాంకుల వాళ్లు ఆ మొత్తాన్ని పాత రుణానికి సర్దుబాటు చేసుకుంటున్న పరిస్థితి వుందని మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. రైతులు ఈరోజు చాలా ఆవేదనలో వున్నారు. తమ పరువు పోతుందనో, పరపతి పోతుందనో అప్పు చేసి, బంగారు అమ్మి, పంట పండినా పండకపోయినా రుణాలను రైతులు సక్రమంగా కడితే , అటువంటి వారికి రుణ మాఫీ వర్తింపజేయకుండా

ఈ రూ. 5వేల ప్రోత్సాహకం ఇవ్వడం వల్ల ఆ రైతులకు కలిగే లాభమేమిటని అడుగుతున్నాను. ఖచ్చితంగా ఈ రైతులకు కూడా పూర్తి స్థాయిలో రుణ మాఫీ పథకాన్ని అమలు చేసే విధంగా ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాను.

శ్రీ యన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ఈ రూ. 5వేల ప్రోత్సాహకాన్ని ఎవరికి ఇస్తున్నారు, ఇంకా ఎంతమంది left out అయ్యారు, ఎంతమందికి రాలేదనే విషయాలు తెలియజేయాలని అడిగారు. నేనొకటే గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం రైతులకు రుణ మాఫీ అనే ఒక పెద్ద కార్యక్రమాన్ని తీసుకుంది. దాదాపుగా రూ. 62 వేల కోట్ల వరకు రైతు రుణాలు మాఫీ చేస్తే, అందులో రూ. 11350 కోట్లు మన రాష్ట్రానికి వచ్చింది. ఆల్‌మోస్ట్ 1/5 భాగం, చాలా పెద్ద ఎత్తున మనకు వచ్చింది. దీనికి కారణం గత నాలుగు సంవత్సరాలలో దాదాపు కోటి ఒక లక్ష మంది రైతులకు మనం అప్పు ఇప్పించాం కాబట్టి లబ్ధి అంత పెద్ద ఎత్తున కలిగింది. అప్పులు కట్టలేని రైతులందరూ కూడా ఎగ్గొట్టే మనస్తత్వం వున్న వాళ్లు కాదు. పంటలు లేకో, మరొక కారణం చేతో కట్టలేకపోయారు. అటువంటి వారికి పెద్ద సహాయం చేసింది కేంద్ర ప్రభుత్వం . మన రాష్ట్రంలో 63 లక్షల మంది రైతులకు ఈ లబ్ధి కలిగితే, బ్యాంకుల్లో అప్పులు పొంది ఈ రుణ మాఫీ దొరకనటువంటి వారు మరొక 38 లక్షల మంది రైతులు మిగిలిపోయారు. వీరంతా సక్రమంగా రుణాలు చెల్లించినటువంటి వారే. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇటువంటి ఆలోచన చేయలేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు మొదటి నుంచీ చెబుతూనే వున్నారు . just flash back చెబుతాను , I will take one minute. గౌరవ ముఖ్యమంత్రిగారు ఒకటి, ఒకటిన్నర సంవత్సరం క్రితం కేంద్ర ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనేమంటే – బ్యాంకుల్లో అప్పులు పొందిన రైతులు కోటి మంది వుంటే, అప్పులు పొందని రైతులు మరొక 20 లక్షల మంది వున్నారు, అప్పులు పొందిన రైతులు ఇబ్బందుల్లో వుంటే, అప్పులు పొందని రైతులు బయట రెండు, మూడు, నాలుగు రూపాయల వడ్డీకి అప్పులు తెచ్చుకుని అవస్థల్లో వున్నారు కాబట్టి కొంతమందికే గాకుండా one time క్రింద , భూమి ఉందన్న ప్రతి రైతుకూ రూ. 15 వేల గ్రాంటు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని ప్రతిపాదన పెట్టారు. సరే, దాని లోతుకు వెళ్లవలసిన అవసరం లేదు. చాలా మంది దాన్ని వ్యతిరేకించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అధికారంలో లేదు , మిగిలిన పార్టీలు కూడా వున్నాయి కాబట్టి అది కుదరలేదు. బ్యాంకులలో ఎవరైతే రుణాలు బకాయి పడ్డారో వారికి మాత్రమే చేయాలని చేశారు. It is a big package. ముఖ్యమంత్రిగారు ఆరోజు ఒక ఆలోచన చేశారు, అప్పు కట్టనటువంటి వారికి మాత్రమే ఇచ్చి, సక్రమంగా అప్పు కట్టిన వారికి ఇవ్వకుండా పోతే అది రాంగ్ మెస్సేజ్ పంపించినట్లవుతుందని. మనం ఒకటి గుర్తుకు తెచ్చుకోవాలి. దేవీలాల్ గారు రూ. 10 వేలు మాఫీ చేసినపుడు అప్పులు కట్టలేని వారికి మాత్రమే లబ్ధి కలిగింది. రెండేళ్ల క్రింద రూ. 2వేల కోట్లు ......

శ్రీ డి. నరేంద్రకుమార్ : అందరికీ ఇచ్చారు.

శ్రీ యన్ . రఘువీరారెడ్డి : O.K., I am going on record. మా అధికారులు నాకు ఇచ్చిన సమాచారం కరెక్ట్ కాదంటే సరిదిద్దుకోవడానికి నాకు ఇబ్బంది లేదు. మాకున్న అధికారిక సమాచారం ప్రకారం ఆనాడు కూడా అప్పు కట్టలేని వారికి మాత్రమే వచ్చింది. రెండేళ్ల క్రింద 16 జిల్లాలలో రూ. 2వేల కోట్ల వడ్డీ మాఫీ అయింది. అందులో కూడా ఎవరైతే సక్రమంగా కట్టలేనటువంటి వారున్నారో వారికి మాత్రమే వచ్చింది. సక్రమంగా కట్టిన రైతు – నేను కూడా సక్రమంగా కట్టకపోయి వుంటే నాకు కూడా ఈ లబ్ధి వచ్చేది కదా, భవిష్యత్తులో కట్టకపోతేనే మేలేమో అనుకుంటాడు, ఇది సరైనది కాదని ముఖ్యమంత్రిగారు ఆలోచించారు.

భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇటువంటి ఆలోచన చేయలేదు. ఈ రాష్ట్రంలో సక్రమంగా కట్టిన రైతుకు కనీస తక్షణ సహాయంగా రూ. 5వేల ప్రోత్సాహకం మనం ఇవ్వాలని ఈ కార్యక్రమం తీసుకున్నాం . 38 లక్షల మంది రైతులు మిగిలిపోతే అందులో దాదాపు 36 లక్షల మంది రైతులకు – నేను మీకు రిప్లైలో 35 లక్షల పై చిలుకు మంది రైతులని చెప్పాను, నిన్న బ్యాంకు అధికారులు వచ్చి 36 లక్షల మంది అని చెప్పారు . 36 లక్షల మందికి ఒక్కొక్కరికి రూ. 5వేల వరకు ఇచ్చాం, అయితే అందులో ఒక 50,60 వేల మంది, రూ. 3వేలు, 4వేలు పొందినవారున్నారు. రాష్ట్రంలో 30, 35 మండలాలు మినహాయిస్తే అన్ని మండల హెడ్ క్వార్టర్స్‌లో రైతు ప్రోత్సాహక ఉత్సవాలు పెట్టి ఇచ్చాం . రైతులు చాలా సంతోషంగా దాన్ని స్వీకరించారు. సక్రమంగా అప్పులు కట్టిన రైతులకు కూడా ఈ ప్రభుత్వం గుర్తింపునిచ్చిందని సంతోషపడ్డారు. ఇంకా ఎంతమంది మిగిలిపోయారని గౌరవ సభ్యులు అడిగారు. కోటి ఒక లక్ష మందిలో 63 లక్షల మందికి కేంద్ర ప్రభుత్వం ఇస్తే, మరొక రెండు లక్షల మంది మిగిలిపోయిన వారున్నారు. వాళ్లలో ఏదో ఒక విధంగా లబ్ధి పొందిన వారున్నారు. రెండు ఎకౌంట్లు వున్నవారు, లోన్ వైవర్ వచ్చిన వారున్నారు. Almost all farmers in the state were covered. ప్రతి రైతుకూ ఒక సహాయం చేయాలని చేశాం . ఇంత గొప్ప సహాయం భారతదేశంలో ఎవ్వరూ చేయలేదు. దానికి రూ. 1600 కోట్లు ఇప్పుడు రిలీజ్ చేశాం, మరొక రూ. 177 కోట్లు కావాలంటే అది కూడా విడుదల చేయడానికి నిన్న ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు. మీరు ఇచ్చే రూ. 5వేల ను బ్యాంకులు పాత అప్పులకు జమ చేసుకుంటున్నాయని గౌరవ సభ్యులు నరేంద్ర గారు చెప్పారు. నేను అస్యూరెన్స్ ఇస్తున్నాను, మేము ఇప్పటికే బ్యాంకులకు ఆదేశాలు ఇచ్చాం . మేము ఇచ్చిన క్రెడిట్ అడ్వయిజ్‌ను రైతు బ్యాంకుకు ఇచ్చిన వెంటనే క్యాష్ ఇవ్వమని చెప్పాం . ఏవిధమైన ఇబ్బంది కూడా లేదు అధ్యక్షా .

ఉ.8.50

శ్రీ చాడా వెంకట రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారికి ఉన్న భాషతో అనర్గళంగా మాట్లాడడం జరిగింది. రైతు ప్రోత్సాహకాలలో మేముప్రత్యక్షంగా పాల్గొన్నాము. మంత్రిగారు కూడా ఒక మండల కేంద్రంలో జరిగిన దానికి వచ్చారు. మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కూడా వచ్చారు. రైతులు పడ్డ ఆవేదన వారి ముందే జరిగింది. రైతుకు సంబంధించి ఎన్ని బ్యాంకులలో ఖాతాలు తీసుకుంటే అన్ని బ్యాంకులలో రద్దు అయ్యాయి. ఒక్కొక్కరికి రు.50 వేల నుండి రు.1 లక్ష వరకు రద్దు అయ్యాయి. అదే రైతు రెగ్యులర్‌గా రెండు మూడు బ్యాంకుల్లో కడితే ఒకటే ప్రోత్సాహకం ఇవ్వడం ఎంతవరకు సమంజసం? సభలో గట్టిగా అడిగాము. దానిలో క్లారిటీ కావాలి. ఏప్రిల్4, 2004 నుండి ఫిబ్రవరి, 2008 వరకు కట్టిన వారికి వర్తిస్తుందని చెప్పారు. మధ్యలో 2006, 2007లో పూర్తిగా కట్టిన వారు ఫుల్ పేమెంట్ కట్టిన రశీదులు పట్టుకొని వచ్చారు. అక్కడున్న ఇన్‌ఛార్జ్, స్పెషల్ ఆఫీసర్‌ను అడిగితే ఎమ్ఆర్ఒ ఆఫీసులో ఒక మనిషిని పెట్టాము , నోట్ చేసుకోమని చెప్పారు. ఎంతమందికి ప్రోత్సాహకాలు ప్రకటించారు? అందులో ఎల్జిబుల్ అయినప్పటికీ అనివార్య కారణాల వల్ల లిస్టులో రాని వారి సంఖ్య ఎంత? జిల్లాల వారీగా లిస్టు వచ్చిందా? ఎల్జిబుల్ అయి ఇవ్వని వారందరికీ ఇస్తారా, లేదా? రెగ్యులర్‌గా కట్టిన వారికి చాలా బ్రహ్మాండంగా ఇస్తున్నామని చెప్పారు. రు.5000 బ్రహ్మాండం అంటే ఎలా? బ్యాంకర్సు పేమెంట్ అక్కడ నగదు ఇస్తారని చెప్పారు. కాని మేము బ్యాంకుల వద్దకు వెళ్లి ధర్నా చేయడం జరిగింది. అప్పులు కట్టిన వారికి పూర్తిగా మాఫీ చేస్తారా? ఎన్ని ఖాతాలుంటే చేస్తారు? రెగ్యులర్‌గా కట్టేవారికి ఒకటే ఇస్తారని రైతులలో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత ఉందని తెలియచేస్తున్నాను.

శ్రీ ఇ. రాజేందర్(కమలాపురం): రైతు రుణాల మాఫీ కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం . ప్రోత్సాహకాలకు సంబందించి మంచి నిర్ణయం తీసుకున్నారు. చాడా వెంకటరెడ్డిగారు చెప్పినట్లు రెండు,

మూడు బ్యాంక్సులో తీసుకున్న వారికి ప్రాక్టికల్‌గా ప్రాబ్లమ్ ఉంది. కాబట్టి దానికి సంబంధించి స్పష్టమైన ప్రకటన చేయాలని కోరుతున్నాను. సహకార సంఘాలలో రుణాలు తీసుకున్నారు. అది మంత్రిగారికి క్లియర్‌గా తెలుసు. అసలు గరీబోళ్లు వాళ్లు . బుక్ అడ్జస్ట్‌మెంట్ చేసుకొని రెగ్యులర్‌గా కట్టినట్టు చూపించారు. కాబట్టి వారికి రుణాలు మాఫీ కాలేదు. అది పూర్తి స్థాయిలో అమలు అవుతుందా, లేదా? బుక్ అడ్జస్ట్‌మెంట్ చేసుకున్న వారికి రుణాలు మాఫీ చేసే ఆస్కారం ఉందా, లేదా? గతంలో ఒక బ్యాంకులో 400 ఖాతాలుంటే 150 మంచి ఖాతాదారులుండేవారు. వారికి బ్యాంకు వారు లోను ఇవ్వాలంటే ఇబ్బంది పడేవారు కాదు. అందరూ బ్యాంకులకు వెళ్లేసరికి పాజిటివ్‌గా రిసీవ్ చేసుకోకుండా రుణాలు ఇవ్వడంలో ఇబ్బంది పెడుతున్నారు. మొత్తం మాఫీ అయిన వారికి రుణాలు కావాలంటే పాస్‌బుక్స్ లేకుంటే పహణీల మీద ఇచ్చేవారు. బ్యాంకుల వద్ద స్టాఫ్‌ను పెట్టకపోతే అందరికీ రుణాలు వచ్చే ఆస్కారం లేదు కాబట్టి దాని గురించి మంత్రిగారు చెప్పాలి. గవర్నమెంట్ భూములు ఇచ్చిన వారికి లీజు తీసుకున్న వారికి లోన్సు ఇస్తామని మంత్రిగారు చెప్పారు. కాని అది అమలు కావడం లేదు. గవర్నమెంట్ పరంగా భూములు తీసుకున్నవారు, కౌలు రైతులు అసలు పేదవారు. కాబట్టి వారికి లోన్సు ఇచ్చే విషయంలో గవర్నమెంట్ స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: ఇది చాలా ప్రధానమైన అంశం . రైతుకు రుణ మాఫీ క్రింద ప్రోత్సాహకం ఇవ్వడం గురించి హర్షించాము. ముఖ్యమంత్రిగారికి స్వయంగా ఇక్కడే కృతజ్ఞతలు తెలిపాము. నాకు, వెంకటరెడ్డికి సభలో ఇంకొంత మందికి రు.5వేలు వచ్చిన మాట నిజమే. నేను 1985 నుండి వ్యవసాయం చేస్తున్నాను. దానిలో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో నా శ్రమ ముడిపడి ఉంది. రు.10 లక్షల పంట గత సంవత్సరం ప్రభుత్వానికి, ప్రజలకు ఇచ్చాను. నేను కట్టినందుకు రు.5వేలు ఇచ్చారు. అసలు లేని దానికంటే ఏదో కొంత వచ్చింది కాబట్టి మంచిదే. రైతులను గంభీరమైన మాట లతో పొగుడుతారు. రైతుల బాధలు పోగొడతారనుకుంటే పోగొట్టలేదు. గతంలో రైతులకు ఎరువుల కొరత లేదని విశ్వాసం పొందాలని చూశారు. రైతు ప్రోత్సాహకాల రద్దుకు సరిపడ ఆదాయానికి సంబంధించి ఎక్కడా సమానమైన డబ్బు లేదు. గతంలో ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ రైతులు నాలుగైదు రూపాయలకు వడ్డీకి అప్పులు చేసి నానా అవస్థలు పడుతున్నారని చెప్పారు. నేను కోపరేటివ్ మినిస్టర్‌గారితో మాట్లాడాను. నా నియోజకవర్గంలో రైతు ప్రోత్సాహకాలు రు.1కోటి పైచిలుకు అయితే మీరు ఇచ్చింది కేవలం రు.20 లక్షలు . నల్గొండలో గొల్లగూడెం సొసైటీ ఉంది. వారికిరు.1.10కోటి ఉంటే రు.10 లక్షలు మాత్రమే ఇచ్చారు. వారు అప్పు రాక అల్లాడుతున్నారు. మీరిచ్చిన దానికంటే వారికి ఎక్కువ లాభం జరిగిందా చెప్పండి. మెటీరియలైజ్ కాకపోతే అది మీ చేతకానితనము. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందంటున్నారు. రైతులేమో అల్లాడిపోతున్నారు. రైతు రుణమాఫీ శాపమా, వరమా? ముఖ్యమంత్రిగారు రైతు బాంధవుడు. అన్ని రకాలుగా ముందుకు తీసుకుపోతున్నామని చెబుతున్నారు. ఎన్ని కోట్ల రూపాయలు ఎక్యుములేట్ అయింది? అనంతపురం జిల్లా వేరుశెనగ రైతులు పంటల భీమాకు సంబందించి రాక అల్లాడుతున్నాడు. పత్తి రెండు క్వింటాల్సు కూడా రాలేదు. లక్షల రూపాయలు మునిగిపోయారు. వారిని ఆదుకుంటారా, లేదా?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: గౌరవ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను. ముఖ్యమంత్రిగారు రైతులందరి శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని 36 లక్షల మంది రైతులు డిసిప్లెన్‌గా కట్టిన రైతులకు రు.5వేలు రైతు ప్రోత్సాహకాల క్రింద ఇచ్చాము. అది బాగా జరిగిందని మంచిదని వారు ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిని అభినందించారు.

ఉ 9.00

( అంతరాయం )

మీరు డిఫర్ అయితే మీరు చెప్పండి. I am going on record. ఎవరైతే ధన్యవాదాలు చెప్పారో వారికి నేను థ్యాంక్స్ చెబుతున్నాను. మీరు డిఫర్ అయ్యే వాళ్లు, దయచేసి వారికి అవకాశం ఇవ్వండి సార్. ఇది మంచిది కాదని వారు చెప్పాలి. ప్రజలను వినని, నాకు ఏమీ అభ్యంతరం లేదు. 5 వేల రూపాయల చొప్పున 22లక్షలా 40 వేల మంది స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కు లబ్ధి దొరికింది. 13 లక్షల 47 వేల మంది పెద్ద రైతులకు కూడా ఈ లబ్ధి దొరికింది. దాదాపు 13 వేల మంది టెనెంట్ ఫార్మర్స్‌కు కూడా ఈ 5 వేల రూపాయల లబ్ధి దొరికింది. ఇవాళ మేము ఒక పక్క అభినందిస్తున్నాము. మా చాడా వెంకట రెడ్డి గారు, కామ్రేడ్ నోముల నర్శింహయ్య గారు, జూలకంటి రంగారెడ్డి గారు తరువాత కె. చంద్రశేఖర రావు గారు, టిఆర్‌యస్ చీఫ్, మన హరీష్ రావు గారు, మా కొలీగ్, రామలింగారెడ్డి గారు, ముత్యం రెడ్డి గారు, రైతు సెల్ ప్రెసిడెంట్, తరువాత నరేంద్ర గారు, ఎంపి., ఇలాంటి వారందరూ కూడా అప్పు తీసుకొని వాళ్లు సక్రమంగా కట్టారు. నిజంగా వాళ్లను అభినందిస్తున్నాను. వాళ్లు సక్రమంగా కట్టారు కాబట్టి వాళ్లను కూడా ప్రోత్సహించాలి, వాళ్లను కూడా బాధపడనీయొద్దు. ఈ రోజు 36 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూర్చాము. ఆ జాబితాలో వాళ్లు కూడా రావడం నిజంగా మాకు ఆనందాన్ని, సంతోషాన్ని కలిగిస్తుంది, చాలా మంచిది. నిజంగా నోముల నర్శింహయ్య గారు, చాడా వెంకట రెడ్డి గారు అయితే సభలోనే వారు అభినందించి, వాళ్లు ఇన్‌సెంటివ్ కూడా తీసుకోవడం అనేది నిజంగా రైతు ప్రభుత్వంగా మాకు సార్థకత లభించింది అని మాకు అనిపించింది. ఇంకా ఎంతమంది మిగిలిపోయారని వాళ్లంతా అన్నారు. కిషన్ రెడ్డి గారికి వచ్చిందో, లేదో నేను వెరిఫై చేయలేదు, మళ్లీ నేను కనుక్కోని చెబుతాను.

( అంతరాయం )

శ్రీ టి. హరీష్‌రావు (సిద్దిపేట) : సార్, మంత్రిగారు మాట్లాడుతూ ఈ ఇన్‌సెంటివ్ అనేది మీ అందరికీ వచ్చిందని అంటూ అందులో మా పేర్లు తీసుకున్నారు. మా సహచరుడు రామలింగారెడ్డి పేరు తీసుకున్నారు. అదే విధంగా మా నాయకుడు చంద్రశేఖర రెడ్డి గారి పేరు తీసుకున్నారు. దురదృష్టం ఏమంటే ఇంతవరకూ ఏ బ్యాంకులో కూడా ఒక్క రూపాయి అప్పు నేను తీసుకోలేదు, మరి ఎట్లా మాఫీ అయిపోయిందో మాకైతే అర్థం కావడం లేదు. అంటే ఈ ప్రభుత్వం యొక్క లిస్ట్ ఎంత తప్పుల తడకగా వుందంటే ఇవాళ గౌరవసభ్యులు కూడా తీసుకోనటువంటి అప్పులు మేము మాఫీ చేశాము, 5 వేల రూపాయల ఇన్‌సెంటివ్ కూడా ఇచ్చామని మంత్రిగారు చెబుతున్నారంటే ఇది అర్థం చేసుకోవాలి. ఈ సందర్భంగా మంత్రిగారిని కూడా నేను కోరేదేమిటంటే ఆ రెవిన్యూ మేళాలో మేము వెళ్లినప్పుడు చాలా మంది రైతులు మేము అప్పు తీసుకున్నాము, మాకు మాఫీ కాలేదని చెప్పి మాట్లాడారు. ఇంకా కొంత మంది రైతులు ఎవరికైతే పూర్తిగా రుణ మాఫీ అయిపోయిందో, మళ్లీ వాళ్లకు 5 వేల రూపాయల ఇన్‌సెంటివ్ వచ్చినటువంటి పరిస్థితి పూర్తిగా తప్పుల తడకగా ఈ లిస్టులు వున్నాయి. ఈ సభ సాక్షిగా, మీ సాక్షిగా రామలింగారెడ్డి గారు గానీ, నేను గానీ, మరి ఇంకా మిగిలిన సభ్యుల విషయం తెలియదు, మేము అయితే అసలు అప్పు తీసుకోలేదు, అసలు మాకు వ్యవసాయం కూడా లేదు, ఒక్క ఎకరా భూమి కూడా లేదు. మాకు అప్పులు మాఫీ చేశామని మంత్రిగారు చెప్పడం చాలా దురదృష్టకరం. దయచేసి ఇది సరిచేయాలి. చాలా చోట్ల, చాలా మండలాలలో, గ్రామాలలో కూడా తప్పులు జరిగినాయి. రైతులందరూ కూడా బాధపడుతున్నారు. ఇంకా చాలా మందికి మాఫీ కాలేదు కనుక దయచేసి వాటిని వెంటనే సరి చేయాలని చెప్పి నేను మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యన్. రఘువీరారెడ్డి : హరీష్‌రావు గారు నాకు మంచి మిత్రుడు. ప్రభుత్వానికి, రాజశేఖర రెడ్డి గారికి క్రెడిట్ ఇవ్వడానికి వారికి మనసొప్పదు, అందువల్ల చాలా తెలివిగా మాట్లాడుతున్నారు. హరీష్‌రావు వ్యవసాయం చేయడనేది నాకు బాగా తెలుసు. ఇరవై నాలుగు గంటలూ రాజకీయాలు చేస్తారు, సేద్యం చేయడనేది నాకు బాగా తెలుసు, కానీ వారి కుటుంబంలో వున్నారు అధ్యక్షా. వారి కుటుంబసభ్యులంతా వ్యవసాయం చేసే వాళ్లే. రామలింగారెడ్డి గారు గానీ, నోముల నర్సింహయ్య కూడా సేద్యం చేయడు. 10,15 ఏళ్లయింది అతను సేద్యం చేయకుండా, ఈవెన్ మా చాడా వెంకట రెడ్డి గారు కూడా. పేర్లు చెప్పినామంటే వాళ్లు మీటింగ్‌లో మాట్లాడారు, ఇప్పుడు దానిని వెనక్కు తీసుకోలేరు. హరీష్‌రావు గారు అక్కడ మాట్లాడలేదు కాబట్టి ఇప్పుడు మాట్లాడుతున్నారు. Any way, no problem. నేను తప్పు పట్టడం లేదు. నేను అలా చెబుతున్నానంటే ఇలాంటి కుటుంబాలు కూడా వ్యవసాయం బాగా చేయాలి, వాళ్లు కూడా మనసు నొచ్చుకోవద్దు అనే భావంతో చెబుతున్నటువంటిది. పూర్తి టెక్నికల్‌గా నా పేరు లేదు, నేను వ్యవసాయం చేయలేదు అంటే దానికి మేము చేసేదేమీ లేదు. ఎనీ హౌ, ఇందాక హరీష్ రావు గారు మాట్లాడుతూ చాలా మంది మిగిలిపోయారని అన్నారు. I am going on record. కోటీ ఒక లక్ష రైతులు, అప్పులు పొందిన రైతులు బ్యాంకుల నుండి 63 లక్షలా 41 వేల మందికి waiver కింద వచ్చింది. 36 లక్షల మందికి ఈ రోజు 5 వేల రూపాయలు ఇస్తున్నాము. ఇంకా ఎంతమంది మిగులుతారు? లక్షన్నరా, రెండు లక్షలా? కోటి ఒకటిన్నర లక్ష, రెండు లక్షల మంది వాళ్లకు కూడా I am going on record, రెండు, మూడు అకౌంట్‌లు వుంటే ఏదో ఒకటి వచ్చింది. సో, ఏ ఒక్క రైతు కూడా దీని నుండి left over కాలేదు. ఒకవేళ ఇంకా ఎవరైనా, ఏ ఒక్క రైతు అయినా ఇలా నేను సక్రమంగా చెల్లించాను, నాకు రాలేదని ఏ ఒక్క రైతు, ఏ ఒక్క రైతు వున్నా దయచేసి చెప్పండి, వాళ్లకు 5 వేల రూపాయలు upto 5 thousand rupees ఇప్పించేటటువంటి పూచీ, బాధ్యత మాదని చెబుతున్నాను. వాళ్లంటూ వున్నారు, చాడా వెంకట రెడ్డి గారు తరువాత మిగిలినటువంటి సభ్యులు రాజేంద్ర గారు బాధపడ్డారు గత మూడు, నాలుగు సంవత్సరాలు బ్యాంకులలో బాగా ఇచ్చారు. Yes, you are right. కేంద్ర ప్రభుత్వం 2004వ సంవత్సరంలో ఒక నిర్ణయం తీసుకుంది. ఎంతమంది అయితే రైతులు అప్పులు పొందివున్నారో దానికంటే డబుల్ చేయాలని. We are very proud to go on record. 9 వేల కోట్లు అధ్యక్షా. మేము అధికారంలోకి వచ్చినప్పుడు 9 వేల కోట్ల రూపాయలు బ్యాంకులలో అప్పులు పొందిన రైతులకు ఈ సంవత్సరం 26 వేల కోట్ల రూపాయలు ఇప్పించబోతున్నాము. అధ్యక్షా, 300%, increase is 300%. Entire country వాళ్లకు 100% చేయాలంటే 300% ఎక్కువ చేశాము. అందువల్లే దేశమంతా 62 వేల కోట్లరూపాయలు వస్తే మనకే 11,350 కోట్ల రూపాయల లబ్ధి కలిగింది. రైట్, ఇప్పుడు ఈ సీజన్‌లో అంత ఎక్కువగా లేదని అంటున్నారు. ముఖ్యమంత్రి గారు పదే,పదే కేంద్ర ప్రభుత్వంతో వాదించింది ఇదే అధ్యక్షా. ఈ రకమైన మాఫీలు చేయడం ద్వారా సిస్టం కొలాప్స్ అవుతుంది. గ్రాంట్ ఇద్దామనేటటువంటిది తప్పకుండా బ్యాంకు వాళ్లు కూడా చెబుతున్నారు. ఇది మళ్లీ పట్టాల మీదకు రావాలంటే మరో రెండు సంవత్సరములు పడుతుంది. మేము కాదని చెప్పము. We are putting our best efforts. 26 వేల కోట్ల రూపాయలు ఇప్పించాలి. పోయిన సంవత్సరం 20 వేల కోట్ల రూపాయలు ఇప్పించాము, ఈసారి 26 వేల కోట్ల రూపాయలని అనుకున్నాము. ఇప్పటికే 11 వేల కోట్ల రూపాయలు ఇప్పించాము. We are putting our best efforts. వీటిని కూడా అప్పుడు 14 శాతం అంటే ఈ రోజు this is the only State in the entire country. పావలా వడ్డీతోనే రైతులకు రుణాలు ఇప్పిస్తున్నటువంటి ఏకైక రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రం అధ్యక్షా.

( సభలో చప్పట్లు )

అది కూడా చేస్తున్నాము అధ్యక్షా. So, దానిని by and large అందరూ కూడా అభినందిస్తున్నారు. నిజంగా మీ అందరికీ కూడా ధన్యవాదాలు. ఇంకా దీనిలో ఏమైనా ఇబ్బందులు వుంటే స్పెసిఫిక్‌గా మా దృష్టికి తీసుకురండి. ఫైనల్‌గా I request the entire House. ఏదైనా ఒక మంచి పని చేస్తున్న వాళ్లను ఒక మంచి మాటతో అభినందించవలసిన అవసరం వుంది. ఈ రోజు రాష్ట్రంలో వుండే ఒక కోటి 20 లక్షల రైతు కుటుంబాలు కూడా ఈ రైతు ప్రభుత్వాన్ని, రాజశేఖర రెడ్డి గారిని అభినందిస్తున్నాయి.
ఉ.9.10

ఎలక్షన్స్ దగ్గరున్నాయి కాబట్టి మిగిలిన వాళ్లు డిఫర్ కావొచ్చు. I request the entire House ... ముఖ్యమంత్రి గారు చేపట్టిన ఈ రైతు సహాయక కార్యక్రమాన్ని అందరూ అభినందించాలని కోరుతున్నాను.

శ్రీ డి. నరేంద్రకుమార్: అధ్యక్షా, రఘువీరారెడ్డి గారి గురించి రైతులకు తెలుసు. ఆయన మాటల మనిషి తప్పితే చేతల మనిషి కాదని చాలా సంఘటనల ద్వారా మనకు తెలుసు. చాలా గంభీరమైన ఉపన్యాసాలు ఇచ్చారు. మంత్రి గారిని నేను రెండు ప్రశ్నలు అడిగాను. ఈ రాష్ట్రంలో 35 లక్షల మంది రైతులలో 22 లక్షల చిన్న , సన్నకారు రైతులున్నారు. 35 లక్షల రైతుల మీద అప్పు ఎంత ఉందని అడిగితే సమాధానం చెప్పలేదు. అడిగిన వాటికి సమాధానం చెప్పరు, అడగని వాటికి సమాధానం చెబుతారు, అదే మంత్రి గారి గొప్పతనం. ముఖ్యమంత్రి గారిని ప్రశంసించాలని వారు అంటున్నారు. ఖచ్చితంగా ఆ విధంగా చేస్తాము. ముఖ్యమంత్రిగారు, మేము కేంద్రం వద్దకు వెళ్లామని ఇందాక ఆయన అన్నారు. రుణ మాఫీ అమలు చేయాలని కేంద్రప్రభుత్వం చెప్పినప్పుడు, అప్పటికప్పుడు అగ్రికల్చర్ మినిస్టర్ అక్కడికి వెళ్లారు. మీరు రుణమాఫీ ఇవ్వొద్దు, ప్రతి సంవత్సరం అయిదు వేల రూపాయల సబ్సిడీ చొప్పున ఇద్దామని ప్రతిపాదన పెట్టిన గొప్ప ముఖ్యమంత్రి గారు రాజశేఖరరెడ్డి గారు. నిజంగా రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే, ఆ రోజు రుణమాఫీ విషయంలో ఈ విధంగా కాదు, ప్రతి ఒక్క రైతుకూ రుణమాఫీ పథకాన్ని అమలు చేసే విధంగా నిర్ణయం తీసుకోండని కేంద్రప్రభుత్వాన్ని అడగాలి. ఆ విధంగా అనకుండా అయిదు వేల రూపాయల సబ్సిడీ ఇవ్వమని చెప్పారు. 35 లక్షల మంది రైతులలో 22 లక్షల మంది చిన్న, సన్న కారు రైతులున్నారు. వారికి రెండు, రెండున్నర ఎకరాలకు మించి పొలం లేదు. ఆ సభలకూ ప్రోత్సాహకాలకు మేము కూడా వెళ్లాము. మేము కష్టపడి అప్పులు తీరిస్తే, అయిదు వేల రూపాయలా మాకిచ్చే బహుమానం అని రైతులు మమ్మల్ని అడిగారు. రైతుల రుణాలను మాఫీ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. పెద్ద రైతులను తీసివెయ్యండి, చిన్న, సన్నకారు రైతుల రుణాలను మాఫీ చేయాలని కోరుతున్నాను. పూర్తిగా వారి రుణాలను మాఫీ చేయండి. అప్పుడు ఖచ్చితంగా మేము ఈ ముఖ్యమంత్రి గారికి అభినందనలు తెలుపుతాము. మీరు మాటలతో రైతాంగాన్ని మభ్య పెట్టే ప్రయత్నం ఇంతకుముందు చేశారు. ఇప్పుడు ఆ విధంగా చేయవద్దని అంటున్నాను. ఈ రాష్ట్రంలో రైతులకున్నంత రుణభారం దేశంలో ఏ రాష్ట్రంలోని వారికి లేదని మా దగ్గర నివేదికలు ఉన్నాయి. 82 శాతం మంది రైతులు రుణభారంతో ఉన్నారని నివేదికలు చెబుతున్నాయి. రైతుల దగ్గర డబ్బు ఉండి వారు అప్పులను కట్టలేదు, వేరే గత్యంతరం లేక కట్టారు. వాళ్ల పరువును కాపాడుకోడానికి కట్టారు. చిన్న,సన్నకారు రైతుల రుణాలను మాఫీ చేస్తే ఖచ్చితంగా ముఖ్యమంత్రి గారిని అభినందిస్తాము. కేవలం అయిదు వేల రూపాయల సబ్సిడీ ఇస్తే సరిపోదని మనవిచేస్తున్నాను. వి.పి. సింగ్ గారు నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు కోట్ల రూపాయల రుణాన్ని మాఫీ చేశారు. స్వర్గీయ ఎన్.టి. రామారావు గారు నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు కూడా రుణాలను మాఫీ చేశారు.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రి గారు రైతుకుటుంబం నుండి వచ్చారు. ఆయన మాటలలో విశ్వసనీయత లేదు. ఎరువుల కొరతే అందుకు ఉదాహరణ. ఈ ప్రోత్సాహకం అనేది మీకు మీరు ఆలోచించుకున్నారు మంత్రిగారూ. జయతిఘోష్ సిఫారసుల వల్ల రైతులకు లాభం జరుగుతుందని చెబితే ఆవగింజంత కూడా మీరు వాటిని లెక్క చేయలేదు. పక్కన పడేశారు. ప్రోత్సాహకంతో రైతు పైకి వచ్చేస్తాడని చెబుతున్నారు. ఈ ఆత్మస్తుతి, పరనిందతో మీరు ఎంత కాలం గడుపుతారు? కాలం దగ్గర పడింది. ఆరిపోయే ముందు దీపం బాగా వెలుగుతుంది. కేంద్రప్రభుత్వం నుండి వచ్చిన డబ్బు ఇప్పటివరకూ బ్యాంకులో ఎందుకు జమ చేయలేదో చెప్పమని అడిగితే చెప్పలేదు. పోయిన సంవత్సరం అరవై శాతం టార్గెట్‌ను కూడా ఎచీవ్ చెయ్యలేకపోయారు. రాష్ట్రస్థాయి బ్యాంకర్స్ మీటింగ్‌లో మీరు ఎచీవ్ చేస్తామన్న టార్గెట్ ఎంత, ఎచీవ్ చేసింది ఎంతో చెప్పవని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, మిత్రుడు నరేంద్రకుమార్‌ని నిజంగా అభినందించాలి. తెలుగుదేశం పార్టీ తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉంది. అందులో ఏడు సంవత్సరాలు కరవే. చివరికీ కృష్ణా, గోదావరి పరీవాహక ప్రాంతాలు కూడా కరవును చవిచూసాయి. ఏడు సంవత్సరాలు రాష్ట్రం కరవుతో అల్లాడినప్పుడు వాళ్లు రైతుల అప్పులను మాఫీ చేశారా అని అడుగుతున్నాను. వడ్డీ మాఫీ చేశారా అని అడుగుతున్నాను. వాళ్లు చక్రం తిప్పారు. సిట్ అంటే సిట్, స్టాండ్ అంటే స్టాండ్ అన్నట్లు ప్రధానమంత్రులను తయారుచేశారు. ఇటువంటి రిలీఫ్ ఇవ్వాలని కనీసం కేంద్రప్రభుత్వాన్ని అడిగినట్లు వారికి గుర్తుందా అని అడుగుతున్నాను. వీళ్లు ఈనాడు బరితెగించి మాట్లాడుతున్నారు. మా ప్రభుత్వం ఒట్టి మాటలు చెబుతున్నారని, మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అంటున్నారు. ఇది క్వశ్చన్ అవర్. Let me confine myself. వీళ్లు అధికారంలో ఉన్న 9 సంవత్సరాలలో 2000-01 లో వర్షాలు ఎక్కువగా పడ్డాయి. అప్పుడు హయ్యస్ట్ ప్రొడక్షన్ 161 మెట్రిక్ టన్నులు. వాళ్లు ఉచితంగా కరెంట్ ఇస్తామని అన్నారు, ఆ విషయం ఏమి చేశారని అడుగుతున్నాను. 9 సంవత్సరాలలో క్వింటాల్ వరిధాన్యం మీద కేవలం అరవై రూపాయల మద్దతు ధరను ప్రకటించారు. మేము ఈ నాలుగున్న సంవత్సరాలలోనే 930 రూపాయలు పెంచాము. క్వింటాల్‌కి 350 రూపాయలు పెంచడం జరిగింది. వచ్చే ఖరీఫ్‌కి వెయ్యి రూపాయలు ....

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

వినండి మీరు. వాస్తవాలు వినలేరు. మీకు చేత కాదు. ఒకటి, రెండు విషయాలు చెబితేనే వారికి నరాలు చిట్లిపోతున్నాయి అధ్యక్షా. మొత్తం అన్నీ వింటే పరిగెత్తి పారిపోతారు. రైతులకు 9 సంవత్సరాలలో ఒక్క మంచి పనిచేశారా అని అడుగుతున్నాను.

ఉ.9.20

నోముల నర్సింహయ్య గారు మాట్లాడుతూ ఎంత మందికి అప్పులు ఇప్పించారని అన్నారు. మేం అధికారంలోకి వచ్చేటప్పటికి యాభై తొమ్మిది లక్షల మంది రైతులు అప్పులు ఇస్తే, మేం అధికారంలోకి వచ్చిన తరువాత కోటీ ఒక లక్షమంది రైతులకు రుణాలిప్పించాం. I am going on record. గత నాలుగు సంవత్సరాలుగా నిర్ణయించుకొన్న దానికంటె ఎక్కువగా అప్పులు ఇప్పించడం జరిగింది. నూట రెండు, నూట మూడు శాతం వరకు రుణాలిప్పించాం . Because of this loan waiver and all కొన్ని ఇబ్బందులున్నాయని బ్యాంకులవారు చెబుతున్నారు. గత నాలుగు సంవత్సరాలనుంచి మేం టార్గెట్‌ను మించిపోయాం. నరేంద్రకుమార్ మాట్లాడుతూ సగటున ఒక్కో రైతుమీద ఎంత అప్పు ఉందని అడిగారు.

సగటున ఒక్కో రైతు మీద పదిహేను వేల రూపాయల అప్పు ఉంది. ఇవన్నీ తెలిసి ఆనాడు ముఖ్యమంత్రిగారు సగటున పదిహేను వేల రూపాయలు వన్ టైం సబ్సిడీ ఇవ్వండని కేంద్ర ప్రభుత్వాన్ని అడిగారు. అది జరిగి ఉంటే మన రాష్ట్రానికి లక్షా యాభై వేల కోట్ల రూపాయల ప్యాకేజీ వచ్చేది. ఇప్పుడు మన రాష్ట్రానికి అరవై రెండు వేల కోట్ల రూపాయల ప్యాకేజీ మాత్రమే వచ్చింది. దానిని కూడా ఎవరూ పక్కన పెట్టరు. రైతులగురించి మీకు సరైన అవగాహన లేదు, ఆసక్తి అంతకన్నా లేదు. మీరు మిడిమిడి జ్ఞానంతో రైతులకోసం మేలు చేస్తున్న ప్రభుత్వాన్ని చూసి మీరు ఓర్వలేరు. దయచేసి రైతులను, మమ్ములను వదలివేయండి, మా పని మేం చూసుకుంటాం .

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం): అధ్యక్షా, మంత్రిగారు గంటల తరబడి మాట్లాడతారు. ప్రజలలోకి, రైతులవద్దకు పోలేరు కాబట్టి మైకుల ముందు మాట్లాడుతున్నారు. మంత్రిగారు మాట్లాడుతూ రైతులందరూ ఆనందంగా ఉన్నారని, ఉత్పాదన పెరిగిందని, ఉత్పత్తి పెరిగిందని చెబుతున్నారు. రైతులు మాత్రం అప్పులు చెల్లించలేక, గిట్టుబాటు ధరలు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దేశంలో వ్యవసాయ ఉత్పాదకత పెరిగినా నిత్యావసర వస్తువుల ధరలు ఇంకా పెరిగిపోతూనే ఉన్నాయి. మేం అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పకుండా ఏవేవో ఇతర విషయాలన్నీ మాట్లాడుతున్నారు. మీ ప్రభుత్వం చేసిన పనికి ఆప్కాబ్‌లో రైతుల రుణాలన్నింటినీ బుక్ అడ్జస్ట్‌మెంట్ చేశారు. అప్పు చెల్లించినట్లు రాసుకున్నారు. దానివలన రైతులకు అందవలసిన రుణ మాఫీ అందకుండా పోయింది. ఈ విషయం నేను చెప్పడం కాదు. మీ ప్రభుత్వం నియమించిన ఆప్కాబ్ ఛైర్మన్ స్వయంగా నేను చేసినది తప్పని ఒప్పుకున్నారు. అందువలన కొన్ని లక్షలమంది రైతులకు న్యాయంగా రావలసిన రుణ మాఫీ అందకుండా పోయింది. ఇదే ముఖ్యమంత్రిగారు రుణ మాఫీకి రెండు, మూడు నెలల ముందు రుణ మాఫీ అవసరం లేదని, కేవలం అయిదు వేల రూపాయలు ఇస్తే సరిపోతుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రుణ మాఫీ చేసిన తరువాత, ఇదే ముఖ్యమంత్రి తామే రుణమాఫీ చేయించామని చెబుతూ లబ్ధి పొందాలని చూస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే మేం రాష్ట్రంలో, దేశవ్యాప్తంగా ఆందోళన చేశాం కాబట్టే, చివరకు విధి లేని పరిస్థితుల్లో బడ్జెట్ రోజున రుణ మాఫీ చేస్తున్నామని ప్రకటించారు. మేం రైతులకోసం ఆందోళన చేస్తే, తరువాత రైతులకు ముఖం చూపించలేక లక్ష రూపాయలవరకు రుణ మాఫీ ఇచ్చారు.

(శ్రీ కన్నా లక్ష్మీనారాయణనుంచి అంతరాయం)

దానిని మేం స్వాగతిస్తున్నాం. రైతులకు రుణ మాఫీ ఇవ్వాల్సిందే. కానీ రుణం తీసుకున్న రైతులు ఎవరైతే రుణం చెల్లించలేదో, వారికి రుణ మాఫీ వర్తించింది. కానీ నీతి, నిజాయితీకి విలువనిచ్చే రైతులు బయట అప్పులు తీసుకొచ్చి, తాకట్టుపెట్టి బ్యాంకులలో రుణాలు చెల్లించిన రైతులకు ప్రభుత్వం ఇచ్చినది కేవలం ముష్టి అయిదు వేల రూపాయలు. రుణాలు చెల్లించని రైతులకు లక్ష రూపాయలవరకు రుణ మాఫీ ప్రకటించి, రుణాలు పూర్తిగా చెల్లించిన రైతులకు కేవలం అయిదు వేల రూపాయలు ప్రోత్సాహకంగా ప్రకటించారు. రుణాలు సక్రమంగా చెల్లించిన రైతులు మేమేం తప్పు చేశామని, నీతి, నిజాయితీగా రుణాలు చెల్లిస్తే మాకు అయిదు వేల రూపాయలు మాత్రమే ప్రోత్సాహకరం అందించి, రుణాలు చెల్లించని రైతులకు లక్ష రూపాయల మాఫీ చేస్తారా అని అడుగుతున్నారు. లక్ష రూపాయలవరకు రుణ మాఫీ ప్రకటించడాన్ని మేం వ్యతిరేకించడం లేదు, తప్పుపట్టడంలేదు. రుణ మాఫీ ప్రకటనకు ముందు ఎవరైతే రుణాలు చెల్లించారో, వారికి కూడా లక్ష రూపాయలవరకు రుణ మాఫీ ప్రకటించాలి. ఒకవేళ మీరు ఇవ్వకపోతే మేం అధికారంలోకి వచ్చిన తరువాత రుణ మాఫీ ప్రకటిస్తామని ఈరోజు ఈ సభలో హామీ ఇస్తున్నాను. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన

తరువాత తప్పకుండా లక్ష రూపాయలవరకు రుణాలు చెల్లించినవారికి ఇస్తాం, ఇచ్చి తీరతాం. మీరు రైతులను మోసం చేశారు. కేంద్రంలో కూడా మీ పార్టీ అధికారంలోకి రాలేరు. అన్ని రాష్ట్రాలలోని రాజకీయ పార్టీలు రుణమాఫీకి ఒప్పుకున్నారు. రైతులందరికీ రుణ మాఫీ చేస్తామని, ఎన్‌డీఏ, వామపక్షాలు అన్ని ప్రకటించాయి. అయినా మీ ప్రభుత్వం అయిదు వేల రూపాయల ప్రోత్సాహం పేరుతో రైతులను మోసం చేస్తుంది. ఇది మంచిది కాదు. బ్యాంకులనుంచి రుణాలు తీసుకున్న రైతులందరికీ రుణ మాఫీ వర్తింపజేయండి. మీరు మాఫీ చేయకపోతే ......... ఇదే మీకు చివరి సమావేశం కావచ్చు. ఒకవేళ సమావేశమైతే ఓట్ ఆన్ అకౌంట్ పెడతారు. తప్పకుండా లక్ష రూపాయలవరకు రైతుల రుణాల మాఫీ చేసే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ సహకార బ్యాంకులలో చాలా భాగం రుణాలను బుక్ అడ్జస్ట్‌మెంట్ చేశారు కాబట్టి వారికి రుణ మాఫీ వర్తించలేదనే మాట చెప్పారు. నేను ఒకటి అడుగుతున్నాను. మీరు సుమారు 1978 నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నారు. కోఆపరేటివ్ బ్యాంకుల్లో రుణాలను బుక్ అడ్జస్ట్‌మెంట్ చేయడం మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మాత్రమే జరుగుతుందా? లేక అంతకు ముందునుంచి ఉందా? అంతకు ముందెప్పుడూ లేదా? అంతకు ముందు బుక్ అడ్జస్ట్‌మెంట్ లేదని మేం అనడంలేదు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, బుక్ అడ్జస్ట్‌మెంట్ చేశారని మంత్రిగారు ఒప్పుకున్నారు. పెద్దలు ఆర్థిక శాఖమంత్రిగారు సభలో ఉన్నారు కాబట్టి వారిని చెప్పమనండి. ఒకసారి బుక్ అడ్జస్ట్‌మెంట్ చేసిన తరువాత ఆ రైతుకు రుణ మాఫీ రాకపోతే ఆ తప్పుకు బాధ్యత మనది కాదా? మనం చేసిన తప్పుకు రైతు బాధపడాలా? ఆ విషయమే నేను అడుగుతున్నాను. వారికి కూడా రుణ మాఫీ వర్తింపజేయండి. మీరు రుణ మాఫీ ఇవ్వకపోతే మేం అధికారంలోకి వచ్చిన తరువాత ఇస్తామని చెబుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : ఎందుకు తొందర పడుతున్నారు? నేను సమాధానం చెబుతాను.

డా.కె.రోశయ్య : అధ్యక్షా, చంద్రబాబు నాయుడుగారు నాకు పెద్దరికం ఇచ్చి బుక్ అడ్జస్ట్‌మెంట్ మనం చేసిన తరువాత మనం వారికి సహాయం చేయకపోతే ఎట్లా అన్నారు. నేను వారితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం బుక్ అడ్జస్ట్‌మెంట్ చేసి ఉంటే తప్పకుండా ఇవ్వవలసిందే. సొసైటీ పుస్తకాలు ఎవరి చంకలో ఉంటే వారు పుస్తకాలు రాస్తే, ప్రభుత్వం బుక్ అడ్జస్ట్‌మెంట్ చేసింది అంటారు ఏమిటండీ? ఏమిటీ గోల?

(శ్రీ పయ్యావుల కేశవ్‌నుంచి అంతరాయం)

కేశవ్‌గారూ, మీరు బాగా చదువుకున్నవారు. వారి నాయకుడు మాట్లాడిన మాటకు నేను జవాబు చెబుతుంటే వినే ఓపిక, గౌరవం లేకుండా లేవడం, అరవడం ఎక్కడ నేర్చుకున్నావు ఏమిటి? ప్రభుత్వమే కనుక అటువంటి బుక్ అడ్జస్ట్‌మెంట్ చేస్తే చంద్రబాబు నాయుడుగారితో నూటికి నూరు పాళ్లు నేను ఏకీభవిస్తున్నాను. కోఆపరేటివ్ సొసైటీలు సెపరేట్ ఇన్‌స్టిట్యూషన్స్. స్థానికంగా ఉంటే సహకార సంఘాలలో రైతులు అప్పులు తీసుకున్నారు, ఆ సహకార సంఘాలు, రైతులు కూర్చుని చేసుకొన్న వ్యవహారం. ఈ విధంగా చాలా కాలంగా జరుగుతున్నది. తరువాత మరలా లోన్‌కోసం అప్పు తిరిగి చెల్లించినట్లు ఉంటే గానీ కుదరదు కాబట్టి. బుక్ అడ్జస్ట్‌మెంట్ జరిగిందంటే అన్ని సొసైటీలలో జరుగుతుంటుంది. వాటినన్నింటినీ ప్రభుత్వం ఇవ్వాలంటే సాధ్యం కాదు చంద్రబాబునాయుడుగారూ.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, కోఆపరేటివ్ సిస్టమ్‌లో బుక్ అడ్జస్ట్‌మెంట్ అనేది తర తరాలుగా వస్తున్న పద్ధతి. కానీ రాజశేఖర్‌రెడ్డి గారి ప్రభుత్వం వచ్చాక కోఆపరేటివ్ వ్యవస్థ గురించి పూర్తిగా తెలిసిన వ్యక్తిగా ఈ బుక్ అడ్జస్ట్‌మెంట్ సిస్టమ్ పూర్తిగా పోవాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వమే భరించి సకాలంలో కట్టిన వారికి వడ్డీలో ఆరు శాతం రాయితీ ఇస్తుంది. సకాలంలో కట్టే సిస్టమ్‌ని అలవాటు చేయడం కోసమే ఈ ప్రభుత్వం చేసింది. కానీ తొమ్మిదిన్నర సంవత్సరాలు సహకార రంగాన్ని తగలబెట్టి ఈరోజున సహకార రంగం గురించి మాట్లాడే హక్కు గానీ, మాట్లాడే పరిస్థితి గానీ చంద్రబాబునాయుడు గారికి లేదని నేను ఘంటాపథంగా చెబుతున్నాను. సహకారం రంగంలో ఎన్నికలు లేకుండా సహకార రంగాన్ని నిర్వీర్యం చేసి ఈరోజు మొసలి కన్నీరు కారుస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ నారా చంద్రబాబునాయుడు : అధ్యక్షా, ఆర్థిక శాఖా మంత్రి గారు ఒక మాట చెప్పారు. గవర్నమెంట్ అంటే కొత్త అర్థాన్నిచ్చారు రోశయ్య గారు. మీరిక్కడ కూర్చున్న మంత్రులే గవర్నమెంట్ కాదు. మండలంలోని తహశీల్దారు కూడా మీ గవర్నమెంటులో భాగం. కోఆపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్స్ కూడా మీ గవర్నమెంటులో భాగం. ఈ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. మీ కోఆపరేటివ్ మంత్రి ఉన్నారు. మీ వాళ్లు బుక్ అడ్జస్ట్‌మెంట్ చేస్తే వాళ్ల మీద ఎందుకు యాక్షన్ తీసుకోలేదు? మీరు కొత్త డెఫినిషన్ చెప్పారు, మేము బుక్ అడ్జస్ట్‌మెంట్ చేయలేదు, మా అధికారులు కాదు, కోఆపరేటివ్ సొసైటీలలోని సింగిల్ విండో వారు చేశారని మీరు చెప్పారు. సింగిల్ విండోకి గానీ ఆబ్‌కాబ్‌కి గానీ ప్రెసిడెంట్లు మీ పార్టీ వాళ్లు. రెండవ విషయం మీ పార్టీ వాళ్లు కాకపోయినా ఆ శాఖ మంత్రి ఉన్నారు. వాళ్లు బుక్ అడ్జస్ట్‌మెంట్ చేసుకుంటే మీరెందుకు రెగ్యులేట్ చేయలేదు. ఈ రోజు నేను స్పష్టంగా చెబుతున్నాను. పాకిస్తాన్ నుంచి టెర్రరిస్టులు వస్తే అన్నీ డిపార్టుమెంట్లను తప్పు పట్టాం. ఆ విధంగా మీకు బాధ్యత లేదా? అమెరికాలో ఎకానమీ దెబ్బతింటే బుష్ గారిని ఇంటికి పంపించారు. మీరు రెగ్యులేటరీ అథారిటీ అయినప్పుడు మీ అధికారులు బుక్ అడ్జస్ట్‌మెంట్ చేస్తే అది తప్పని మీరు భావిస్తే ఎందుకు యాక్షన్ తీసుకోలేదని అడుగుతున్నాను. అది మీ తప్పునా? కాదా? ఈరోజు మీరు బాధ్యత నుంచి ఏవిధంగా తప్పించుకుంటారు? గవర్నమెంటంటే ఎవరు తప్పు చేసినా ఆ బాధ్యత మీదని చాలా జడ్జ్‌మెంట్లు వచ్చాయి. రేపు మీ సింగిల్ విండో అధ్యక్షులు తినేసి వెళతారు. అప్పుడు మీరు యాక్షన్ తీసుకోరా? అప్పుడేమి చెబుతారు. అంటే ఆరోజు కూడా మాది కాదు ఇది వాళ్లదే వాళ్లు తినేసి వెళ్లిపోయారు, మాకు సంబంధం లేదని మీరు చెబుతారా అని అడుగుతున్నాను. మంత్రి గారు నాకర్హత లేదని ఇప్పుడు మాట్లాడారు. ప్రతి రోజు మాట్లాడుతున్నారు అర్హత లే దని. అర్హత కాదు మీరు దోపిడీ చేస్తుంటే, దోచుకుంటుంటే నిలదీసే పరిస్థితి కూడా లేదని మీరు మాట్లాడుతున్నారు. తప్పకుండా నిలదీస్తాం. నిలదీయడమే కాదు మిమ్మల్ని ప్రజల్లో దోషులుగా నిలబెడతాం. వదిలి పెట్టమని గుర్తుపెట్టుకోండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, ఈ సభలో ఎంత దురదృష్టకరమంటే ఎంతో కాలం ప్రతిపక్షంలో ఉండి తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి సహకార రంగానికి, ప్రభుత్వానికి తేడా తెలియని పరిస్థితిలో ఒక ప్రతిపక్ష నాయకుడుగా నుంచొని ప్రజల ముందు దోషులుగా నిలబెడతామని అంటున్నారు. దోపిడీ అడ్రస్, అవినీతి అడ్రస్ ఈ రాష్ట్రంలో ఎక్కడుందంటే చంద్రబాబునాయుడు గారి ఇంట్లో ఉంది. ఇంకా రాష్ట్రంలో దోపిడీకి.....

MR.SPEAKER : That's enough. We will close it now. రోశయ్య గారూ....

డా.కె.రోశయ్య ః అధ్యక్షా ......

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్ ః మాట్లాడుతున్న వారందరూ బాధ్యత గల సభ్యులు. మాట్లాడుతున్న వారందరికీ సబ్జెక్ట్‌ని దృష్టిలో పెట్టుకొని మాట్లాడమని చెబుతున్నాను. ఇటు, అటు నడుస్తున్నది. While he was speaking he has totally deviated. We will close it now.

(శ్రీ పి.కేశవ్‌చే సభకు అంతరాయం)

What is your problem Keshav garu? What is this? కంటిన్యూగా అంతరాయం కల్గిస్తే ఎట్లా? నరేందర్ కుమార్ గారు రెండు సార్లు మాట్లాడారు. మీరు మాట్లాడుతున్నారు. While he was speaking he has totally deviated from the subject. అందుకొరకే సభ్యులు మాట్లాడేటప్పుడు సబ్జెక్ట్ మీదనే మాట్లాడమని చెబుతున్నాను. అందరూ బాధ్యత గల సభ్యులు. You have to speak with the sense of responsibility.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

Please sit down. What is your objection? Keshav garu, please be seated.

డా.కె.రోశయ్య ః అధ్యక్షా, నన్ను క్లోజ్ చేయమంటున్నారు. వారనే మాటలు అంటూనే ఉన్నారు. కానీ నన్ను క్లోజ్ చేయమంటున్నారు. ఎట్లా?

(అంతరాయం)

గఫూర్‌గారూ, రికార్డు చూస్తే ఎవరేమన్నారో అర్థమవుతుంది. కొత్త స్నేహంతో అట్లా మాట్లాడటం నేర్చుకోకండి. గుడ్డలేసుకొని తిరగడం కాదు. అధ్యక్షా, నేను చంద్రబాబునాయుడు గారికి ఒక్క మాట మనవి చేస్తున్నాను. ప్రతిపక్ష నాయకులైనటువంటి చంద్రబాబునాయుడు గారిని వినమని కోరుతున్నాను.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

సార్, కొంత మంది సభ్యులను ఈ సభలో నుంచి తమరు నేమ్ చేసి పంపిస్తే తప్ప, ఆఖరు రోజైన ఈ రోజు కూడా సవ్యంగా జరుగదు. ఈ రన్నింగ్ కామెంటరీలు ......... మీ వాళ్లకు చెప్పండి చంద్రబాబునాయుడు గారు. సార్ అచ్చెన్నాయుడు గారికి గుడ్డలు లేవని ఎవరన్నా అన్నారా? (శ్రీఅచ్చెన్నాయుడును ఉద్దేశించి) ఎందుకు ఉలిక్కిపడతావు? చంద్రబాబు నాయుడుగారిని నేను గౌరవప్రదంగా ఒకటే అడుగుతున్నాను. మీ కాలంలో కోఆపరేటివ్ సొసైటీల్లో జరిగిన అవినీతి మీద సెక్షన్ 51 కింద ఎంక్వైరీ వేశారా? లేదా? రెండవది ధనాన్ని అక్రమంగా దుర్వినియోగం చేసిన వారి మీద కేసులు పెట్టారా? లేదా?

శ్రీ జి.కిషన్‌రెడ్డి ః సార్, ఏమిటిది ప్రభుత్వం జవాబులు చెప్పాలా? వీళ్ల జవాబులు చెప్పాలా? ఏంటి సార్ ఇది.

డా.కె.రోశయ్య : కిషన్‌రెడ్డి గారూ, మీరు వయస్సులో చిన్నవారు. ఇదేమి మర్యాద? I am not yielding. శాసనసభలో కిషన్‌రెడ్డి గారు ఒక్కరే టైము ఎంత తీసుకుంటున్నారో చూడండి. ఏ మెంబర్‌కైనా దాంట్లో పదో వంతు టైము వస్తుందేమో చూడండి. అది చాలక ఇంకా ఏదో మాట్లాడుతున్నారు. సార్, చంద్రబాబునాయుడు గారిని నేనొక్కటే కోరుతున్నాను. కోఆపరేటివ్ సొసైటీలు కూడా పార్ట్ ఆఫ్ గవర్నమెంటు అయితే మీరెందుకు చర్య తీసుకొన్నారు? మీరు రాజీనామా చేసియుండవచ్చు కదా.

( సభకు తీవ్ర అంతరాయం)

MR. SPEAKER : Now, let us leave the matter here. This question is closed.

Question No. 2(10039) has been postponed due to the indisposition of the Minister.

As the Minister was not well, she has requested for postponement of the question. So, it has been postponed.

(INTERRUPTION)

This question relates to the Minister for Major Industries. I have received a letter from the Misr stating that she fell sick. So the question has been postponed at the request of the Minister.

(INTERRUPTION)

It has come very late in the morning. Now, we are left with two options. We can send the answer to you directly. Secondly, it wiil remain like that so that you can raise it again.

ఉ.9.40

చూడండి, ప్రశ్న నెం. 10039కు సంబంధించి, భారీ పరిశ్రమల శాఖామంత్రిగారు అనారోగ్యంగా వుందని లెటర్ వ్రాశారు. That is why I have postponed the question.

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, క్యాబినెట్ రెస్పాన్సిబిలిటీ లేదా? గవర్నమెంట్ కంబైన్డ్ రెస్పాన్సిబిలిటీఅంటున్నారు ఇది కాదా?

MR. SPEAKER : Please sit down. It has come late in the morning. So, we have two options, one is that we can send the answer to you and secondly, it will remain like that so that you can raise again.

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, గవర్నమెంట్ కంబైన్డ్ రెస్పాన్సిబిలిటీఅంటున్నారు ఇది కాదా?

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, అందుకనే మేము బిఏసీలో కూడా సమావేశాలు ఎక్కువ రోజులు పెట్టమని అడిగాం. చాలా క్వశ్చన్స్ వున్నాయి. కేవలం 5 రోజులు సమావేశాలు పెట్టారు. దాంట్లో రెండుసార్లు వాయిదా అడిగారు. ఫస్ట్ క్వశ్చన్ నాదే వస్తే, అది కూడా వాయిదా అడిగితే మాకు వీలుపడదని చెప్పాం. ఇంపార్టెంట్ క్వశ్చన్స్ అయిదు రోజులూ 5 ఇంపార్టెంటు, లేకపోతే చాలా ఇంపార్టెంటు క్వశ్చన్స్ వస్తున్నప్పుడు... ఓ.కె. మంత్రి గారు లేకపోవడం ఇదంతా అవ్వొచ్చు. కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీగా ఒక మంత్రి కాకపోతే, మరొక మంత్రి గారు మాకు సమాధానం చెప్పవలసిన అవసరముంది. సాంప్రదాయం ప్రకారం మంత్రిగారు అడిగితే మేము కాదనడం లేదు, కాకపోతే ఇంకో మంత్రి గారన్నా మాకు చెప్పాలి. లేకపోతే

ముఖ్యమంత్రి గారికి అన్నీ బాగా తెలుసు కాబట్టి ఆయనగారు గాని, రోశయ్య గారు గాని చెబితే బాగుంటుంది గాని, మాకుండేటువంటి తక్కువ టైంలో ఆ వచ్చిన క్వశ్చన్స్ కూడా రాకపోతే.. పోనీ.. రేపటికి పోస్ట్ పోన్ చేయండి. చాలా ఇంపార్టెంటు. సెషన్ రేపు పెట్టండి. బాబ్లీ ప్రాజెక్టు అంశముంది. అదేవిధంగా ఇంకా చాలా క్వశ్చన్స్ వున్నాయి. అందుకే మేము 15 రోజులు అడిగాం, తరువాత 8 రోజులన్నా పెట్టండన్నాం, కనీసం రేపు ఒక్కరోజన్నా ఎక్స్టెండ్ చేయండి. ఎక్స్టెండ్ చేసి, పెండింగులో వున్న ప్రశ్నలన్నీ పోస్ట్ చేయండి. కానీ ఏదీ కాకుండా, తప్పించుకుపోతామంటే కరెక్టు కాదు. వచ్చిన క్వశ్చన్స్కు పోస్ట్పోన్ అడుగుతారు, వచ్చిన క్వశ్చన్స్కు ఆన్సర్ చెప్పరు. ఈ విధంగా శాసనసభ ఎలా జరుగుతుందో ఇప్పుడు చూస్తూవున్నాం. ఇది కరెక్టు కాదు.

MR. SPEAKER : Well, the reasons have been explained to you and you have expressed yourself.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, సమావేశాలు రేపటికి పొడిగించండి. మిగిలిన క్వశ్చన్స్ అన్నీ రేపు ఆన్సర్ చేసుకుందాం.

మిస్టర్ స్పీకర్ : ఎక్స్టెండ్ చేసే విషయాన్ని మీరంతా కూర్చుని డిసైడ్ చేయాలి. Now, the Q.No. 10004, Minister for Animal Husbandry.

(ఈ సందర్భంలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని గౌరవ సభాపతిని అభ్యర్థించసాగారు )

MR. SPEAKER: Now, we will leave the matter here. Let the House come into order. Yes, Minister for Animal Husbandry.

## రాష్ట్రంలో సంచార పశు వైద్యశాలలు

ప్రశ్న నెం. 3(10004 )

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు, శ్రీ ఆర్. సూర్యప్రకాశరావు – గౌరవనీయులైన పశుసంవర్థన, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ ) రాష్ట్రంలో ఎక్కడెక్కడ సంచార పశు వైద్య ఆసుపత్రులు లభ్యంగా వున్నాయి?

(ఆ) అట్టి సంచార ఆసుపత్రులను ఏ ప్రాతిపదికపై కేటాయించడమవుతున్నది; ప్రాంతం వారీ కేటాయింపు వివరాలు ఏమిటి;

(ఇ) ఈ సంచార పశువైద్య ఆసుపత్రుల ఆవశ్యకతను ప్రాధాన్యతను వివరించడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

(ఈ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

**పశు సంవర్థన, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖామంత్రి (శ్రీ మండలి బుద్ధప్రసాద్ ):**

(అ) రాష్ట్రంలోని (27) మారుమూల, వెనుకబడిన ప్రాంతాలలోనూ, (15) గిరిజన ప్రాంతాలలోనూ 42 సంచార పశువైద్య క్లినిక్కుల సర్వీసులను లభ్యంగా వుంచడమయింది.

ప్రాంతాల వివరాలను సభా సమక్షంలో వుంచడమయింది.

(ఆ) రెగ్యులరు పశువైద్య సర్వీసులు లేదా పశు వైద్య సంస్థలు లేనట్టి మారుమూల వెనుకబడిన, గిరిజన ప్రాంతాలలోని సదరు గ్రామాలను వర్తింపచేసే ప్రాతిపదికపై సంచార పశువైద్య క్లినిక్కులను మంజూరు చేయడమయింది. కోస్తా ఆంధ్రాప్రాంతంలో 16, రాయలసీమ ప్రాంతంలో 9, తెలంగాణా ప్రాంతంలో 17 ఆసుపత్రులను కేటాయించడమయింది.

(ఇ) అవునండి.

(ఈ) ప్రతికూల వాతావరణ పరిస్థితులలో కూడా పశుగణనం నిరంతరంగా ఆదాయాన్ని సమకూరుస్తున్నందున, సంస్థాగత కవరేజీ లేని ప్రాంతాలకూ, పశువైద్య సేవలను వినియోగించుకోవడానికి జబ్బుపడిన తమ పశువులను కిలోమీటర్ల దూరం తీసుకువెళ్తే రైతులకు ఈ సంచార పశువైద్య సేవల అవసరం వున్నది. ఈ పశు వైద్య సంచార క్లినిక్కులో ఒక వెటర్నరీ గ్రాడ్యుయేటు, ఒక యానిమల్ అటెండెంటు ఉంటారు.

ఈ సంచార పశువైద్య క్లినిక్కుకు ఒక నిర్ణీత గ్రామ సందర్శన కార్యక్రమం ఉంటుంది. ఈ బృందం ప్రతిరోజు ఒక రూటును వర్తింప చేయడానికి వీలుగా తగువిధంగా 6 రూట్లను నిర్ణయించడం ద్వారా మారుమూల, గిరిజన జనావాసాలను సందర్శిస్తుంది. ఈ బృందం రోజుకు 5 నుండి 6 గ్రామాల చొప్పున వారంలో 30-40 గ్రామాలను సందర్శిస్తుంది. సందర్శించే రోజు, సమయాన్ని గ్రామస్థులకు తెలియజేయడమవుతుంది.

సంచార పశువైద్య క్లినిక్కులు ప్రధానంగా గ్రామ పంచాయతీ ఆవరణలలో చికిత్సను, వ్యాధి నివారణ టీకాలను వేసే పనిని నిర్వహిస్తున్నది.

తగినన్ని పశువైద్య సర్వీసులు లేదా సంస్థాగత సదుపాయాల కవరేజిలేని గ్రామాలలో పశుగణ పెంపకందారుల సమస్యలను చర్చించి, పరిష్కారాలను చూపడం ద్వారా మారుమూల, గిరిజన గ్రామాలలో పశుగణ రంగంపై ఆధారపడిన కుటుంబాల సాంకేతిక అవసరాలను ఈ సంచార పశువైద్య క్లినిక్కులు తీరుస్తున్నాయి.

శ్రీ ఆర్. సూర్యప్రకాశరావు : అధ్యక్షా, ఇవాళ రాష్ట్రంలో పాడి పరిశ్రమ రంగం ప్రధాన జీవనోపాధి కలిగించే రంగంగా భాసిల్లుతున్నది. ఇటువంటి రంగానికి సంబంధించి మారుమూల ప్రాంతాల్లో గౌరవ మంత్రి వర్యులు పశు సంచార వైద్య శాలలను ఇంకా పెంచే ఆలోచన వుందా అని వారిని అడుగుతున్నాను. అలాగే పశుక్రాంతి పథకం ద్వారా ఇవాళ ప్రభుత్వం పెద్ద ఎత్తున పశువులను సప్లై చేసే కార్యక్రమం కూడా తీసుకున్నది కాబట్టి ఇవాళ చాలా దూర ప్రాంతాలనుంచి పశువులను తీసుకొచ్చేవారికి చాలా వ్యయప్రయాసలు కలుగుతున్నాయి కాబట్టి, ఇంకా ఈ సంచార పశు వైద్యశాలలను మరింత పెంచే ఆలోచన ఏమైనా వుందా అని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ మండలి బుద్ధప్రసాద్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ సూర్యప్రకాశరావు గారు సూచించిన విధంగా, ఇంకా సంచార పశు వైద్యశాలలను పెంపొందించే ఆలోచన కూడా చేస్తున్నాము. ఈ రోజున వైద్యరంగంలో 108 సేవలు ఏవిధంగా ఉపకరిస్తున్నాయో, అదేవిధంగా ఈ సంచార పశువైద్యశాలలను కూడా రూపొందించాలనే ఆలోచన కూడా ప్రభుత్వానికి వుంది. ఇవాళ ఈ 42 సంచార పశు వైద్యశాలల ద్వారా దాదాపు 15 లక్షల

పశువులకి వైద్య సదుపాయం అందుతుంది. ఎందుకంటే చాలా కిలోమీటర్ల దూరం వరకు పశువులను తీసుకువెళ్లాల్సి వస్తున్నందున, పశువులు అలసిపోకుండా తమ గ్రామాల్లోనే వైద్యసేవలు అందించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపకరిస్తుందని ఈ 42 సంచార పశువైద్యశాలు నిరూపిస్తే గనుక, భవిష్యత్తులో ఈ సంచార వైద్యశాలలను పెంపొందించే ప్రయత్నం చేస్తాం.

## రాజీవ్ పల్లెబా, రాజీవ్ నగర బాటలలో ఇచ్చిన హామీలు

ప్రశ్న నెం. 4 (9992)

సర్వశ్రీ కొమ్మూరి ప్రతాపరెడ్డి, ఈ. రాజేందర్, కె. నగేష్, ఎస్. రామలింగారెడ్డి, వి. లక్ష్మీకాంతరావు, కె. ఈశ్వర్, టి. హరీష్‌రావు – గౌరవనీయులైన ఆర్థిక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

(అ) రాజీవ్ పల్లెబాట, రాజీవ్ నగరబాట కార్యక్రమాలలో ముఖ్యమంత్రిగారు ఇప్పటివరకు ఇచ్చిన హామీల సంఖ్య ఎంత;

(ఆ) ఇప్పటివరకు సదరు హామీల అమలు కోసం విడుదల చేసిన నిధుల మొత్తమెంత?

(ఇ) ఈ రోజు వరకు పెండింగులో వున్న హామీల సంఖ్య ఎంత; అందుకు గల కారణాలేమిటి,

**ఆర్థిక, ప్రణాళిక శాఖామాత్యులు ( డా. కె. రోశయ్య )ః**

(అ) రాజీవ్ పల్లెబాట కార్యక్రమం క్రింద, గౌరవ ముఖ్యమంత్రి గారు మొత్తం 1195 హామీలు ఇచ్చారు.
రాజీవ్ నగర బాట కార్యక్రమానికి సంబంధించి, గౌరవ ముఖ్యమంత్రి గారు మొత్తం 748 హామీలు ఇచ్చారు.

(ఆ) రాజీవ్ పల్లెబాట క్రింద, రూ. 2632.51 కోట్ల మొత్తాన్ని విడుదల చేయడమయింది. రాజీవ్ నగరబాటకు సంబంధించి, రూ. 3061.47 కోట్ల మొత్తాన్ని విడుదల చేయడమయింది.

(ఇ) రాజీవ్ పల్లెబాట కార్యక్రమం క్రింద, ఇంకా 8 హామీలను అమలుచేయవలసి వుంది. ఈ హామీలలో వివిధ స్థాయిలలో ఆమోదం పొందవలసిన కొన్ని భారీ సాగునీటి పనులు చేరి వున్నాయి.
రాజీవ్ నగరబాట కార్యక్రమానికి సంబంధించి, ఇంకా 152 హామీలను అమలుచేయవలసి వుంది. అవి వివిధ దశలలో పురోగతిలో వున్నాయి.

శ్రీ కొమ్మూరి ప్రతాపరెడ్డి ః అధ్యక్షా, రాజీవ్ పల్లెబాట కార్యక్రమం, రాజీవ్ నగరబాట కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి గారు నేరుగా ప్రజల వద్దకే పోయి ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారం చెయ్యాలనే ఉద్దేశం మంచిదే అయినప్పటికీ, ఇది స్థానిక సంస్థల యొక్క బాధ్యతలను బలోపేతం చెయ్యకపోగా, నిర్వీర్యం చేయడమవుతుంది. ఈ కార్యక్రమాలకు రాజీవ్‌గాంధీ గారి పేరుపెట్టినప్పుడు, రాజీవ్ గాంధీ స్ఫూర్తిగా, వారి ఆశయాల మేరకు వుండాలి. రాజీవ్‌గాంధీ ఆశయాల ప్రకారం రాజ్యాంగ సవరణ 73, 74 ప్రకారంగా పంచాయితీలను బలోపేతం చేసి, ఎక్కువ నిధులిచ్చి అధికారాలివ్వాల్సిన అవసరమున్నది. కానీ పంచాయితీల అధికారాలను తీసుకుని, ముఖ్యమంత్రి గారే డైరెక్టుగా పంచాయితీలకు వెళ్లి అస్యూరెన్స్‌లు ఇవ్వడం ఇది స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయడమే అవుతుంది. అయినప్పటికీ, ముఖ్యమంత్రి గారు అన్ని గ్రామాల్లో తిరగలేదు.

పంచాయితీరాజ్ ఎన్నికలకు ముందు గ్రామ పంచాయితీల్లో తిరగడం జరిగింది. అదేవిధంగా మున్సిపల్ ఎలక్షన్లకు ముందు నగరబాట ద్వారా నగరాల్లో తిరగడం జరిగింది. ఈ పర్యటనల్లో ముఖ్యమంత్రి గారు చాలా అస్యూరెన్స్‌లు ఇచ్చారు. కానీ మంత్రి గారు రాజీవ్ పల్లెబాటలో 1195 అస్యూరెన్స్‌లు పంచాయతీలకు, నగర బాటలో 748 హామీలను నగరాలకు ఇచ్చారని చెప్పారు. కానీ ఇంతకంటే ఎక్కువ హామీలను ముఖ్యమంత్రిగారు ఇచ్చారు. అవన్నీ ఒకసారి మీరు రికార్డులను తిరగేస్తే తెలుస్తుంది. అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి పల్లెబాటకు గాని, నగరబాటకు గాని కొండంత ప్రచారం జరిగిందిగాని, ప్రయోజనం మాత్రం గోరంతని నేను చెబుతున్నాను. అధ్యక్షా, ఈ పల్లెబాట కార్యక్రమాల్లో ప్రాథమిక పాఠశాలల నుంచి వంతెనల వరకూ ఎన్నో శిలాఫలాకాలు వేసారు, ఎన్నో హామీలిచ్చారు. కానీ, ఇంతవరకూ ఒక్క 25 శాతం కూడా పూర్తికాలేదు. మరి వాటిని ఎప్పటిలోపు పూర్తి చేస్తారో చెప్పాలని అడుగుతున్నాను. అదేవిధంగా ముఖ్యమంత్రి గారు నా నియోజకవర్గంలో పల్లెబాట కార్యక్రమానికి వచ్చారు. చేర్యాల మండలంలోని, దానెపల్లి గ్రామంలో హైస్కూలు గురించి శిలాఫలకం వేసారు. మూడు సంవత్సరాలయ్యింది గాని, ఆ హైస్కూలు ఇంతవరకు పూర్తి కాలేదు, పిల్లలకు అసౌకర్యంగానే మిగిలిపోయింది.

ఉ.9.50

మంత్రిగారు సమాధానం చెప్పిన ప్రకారం ముఖ్యమంత్రి గారు రాజీవ్ పల్లె బాట క్రింద 1195 హామీలు ఇచ్చారని, రూ.2632.51 కోట్ల నిధులు విడుదల చేశారని , రాజీవ్ నగర బాటలో 748 హామీలు ఇచ్చినట్లు, రూ.3061.47 కోట్లు విడుదల చేసినట్లు తెలియచేశారు. ముఖ్యమంత్రిగారు పల్లెబాటలోను, నగర బాటలోను ఇచ్చిన హామీలకు ఈ డబ్బు సరిపోతుందా అని మంత్రి గారిని అడుగుచున్నాను. రిలీజ్ చేసిన అమౌంట్‌కు ఎన్ని హామీలు నగరబాటలో, పల్లెబాటలో పూర్తయినవి? ఎన్ని హామీలకు పనులు జరుగుతున్నాయి? ఈ హామీలన్నీ ఎప్పటికి పూర్తవుతాయి? ముఖ్యమంత్రి గారి రాజీవ్ పల్లె బాట పర్యటనలో భాగంగా శాంపిల్‌గా జిల్లాలో రెండు, మూడు గ్రామాలు తిరిగి వుండవచ్చు. అదే విధంగా నగర బాటలో కొన్ని నగరాలను తిరిగివుండ వచ్చు. ఆ సందర్భంలో గ్రామాలలో కాని, నగరాలలో కాని ఏ సమస్యలైతే వారి దృష్టికి వచ్చాయో ఆ సమస్యలన్నీ ప్రతి పల్లెలోను, నగరంలోను వున్నాయి. మిగతా పల్లెల్లో కాని, నగరాల్లో కాని వున్న ఇటువంటి సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఏమి చేస్తోంది? నగరబాటలో రాజీవ్‌గృహకల్ప క్రింద పట్టణ నిరుపేదలకు ఇళ్లు ఇస్తామని ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు. అనేక మున్సిపాలిటీలలో శిలాఫలకాలు వేసి రాజీవ్‌గృహకల్ప క్రింద ప్రారంభోత్సవాలు చేశారు. ఇప్పటి వరకు రాజీవ్‌గృహకల్ప క్రింద ఎన్ని ఇళ్ళు పూర్తి అయినవి? ఎంతమంది నిరుపేదలకు ఇళ్ళు ఇచ్చారు? ఇవ్వనివారికి ఎప్పటిలోపు ఇళ్ళు ఇవ్వగలరనే దాని గురించి మంత్రి గారు చెప్పవలసిన అవసరముంది. అలాగే నగరబాటలో ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలోని ప్రభుత్వోగులందరికి ఇళ్ళ స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇంతవరకు ఒక్క ప్రభుత్వోద్యోగికి కూడా ఇళ్ళ స్థలం ఇవ్వలేదు. ప్రభుత్వం వారికి ఇళ్ళ స్థలాలు ఇస్తుందా? లేదా? హామీల వరకే వుంటుందా? అదే విధంగా పల్లెబాట సందర్భంగా ముఖ్యమంత్రిగారు 887 పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఈ 887 శంఖుస్థాపనలలో కనీసం ఇంతవరకు 25% కూడా పూర్తి కాలేదు. ఇవన్నీ ప్రజలను మభ్యపెట్టడానికి ఓట్ల కొరకు శంఖుస్థాపనలు చేస్తున్నారా లేక ప్రజల మీద సానుభూతితో చేస్తున్నారా?

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, గౌరవ సభ్యులు వారి నియోజక వర్గంలో ముఖ్యమంత్రిగారిచ్చిన హామీలలో కొన్ని పూర్తి కాలేదన్నారు. నియోజకవర్గ వారీగా వివరాలు నా దగ్గర లేవు కనుక సభ్యులు స్పెసిఫిక్‌గా లిఖితపూర్వకంగా ఇస్తే విచారణ చేసి తెలియపరుస్తాను. రాష్ట్రంలో పట్టణాల్లో గాని, గ్రామాల్లో కాని అభివృద్ధి

కోసం ముఖ్యమంత్రి గారి పర్యటనల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు పరచడం మాత్రమే కాకుండా మామూలుగా అభివృద్ధి కార్యక్రమాలు కూడా కొనసాగుతుంటాయి. ముఖ్యమంత్రి గారు అన్ని గ్రామాలు తిరగే పరిస్థితి వుండదు. ఈ ముఖ్యమంత్రే కాదు ఏ ముఖ్యమంత్రికి కూడా అన్ని గ్రామాలను తిరగడం సాధ్యం కాదు. గ్రామాలకు వెళ్ళినప్పుడు, ప్రజలతో నేరుగా మాట్లాడినప్పుడు, ప్రజలు వారి సమస్యలను ప్రజాస్వామికంగా ఎన్నికైన ముఖ్యమంత్రికే నేరుగా విన్నవించుకోవడానికి అవకాశం కలుగుతుందనేది ముఖ్యమంత్రి గారి వినూత్న ఆలోచన. ఇది ఇంతకు ముందెన్నడు లేదు. ముఖ్యమంత్రి గారిని ప్రజలు కలసినప్పుడు అక్కడున్న సమస్యలను చెప్పితే ఆ సమయంలో కొంత ఫోకస్డ్‌గా వుంటుంది. అధికారులు కూడా వెంటవుంటారు కాబట్టి ప్రజలు ఇచ్చిన రిప్రజెంటేషన్లు ఇక్కడికి వచ్చిన తరువాత సంబంధిత శాఖకు పంపించవచ్చు. 2004 వ సంవత్సరంలో రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా అయిన తరువాత మొదలుపెట్టిన కార్యక్రమం ఇది. మొట్టమొదట అలోచన ఏమిటంటే, ఏ గ్రామంలో ఏ పనిని గురించి విజ్ఞాపన వస్తుందో, అలాగే పట్టణాల్లో ఏ పనిని గురించి విజ్ఞాపన వస్తుందో వాటిని పరిష్కరించడానికి ఆ సంబంధిత శాఖకు కేటాయించిన ఫండ్స్ నుండి on priority focussed గా ఖర్చు పెట్టి చేయించే కార్యక్రమం. కాని, కొంత కాలం గడచిన తరువాత ఈ ఫండ్స్ సరిపోవడం లేదు. కొన్ని సందర్భాల్లో అదనంగా డబ్బు కేటాయించ వలసి వస్తోంది కాబట్టి కుషన్ పెట్టుకుందామనే ఉద్ధేశ్యంతో రాజీవ్ పల్లె బాట, నగర బాట పేరుతో ఒక సపరేట్ హెడ్‌తో కొంత బడ్జెటరీ సపోర్ట్ కూడా పెట్టడం జరుగుతోంది. మామూలుగా డిపార్ట్‌మెంట్ చేసే ఖర్చు కాకుండా కుషన్ కోసం ఏర్పాటు చేసిన డబ్బు 2005-06 వ సంవత్సరంలో రూ.47.87 కోట్లు, 2006-07 వ సంవత్సరంలో రూ.67 కోట్లు ,2007-08 వ సంవత్సరంలో రూ.106 కోట్లు 2008-09 వ సంవత్సరానికి రూ.51.99 కోట్లు కేటాయించడం జరిగింది. ఇది సరిపోతుందని చెప్పడం లేదు. దీనిలో వున్నటువంటి ఆంతర్యం ఎన్నికల కోసమే అయితే ఒక ఆరు నెలల క్రితమో లేక ఒక సంవత్సరం క్రితమో మొదలు పెట్టాలి కాని 2004 వ ఎంవత్సరం మే లో రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత వారు చేపట్టిన ఒక కొత్త కార్యక్రమం ఇది. దీని వలన నేరుగా ప్రజలతో interact కావడానికి, వాళ్ళ ఇబ్బందులు తెలుసుకోవడానికి అవకాశముంటుంది. ముఖ్యమంత్రి గారు గ్రామాలకు వస్తున్నారంటే కనీసం ఆక్కడి రోడ్లు అయినా బాగుపడతాయి, కొంత అటెన్షన్ వుంటుంది, మంచినీరు మొదలైన ప్రాథమిక సౌకర్యాలు కల్పిస్తారనే ఉద్ధేశ్యం దీనిలో వుంది. ఇది ఒక రోజులో అయ్యే కార్యక్రమం కాదు. నిరంతరం కొనసాగవలసిన ప్రక్రియ. ముందు ముందు ముఖ్యమంత్రి గారు రాజీవ్ పల్లె బాట, రాజీవ్ నగర బాట పేరుతో పర్యటనలు చేయకపోయినా అభివృద్ధి పేరుతో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టడానికి ఈ రాష్ట్రప్రభుత్వం అన్ని విధాల ప్రయత్నం చేస్తూనే వుంటుందని మనవి చేస్తూ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీలు ఏవైనా వుంటే స్పెసిఫిక్‌గా వ్రాసి ఇస్తే ఎగ్జామిన్ చేసి తెలియపరుస్తానని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

Mr. Speaker: Pratap Reddy garu, anything specific? Straight గా ఒక ప్రశ్న అడిగి క్లోజ్ చేయండి.

శ్రీ కె. ప్రతాపరెడ్డి (చేర్యాల): అధ్యక్షా, రాజీవ్ పల్లె బాటలో కాని, నగరబాటలో కాని ముఖ్యమంత్రి గారు ఇచ్చిన దాదాపు 2000 హామీలకు ప్రభుత్వం విడుదల చేసిన నిధులు సరిపోతాయా? సరిపోకపోతే దాని గురించి ఏమి చర్యలు తీసుకుంటారని మంత్రి గారిని అడుగుతున్నాను. రెండవది, ఈ కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి గారు ఐడెంటిఫై చేసిన హామీలు ఏవైతే ఒక గ్రామంలో కాని, ఒక పట్టణంలో కాని వున్నాయో అవి ప్రతి గ్రామంలోను, ప్రతి పట్టణంలోను వున్నాయి కాబట్టి వాటి గురించి ప్రభుత్వం ఏమి ఆలోచన చేస్తోంది? అ

సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఏమైనా శ్రద్ధ తీసుకుంటుందా? మూడవది, స్థానిక సంస్థలు వున్నప్పటికి, ముఖ్యమంత్రిగారు నేరుగా గ్రామాలకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకొని హామీలు ఇచ్చారు కాబట్టి దానికి సపరేట్‌గా బడ్జెట్ ఎందుకు పెట్టడం లేదు? దాని కోసం సపరేట్‌గా బడ్జెట్ ఏర్పాటుచేయాలని ఈ సందర్భంగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: ఈ డబ్బు సరిపోతుందని నేను చెప్పలేదు. డిపార్ట్‌మెంట్ లో వున్నటువంటి ఫండ్స్ నుండి కొంత ఖర్చు పెట్టడానికి ఏదైనా కుషన్ కావలసి వస్తే కొంత సర్దుబాటు చేయడమే తప్ప ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీలన్నింటికి సరిపోను బడ్జెట్ ప్రొవిజన్ పెట్టలేదు. సభ్యులకు రాజీవ్‌పల్లె బాట వివరాలు కావాలంటే ఇప్పుడు తెలియజేసే వెబ్‌సైట్ ను చూడవచ్చు. నాకైతే కంప్యూటర్ పరిజ్ఞానం లేనందున పేపరు చూచి చదువుతున్నాను. మీకు కంప్యూటర్ గురించి తెలుసు కాబట్టి వెబ్‌సైట్ ద్వారా వివరాలు తెలుసుకోవచ్చు. ముఖ్యమంత్రి గారు అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో ఇచ్చిన హామీలన్నింటిని ఆ వెబ్‌సైట్‌లో పెట్టడం జరిగింది. అంతేకాకుండా, ఆ పనులు ఎంత వరకు పూర్తి అయినవో దానికి ఎంత డబ్బు రిలీజ్ అయినదో మొదలైన వివరాలున్నాయి కాబట్టి మరల ప్రభుత్వానికి రాయవలసిన అవసరం లేకుండానే you can open the website and see.

**http:\\203.199.178.95:8080\PMS\servlet\maincontroller**

Mr. Speaker: That is enough. జవాబు సరిపోయింది. Question No. 5(9984) has been withdrawn at the request of the Member.

ఉ.10.00

## రబీ పంటకు విద్యుచ్ఛక్తి సరఫరా

ప్రశ్న నెం . 6(10025)

సర్వశ్రీ నోముల నరసింహయ్య, కె.వెంకట నరసయ్య (మధిర), టి. వీరభద్రం (ఖమ్మం), సున్నం రాజయ్య (భద్రాచలం), పాటూరి రామయ్య (నిడుమోలు), కె.లక్ష్మణమూర్తి (నాగూరు), ఎం . నరసింహ (ఇబ్రహీంపట్నం), ఎం .ఎ.గఫూర్ (కర్నూలు), జె. రంగారెడ్డి ( మిర్యాలగూడ) – గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఖరీఫ్ సీజనులో వర్షాలు జాప్యం వల్ల ఆ తరువాత 2008 నవంబరులో వచ్చిన వరదల వల్ల అనేక జిల్లాలలోని రైతులు భారీగా నష్టాలకు గురైన విషయం వాస్తవమేనా ? అయితే, ఆ వివరాలేమిటి?

ఆ) వ్యవసాయంపై ఆధారపడుచున్న ప్రజల కష్టాలను తీర్చడానికి ఏవైనా చర్యలు తీసుకున్నారా?

ఇ) రాష్ట్రంలో రబీ పంటలో అధిక దిగుబడి కోసం విద్యుత్ సరఫరాతో పాటు తగిన అవసరాల సరఫరా జరిగేటట్లు చూడడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

**వ్యవసాయ శాఖామంత్రి (శ్రీ ఎన్. రఘువీరారెడ్డి):**

అ) అవునండీ. వర్షాభావ పరిస్థితులవల్ల వరి పంట 80,243 లక్షల హెక్టార్లు, వేరుశనగ పంట 2.0 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో దెబ్బతింది. అంతేకాక, అధిక తేమ వల్ల 8.95 లక్షల హెక్టార్ల వేరుశనగ పంట

ప్రాంతం దెబ్బతింది. తదుపరి, 2008 నవంబరులో వచ్చిన ఖైముఖ్ తుఫాను వల్ల 65,543 హెక్టార్లలో వరి పంట, 130 హెక్టార్లలో వేరుశనగ పంట దెబ్బతింది.

ఆ) వర్షాభావ పరిస్థితులు, ఆ తరువాత 2008 నవంబరులో వచ్చిన తఫాను వల్ల జరిగిన పంట నష్టాన్ని లెక్కించే ప్రక్రియ జరుగుతున్నది. తదుపరి చర్యను త్వరలో తీసుకోవడమవుతున్నది.

ఇ ) 2008 -09 రబీ కాలంలో 7 లక్షల క్వింటాళ్ల విత్తనాలను సిద్ధం చేయడమయింది. 50 శాతం సబ్సిడీపై ఇప్పటికే 4.38 లక్షల క్వింటాళ్లు విత్తనాలను పంపిణీ చేయడమయింది. 2008-09 రబీ కాలంలో పంపిణీ కోసం సరిపడినంత పరిమాణంలో ఎరువులను ముందుగానే సిద్ధం చేయడమవుతున్నది. 2008-09 రబీ కాలానికి 7 గంటల విద్యుత్తు సరఫరా ఉండేటట్లు చూడడమవుతుంది.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చినటువంటి సమాధానం చూడడానికి చాలా సుదీర్ఘంగా ఉన్నది. కానీ, నేను వారిని కాటగారికల్‌గా అడిగేదేమంటే పంటకు సంబంధించిన కష్టాలు తీర్చడానికి ఏమైనా చర్యలు తీసుకున్నారా? దానికి వారు తదుపరి చర్యలు త్వరలో తీసుకొనబడతాయి అన్నారు. సంఘటన జరిగిన సంవత్సరం తరువాత చూస్తే ఏమీ లాభం లేదు. మీరు ఇమ్మీడియట్‌గా ఈ క్రాప్‌కు సంబంధించి ఖరీఫ్‌లో నష్టం జరిగింది కాబట్టి రబీ సమయానికి రైతుకు ఉపయోగపడడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండాలి. కానీ మీ పరిస్థితి ఎలా ఉందంటే లేట్ లతీఫుల్లా గా తయారయ్యారు. ఇలా అయితే రైతుకు ఒరిగే ప్రయోజనమేమిటి? మంత్రిగారు చెబుతున్నట్లుగా మీ జిల్లాలోనే ఇప్పటికీ మీరు ఎసెస్ చేసి ఇవ్వకుండా వదిలిపెట్టినటువంటి వేరుశనగ పంటకు సంబంధించి పంట బీమా ఎంత? టోటల్ రాయలసీమకు సంబంధించి ఇప్పటిదాకా క్రాప్ ఇన్సూరెన్సుకు సంబంధించిన వివరాలేమైనా ఉంటే చెప్పండి. దాని తరువాత విత్తనాల సరఫరాకు సంబంధించి బి.టి. విత్తనాలకు రేటు తగ్గేలా చేశారు. మన చేతి మాత్ర వైకుంఠ యాత్ర అనేటట్లుగా డిసెంబరు మాసంలోనే పత్తి చేలన్నీ తెల్ల బూజు వచ్చి ఎండిపోయాయి. అది ఎందువల్ల వచ్చింది. పేరెంట్ సీడ్ వల్ల వచ్చిందా మరేదైనా కారణమా అనేది తెలియదు. మూడు నెలల్లో చేతికి వచ్చే పంట పోయింది. ఆ విత్తనాలన్నీ గవర్నమెంటు వారు సర్టిఫై చేసి ఇచ్చినటువంటివే. మన సర్టిఫికేషను, మన నిఘా అంత గొప్పగా పనిచేస్తోందన్న మాట.

ఇప్పుడున్న పరిస్థితులలో రైతు పరిస్థితి చాలా దారుణంగా ఉంది. మొదటిది ఇన్సూరెన్సు గురించి అడిగాను. రెండవది మీ నకిలీ పంట విత్తనాల వల్ల నష్టపోయిన పత్తి ఇతర పంటలను పరిశీలించి వాటికి తగు నష్టపరిహారం ఇప్పించే ప్రయత్నం చేస్తున్నారా చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఇకపోతే మూడవది రోశయ్య గారు టేబుల్ మీద ఉంచినటువంటి అగ్రికల్చర్ ప్రొడక్షన్‌కు సంబంధించినటువంటి పత్రాలను చూస్తే 2007-08 వసంవత్సరానికి గాను 11.45 శాతం ఉంది. అది ఇప్పుడు 4.5 శాతానికి వచ్చింది. ఈ తేడా చూస్తే వ్యవసాయానికి సంబంధించి మన మెజర్‌మెంట్స్ సరిగ్గా లేవని అర్థమవుతోంది. పండితే మీ గొప్పతనమా, పంట పోతే ప్రకృతి వైపరీత్యమా? దీనికి మీరెందుకు ఇక్కడ ఉన్నట్లు? తుఫాను వల్ల దెబ్బతిన్న వరి పంట ఇప్పుడు రంగు మారిన ధాన్యంగా మిగిలి ఉన్నది. ప్రభుత్వం వైపునుండి దానిని కరెక్ట్ రేటుకు కొనుగోలు చేసే పరిస్థితులేమైనా ఉన్నాయా? తుఫానువల్ల నష్టపోయిన పంటకు ఏ విధమైన నష్టపరిహారం చెల్లించబోతున్నారనే విషయాన్ని చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, నేను సమాధానం పంపేనాటికి ఖైముఖ్ అనే తుఫాను వల్ల నష్టం వచ్చింది. తరువాత నిషా తుఫాను వచ్చింది దానివల్ల రెండు లక్షల హెక్టారులలో పంట దెబ్బ తిన్నది. అందుకు సంబంధించి మా అధికారులు అంచనాలను వేయడం జరుగుతోంది. కొన్ని జిల్లాల వివరాలు వచ్చాయి, ఇంకా కొన్ని జిల్లాలకు సంబంధించిన సమాచారం రావాల్సి ఉంది. వర్షాభావం వల్ల కూడా గౌరవ సభ్యులు చెప్పినట్లు ప్రత్యేకించి వేరుశనగ, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో వరి పంట బాగా దెబ్బతిన్నది. ఇది నిజమే. ఇన్సూరెన్సు గురించి వస్తే ప్రకృతి వైపరీత్యాల నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి ఇన్సూరెన్సు బాగా ఉపయోగపడాలి. మండలం యూనిట్‌గా ఉన్నందువల్ల రైతుకు అంతగా ఉపయోగం కలగడంలేదనేది మనకున్న అనుభవం . గత మూడేళ్లుగా విలేజిని యూనిట్‌గా తీసుకోవడం ద్వారా రైతులను ఆదుకోవడం జరుగుతోంది. ఉదాహరణకు గత సంవత్సరం రు.559కోట్ల రూపాయలు గ్రామం యూనిట్‌గా ఉన్నందువల్లనే అనంతపురం లాంటి జిల్లాకు రైతుకు నష్టపరిహారాన్ని అందిచగలిగాము. నేను గౌరవ సభ్యులకు ఒక్కటే ఎష్యూరెన్స్ ఇస్తున్నాను అదేమంటే – వర్షాభావం వల్ల గానీ, ఖైముఖ్ వల్ల గానీ, నిషా వల్ల గానీ, తుఫాను వల్ల గానీ ఏవైతే పంటలు దెబ్బతిన్నాయో వాటిని నేషనల్ అగ్రికల్చరల్ ఇన్సూరెన్సుకు పంపిస్తున్నాము. ఎవరెవరైతే బ్యాంకులలో అప్పులు పొంది పంటను నష్టపోయారో వారినందరినీ కూడా ఈ ఇన్సూరెన్స్ ద్వారా పెద్ద ఎత్తున ఆదుకుంటాము. కొంత మంది రైతులు బ్యాంకులలో అప్పులు పొందకుండా ఉన్నవారికి ఇన్సూరెన్సు రాదు. వాళ్లకు కూడా గతంలో ఎకరానికి రు.500, రు.600 ఇచ్చేవాళ్లు. దాన్ని మూడువందల శాతానికి పెంచాము. పాడీ, గ్రౌండ్‌నట్, కాటన్ మున్నగు పంటలను నష్టపోతే గతంలో హెక్టారుకు రు.1500లు ఉంటే దానిని ఇప్పుడు రు.4500లు చేశాము. మేజ్, పల్సెస్ మున్నగు వాటికి గతంలో రు.1250లు ఉంటే ఈ రోజు 3750 పెంచాము. ఈ పెంచిన ఇన్‌పుట్ సబ్సిడీ వాళ్లకు కూడా ఇవ్వడం జరుగుతుంది. ఒక్కసారి జిల్లాలనుండి వివరాలు వచ్చిన తరువాత ఇన్సూరెన్స్ గానీ, ఇన్‌పుట్ సబ్సిడీ గానీ ఇవ్వడం జరుగుతుందని, విలేజిని యూనిట్‌గా తీసుకోవడం చాలా ఉపయోగకరంగా ఉందని మనవి చేస్తున్నాను.

ఉ.10.10

కేవలం ఓల్వామ్ అనే పురుగును నియంత్రించగల్గేదే బి.టి. మిగిలిన వాటి అన్నీటికి అది ఉపయోగపడుతుందని చెప్పలేదు. శాస్త్రవేత్తలు చెప్పలేదు, మేము చెప్పలేదు. బి.టి.వల్ల రైతులకు బాగా ఉపయుక్తంగా వుంది. గౌరవ సభ్యులు చెప్పినట్టు 1,2 ప్రాంతాలలో మా నోటీసుకు వచ్చాయి. మేము శాస్త్రవేత్తలను పంపినాము విత్తన లోపంవల్లే అక్కడరైతులకు నష్టం కల్గి వుంటే కంపెనీ ద్వారా వాళ్లకి నష్టపరిహారం ఇప్పిస్తాము. నాణ్యతలేని విత్తనం ఎవరు ఇచ్చిన కూడా సహించే సమస్యే లేదు అనేటటువంటి విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. రంగు మారిన ధాన్యం గురించి చెప్పారు. ఇప్పటికే కేంద్రప్రభుత్వంతో సంప్రదించాము తప్పకుండా రంగు మారిన ప్రతి కిలో ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసేటటువంటి బాధ్యతను తీసుకుంటాము.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు మాటలతో కన్విన్సు చేయరు అనేది ఎవరు అనుకోరు. కాని వారికి నాకు కన్విన్సు అయినంతమాత్రాన వ్యవసాయానికి సంబంధించిన ఇబ్బందులు మాత్రం పోవడం లేదు. నేను అడిగేది ఏమంటే ఇన్‌పుట్సు సబ్సిడీ కోసం రైతాంగం మొహం వాచి బయట కూర్చున్నారా? మీరు ఏమి చేస్తారు మహాప్రభో, ప్రభుత్వం ఇప్పటి దాకా ఎసెట్సు చేసుకోలేకపోయినాము. నార్లు అప్పుడే పోసుకున్నారు, ఇది అనురాధ కార్తెకూడా అయిపోవు వచ్చిన సంగతి రైతుగా మీకు తెలుసు. ఇప్పటికైనా ఈ క్రాపు వేసుకోవడానికి ఏమి ఇస్తున్నారు. ఇది ఎట్లా వున్నది అంటే మీరు ఇల్లు అంతా కాలిపోయి వున్నారు కదా

మీకు ఎంతో కొంతో టీ పోసి పంపిస్తాములే అన్నట్లుగా వున్నది. వర్షాభావం వల్ల ఒకవైపు వ్యవసాయ విస్తీర్ణం తగ్గిపోయింది. మరొక వైపు నుంచి తుఫానువల్ల పంట నాశనం అయినది, మీరు ఏమి చేస్తారు అంటే అది వచ్చినప్పుడు చూస్తాము అంటే పెద్దల అమావాస్యదాకా ఆగు పెద్ద రొట్టె చేసి ఇస్తామంటున్నాడు వ్యవసాయ మంత్రిగారు. రైతులు అప్పటి దాకా ఆగలేరు, అన్యాయానికి గురౌతున్నారు. ఇవాళ మీరు మాది రైతు రాజ్యం అని ఫోజు పెడుతున్నారు. వంటిపైన అన్ని నామాలు దిద్దుకొంటే పెద్ద భక్తులు అయిపోతారా మీరు. మీరు వెంటనే ప్రభుత్వం వైపు నుంచి ఆర్థికపరమైన సహాయసహకారాలు ఇన్సూరెన్సు కవర్ కాని వాళ్లకి చేస్తారా లేదా? ఇన్సూరెన్సు కవర్ అయ్యే వాళ్లకి తగిన విధమైన పరిహారం ఇవ్వకపోతే రెండవ క్రాపుకు సంబంధించి పెట్టుబడి పెట్టే పరిస్థితిలో లేరు. మీరు దీనికి పెడతారాలేదా? ఎప్పటిలోగా చేస్తారు? మీరు పంట రుణాలు ఇప్పిస్తామని చాలా చెబుతున్నారు. పంట రుణాలకు సంబంధించి మీరు ఒకసారి రండి దయచేసి, ప్రోత్సాహక రుణాలలో, మొత్తం బ్యాంకర్లలో నెత్తిన ఏమి లేకుండా ఊడ్చేసినట్లు గుంజి వేసినారు, అది మర్చిపోతున్నారు మీరు. మీరు చెబుతున్నా కాని బ్యాంకర్లు వినడం లేదు, బ్యాంకు మీ కంట్రోల్లో లేదు. మీరు స్టేట్ లెవెల్ బ్యాంకర్ల మీటింగ్‌లో వివరాలు తీసిచూడండి ఒకసారి . దాంట్లో కూడా మీరు అసమర్ధంగా తయారు అయినారు. అందుకని మీరు 7 గంటలు కరెంటు ఇస్తున్నారు అట ఇట్లానే వుంది అది. గ్రిడ్లనే ఉదయం పూట 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల దాకా 12 గంటలు . ఉదయం పూట 6 గంటలు ఉండడం లేదు. మీరు ఎప్పుడు మేనేజ్ చేస్తారండీ 4 గంటలు ఉదయం పూట కరెంటుకు అందుకోసమే మీరు చెబుతున్నటువంటి అసత్యాలు మాని సత్యాలు చెప్పడానికి ఏమి చెబుతారో చెప్పమని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు ఎందుకు ఈవిధంగా మాట్లాడుతున్నారో నాకు అయితే అర్థం కావడం లేదు. ఈ 4 సంవత్సరాలలో ప్రకృతి వైపరీత్యాలవల్ల రైతులు నష్టపోయినప్పుడు ఇన్సూరెన్సు ద్వారా కాని లేక ఇన్‌పుట్సు సబ్సిడీ ద్వారా కాని మేము ఇవ్వలేదని మీరు చెప్పగల్గుతారా? ఏట్లా సర్ ఇట్లా మాట్లాడుతారు? నిన్న 26వ తేదీ నాడు జరిగింది. ఈ రోజు ఇవ్వండి అంటే అది కరెక్టు కాదు. ఒక్క ఎకరా నష్టపోయిన వాళ్లకి ఇన్సూరెన్సు కంపెనీ ద్వారా డబ్బు ఇస్తాము. ఇన్సూరెన్సు కంపెనీ ఇవ్వదు డబ్బు. రాష్ట్ర ప్రభుత్వం సగం డబ్బు ఇస్తుంది, కేంద్ర ప్రభుత్వం సగం డబ్బు ఇస్తుంది. కేవలం గ్రామాన్ని యూనిట్‌గా తెచ్చినందువల్లనే గత 3 సంవత్సరాలలోనే 1300 కోట్ల రూపాయలు నష్టపోయిన రైతులకు ఇన్సూరెన్సు ద్వారా ఇప్పించినాము. ఇన్‌పుట్సు సబ్సిడీ కూడా పెద్ద ఎత్తున ఇస్తావున్నాము. లాస్టు మార్చిలో జరిగిన దానికి నష్టపరిహారం ఇచ్చినాము. అంతకుముందు జరిగిన దానికి నష్టపరిహాం ఇచ్చినాము. ఇప్పుడు జరిగినదానికి కూడా తప్పకుండా నష్టపరిహారం ఇస్తాము. మీకు ఏవిధమైనటువంటి అనుమానం లేదు. క్రాపు కటింగ్స్ అయిపోవాలి , ఎన్యూమరేషన్ అయిపోవాలిఅప్పుడు ఇవ్వడం జరుగుతుందనే విషయాన్ని మనవిచేస్తున్నాను. తరువాత ఇంకొకటి అడిగినారు. అనంతపురం జిల్లాలో వేరుశనగ పంట ఎంత రావలసింది ఎంత వచ్చిందని 400 కిలోలు రావాలి 26 కిలోలు వచ్చింది. కడప జిల్లాలో 51 కిలోలు వచ్చింది , చిత్తూరు జిల్లాలో 160 కిలోలువచ్చింది, కర్నూలు జిల్లాలో 120 కిలోలు వచ్చింది. తప్పకుండా 50 శాతం పైగా నష్టపోయిన వాళ్లను ఆదుకుంటామని ఎవరు ఆంధోళన చెందాల్సిన అవసరం లేదని మీ ద్వారా రైతాంగానికి చెబుతున్నాము. ప్రతి రైతు గుర్తు పెట్టుకోవాలి. ఎవరు బావులు, బోర్లు,కాలువల క్రింద పంట పెట్టే వాళ్లు ఉన్నారో వాళ్లకి విత్తనాలు ఇప్పటికే అందుబాటులో ఉంచామని, 90 శాతం వర్షాధారిత పంటలు పోయినాయి. వాళ్లు మళ్లీ పంటలు పెట్టేది మళ్లీ ఖరీఫ్ పంట లోపల ఖచ్చితంగా ఇన్సూరెన్సు, ఇన్‌పుట్సు సబ్సిడి వాళ్లకి ఇవ్వడం జరుగుతుంది.

## పరిశ్రమల నుండి విద్యుత్ బకాయిలు

ప్రశ్న నెం.7 (9995)

Sri P. Shankar Rao (Shadnagar) - Will the Minister for Energy be pleased to state:

a) whether it is a fact that several industries under Central Power Distribution Company are having Electricity dues to the tune of rupees 45 Crores;
b) whether it is also a fact that some of industries authorities have approached the courts for exemptions; and
c) if so, the action taken by the Government in this regard?

MINISTER FOR ENERGY: (SRI MOHAMMED ALI SHABEER):

a) Yes Sir. Only two industries viz., M/s. IDPL and M/s VBC Ferro Alloys Limited under Central Power Distribution Company Limited are having electricity dues to the tune of Rs. 45.00 crores.
b) Yes Sir. The above two companies have not gone to Court but some other companies have approached the Court for exemption of the arrears.
c) Matter is being pursued.

DR. P. SHANKAR RAO: Speaker Sir, how many industries are having dues to the State Government? What is the amount involved? Against those who have gone to the Court, what measures are going to be taken to recover the amount?

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన ప్రకారంగా సిసి చార్జెస్ ఇండస్ట్రియల్‌సెక్టార్లో ఆంధ్రప్రదేశ్‌లో ఎల్.టి. ఇండస్ట్రీ 54.67 కోట్లు, హెచ్.టి. ఇండస్ట్రీలో 750.75 కోట్లు మొత్తం 805 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయి. దీంట్లో కోర్టుకు పోయిన వాళ్లు ఎల్.టి.లో 5.49 కోట్లు, హెచ్.టి.లో 315.74 కోట్లు, మొత్తం 321.23 కోట్లు, మిగిలిన 484 కోట్ల రూపాయలు కోర్టులకు పోలేని వాళ్లు ఇండస్ట్రియల్ బకాయిలు ఉన్నాయి. ఈ బకాయిలు రికవరీ చేసేందుకు, గతంలో ఈ బకాయిల మీద 49 శాతం సిసి చార్జెస్ వసూలు చేసే వాళ్లు. ఏప్రిల్ 2008లో ఎపిఇఆర్‌సి ఒక డైరక్షన్ ఇచ్చింది. 49 శాతం సిసి చార్జెస్ అంటే చాలా ఎక్కువ వుంది. దీనిని తగ్గించి 18 శాతం ద్వారా మీరు సస్లమెంటు చేయమన్నారు. దానివల్ల చాలా ఇండస్ట్రీస్ ముందుకు వచ్చినారు.

ఉ.10.20

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్: అధ్యక్షా, దాని వల్ల చాలా ఇండ్రస్టీస్ ముందుకు వచ్చాయి. ఈ మధ్యలో 4, 5 ఇండ్రస్టీస్‌లో కూడా సెటిల్‌మెంట్ జరుగుతుంది. ఇవి అన్ని ఎరియర్స్ 5 సంవత్సరాలు, 6 సంవత్సరాల పైన వున్నప్పుడే అధ్యక్షా, 5 సంవత్సరాలు, 6 సంవత్సరాల క్రిందట ఒక నిర్ణయం ఏమి తీసుకున్నారంటే, వాళ్ల కంజమ్షన్ ప్రకారమే, వాళ్ల డిపాజిట్లు తీసుకుంటున్నాము. ఒకవేళ ఎవరైన 45 రోజులలో ఎరియర్స్ చెల్లించకపోతే, అతని దగ్గర వున్న డిపాజిట్ ద్వారా ఆ బిల్లు సరిపోతుంది. కాబట్టి ఇవి అన్ని ఎరియర్స్ ఓల్డ్ వున్నవి, ఈ మధ్యలో ఏపిఈఆర్‌సి ఇచ్చిన డైరెక్షన్ ప్రకారంగా ఒక కమిటీ కూడా కాన్స్‌టిట్యూట్ చేశాం. ఆ డిస్కమ్ ఛైర్మన్, జెఎండి విజిలెన్స్ , జిఎండి ట్రాన్స్‌కోతో త్రిమెన్ కమిటీ కూడా వేశాం. మొదట వాళ్ల డిస్కమ్ కంపెనీలతో డిస్కస్ చేసి, ఒక స్థాయికి వచ్చిన తర్వాత సెంట్రల్ కమిటీ వాళ్లకు వెళ్తుంది. దీనిని వన్ టైమ్ సెటిల్‌మెంట్‌గా చాలా interestగా చేస్తున్నాము.

## వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు

ప్రశ్న నెం.8(10009)

సర్వ శ్రీ జి. కిషన్ రెడ్డి – గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రములో వివిధ ప్రదేశాలలో రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరల కోసం ఆందోళన చేస్తున్న విషయం వాస్తవమేనా? అయితే, వారు ఏ పంటలకు గిట్టుబాటు ధరల కోసం, ఏ ప్రదేశాలలో ఆందోళన చేస్తున్నారు?

ఆ) ధాన్యం, పసుపు, వేరుశనగ, పత్తి, పొగాకు, మిరప మొదలైన వాటికి గిట్టుబాటు ధరలు తక్కువగా వుండడం వలన రైతులు, వారి కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

**వ్యవసాయ శాఖ మాత్యులు (ఎస్. రఘువీరా రెడ్డి)** ః

అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, మంత్రి గారి స్టేట్‌మెంట్‌ను చూసి బాధపడాలో, ఏడ్వాలో అర్థం కావడం లేదు. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడా రైతులు ఆందోళనలు చేయడం లేదు. అన్నింటికి గిట్టుబాటు ధరలు దొరుకుతున్నాయి. అసలు ఆ సమస్యనే ఉత్పన్నం కావడం లేదని అంటారు. వ్యవసాయ శాఖ మంత్రి ఈ రకంగా మాట్లాడడం చాలా దురదృష్టకరం. రైతులకు కనీస మద్దతు ధరలు లేక ఈ రోజు రైతులు చాలా బాధ పడుతున్నటువంటి విషయాన్ని వారు ఈ రోజు చెప్పకపోవడం ఏదైతే వున్నదో, ఉదహరణకు అధ్యక్షా, ఖరీఫ్, రబీ పంట కాలం ఏదైనా సరే, వ్యవసాయం చేసినటువంటి పాపానికి రైతులు తమ గోడును విన్పిస్తుంటే, వ్యవసాయ శాఖ మంత్రి గారు ఏమి మాట్లాడడం లేదు. ఈ రోజు నిజామాబాద్ జిల్లాలో పసుపు పంటకు గిట్టుబాటు ధర కోసం కొన్ని రోజులుగా ఆందోళనలు చేస్తుంటే, వ్యవసాయ శాఖ మంత్రి గారిని, ముఖ్యమంత్రి గారిని స్వయంగా మేము, రైతు ప్రతినిధులందరము, అఖిల పక్ష కాంగ్రెసు పార్టీకి చెందిన రైతులు కూడా వచ్చి ముఖ్యమంత్రి గారికి మెమోరాండం ఇచ్చాం. ఈ రోజు శాసన సభను వ్యవసాయ శాఖ మంత్రి గారు తప్పుదోవపట్టిస్తున్నాడు. గత నాలుగు సంవత్సరాలలో రైతులకు గిట్టుబాటు ధర లేక ఆందోళన చేసినా ఈ ప్రభుత్వం ఆశించినటువంటి స్థాయిలో స్పందించడం లేదు. వరికి 1,000 రూపాయలు కావాలని శాసన సభలో కూడా తీర్మానం చేశాం, ఇంత వరకు జరుగలేదు. పసుపు కోసం నిజామాబాద్ జిల్లాలో ఆందోళన చేస్తుంటే, ఆ విషయం లేదని మంత్రి గారు చెబుతున్నారు. చెరుకుకు 2,000 రూపాయలు గిట్టుబాటు ధర కావాలని నిజామాబాద్, చిత్తూరు, మెదక్, నెల్లూరు జిల్లాలలో రైతులు ఆందోళనలు చేస్తున్నారు. అది మంత్రి గారికి తెలియదు. వేరుశనగకు 2,500 రూపాయలు గిట్టుబాటు ధర కావాలని అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలలో రైతులు ఆందోళనలు చేస్తున్నారు. అది మంత్రి గారికి తెలియదు. అదే విధంగా పత్తికి 3,500 రూపాయలు గిట్టుబాటు ధర వుండాలని చెప్పి ఆదిలాబాదు, గుంటూర్, కరీంనగర్, వరంగల్ జిల్లాలలో రైతులు

ఆందోళన చేస్తున్నారు. అసలు అక్కడ కొనుగోలు చేసే పరిస్థితి లేదు. సి.సి.ఐ., ద్వారా కొనుగోలు చేయాలని ప్రభుత్వం చెబుతున్నప్పటికి కూడా, సి.సి.ఐ., సరిగా కొనుగోలు చేయడం లేదు. అది కూడా మంత్రి గారికి తెలియదు. ఈ రోజు రైతులు ఉద్యమాలు చేస్తున్నారు. వివిధ పంటలకు మద్దతు ధర సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది. ఉత్పత్తి ధర పెరిగి, మద్దతు ధర తగ్గి రైతులు అప్పులపాలై అప్పులు కట్టలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న పరిస్థితిని ఈ సందర్భంగా నేను వ్యవసాయ శాఖ మంత్రి గారి దృష్టికి తీసుకొని వెళ్లుతున్నాను. ఈ రోజు స్వామినాథన్ కమీషన్ నివేదిక ఇచ్చింది. రైతులు ఏదైతే ఖర్చు పెడుతున్నారో, ఆ ఖర్చులో 50 శాతం కలిపి రైతుకు గిట్టుబాటు ధర చెల్లించాలని స్వామినాథన్ కమీషన్ నివేదిక ఇచ్చింది. ఇదే సమయంలో మేము స్వామినాథన్ కమీషన్ నివేదికను అంగీకరిస్తున్నామని చెప్పి, ఇదే సభలో వ్యవసాయ శాఖ మంత్రి రఘు వీరా రెడ్డి గారు చెప్పారు. స్వామినాథన్ కమీషన్ ఇచ్చిన నివేదిక ద్వారా ఈ రోజు మీరు రైతులకు గిట్టుబాటు ధర ఇస్తున్నారా అని నేను మంత్రి గారిని కోరుతున్నాను. మిగిలినవి నేను సప్లిమెంటరీ ద్వారా అడుగుతాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యుల ఆందోళనతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. రైతులకు కనీస మద్దతు ధర బాగా వుండాలని కోరే వాళ్లలో నేను కూడా ఒక రైతుగా పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఇప్పుడు పెంచింది కాకుండా ఇంకా పూర్తిగా పెరగాలి. గౌరవ సభ్యులకు బాధ కలుగుతుందేమో గాని, నేను ఏమి చేయలేను. నేను వున్న వాస్తవాలను పూర్తిగా చెప్పాలి. ఎన్.డి.ఏ గవర్నమెంట్‌లో వున్నప్పుడు ఆరు సంవత్సరాలలో కేవలం రూ.60 మాత్రమే ప్యాడీ పైన పెంచారు. మేము ఇప్పటికే ధాన్యం మీద రూ. 350 పెంచాం. మెయిజ్‌కి సంబంధించి ఎన్.డి.ఏ గవర్నమెంట్‌లో వాళ్లు వున్నప్పుడు ఆరు సంవత్సరాలలో కేవలం క్వింటాల్‌కు రూ.110 మాత్రమే పెంచగా, మేము ఇప్పటికే మెయిజ్ మీద అదనంగా రూ. 300 పెంచాం. కందులు వాళ్లు ఎన్.డి.ఏ గవర్నమెంట్‌లో వున్నప్పుడు ఆరు సంవత్సరాలలో కేవలం రూ.170 మాత్రమే. మేము ఇప్పటికే కందుల మీద ఒక క్వింటాల్‌కు రూ. 710 పెంచాం. వేరుశనగకు సంబంధించి వాళ్లు ఎన్.డి.ఏ గవర్నమెంట్‌లో వున్నప్పుడు ఆరు సంవత్సరాలలో కేవలం రూ.160 మాత్రమే పెంచగా, మేము ఇప్పటికే వేరుశనగ మీద ఒక క్వింటాల్‌కు రూ. 600 పెంచాం. పత్తికి సంబంధించి వాళ్లు ఎన్.డి.ఏ గవర్నమెంట్‌లో వున్నప్పుడు ఆరు సంవత్సరాలలో కేవలం రూ. 225 మాత్రమే పెంచారు. మేము ఇప్పటికే పత్తి మీద ఒక క్వింటాల్‌కు రూ. 1,240 పెంచాం. It is only అతని understing కొరకు మాత్రమే. ఇవి ఇంకా పెరగాలి. స్వామినాథన్ కమీషన్‌ను వేసింది కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే. స్వామినాథన్ కమీషన్ ఏవైతే చెప్పారో వాటిని యథాతథంగా ఒప్పుకోవాలని ఈ అసెంబ్లీ నుంచి కూడా తీర్మానం చేసి పంపినాం. దానిని అమలు పరచమని కూడా కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నాము. ఢిల్లీకి ముఖ్యమంత్రి గారు, నేను వెళ్లినప్పుడు, ఇప్పటికి వరి ధాన్యాన్ని రూ. 580 నుంచి రూ.930 కి పెంచినాం. దీనితో కనీసం బియ్యం ధర కేజికి రూ. 20 అవుతుంది. ఒకప్రక్క బియ్యం ధర పెరిగిపోతుందని అంటున్నారు. మరొకప్రక్క ఇది పెంచాలని అంటున్నారు. ఇది ఇబ్బందిగా వుంది. దీనిని ఎక్కడనో ఒకచోట బ్యాలెన్స్ చేయాల్సినటువంటి అవసరం వుందని వాళ్లు అంటున్నారు. వాళ్లకు వున్న సమస్యలు వాళ్లకు వున్నాయి. ఏమైనా నేను కూడా కిషన్ రెడ్డి గారు చెప్పిన దానితో ఏకీభవిస్తున్నాను. రైతుకు కనీస మద్దతు ధర పెరుగాలి, అది రూ.1000 కావాలి. దాని కోసం తప్పకుండా రాబోయే రోజులలో కూడా మా ప్రయత్నాలు కొనసాగిస్తాం. పసుపు గురించి, మిరప గురించి చెప్పారు. ఇప్పటికి కనీస మద్దతు ధర జాబితాలో అవి లేవు. వాటిని కూడా కనీస మద్దతు ధర జాబితాలోకి తీసుకొని రమ్మని మేము కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నాము. తప్పకుండా ఆ ప్రయత్నం చేద్దాం. రాబోయే రోజులలో కూడా వాటిని కూడా ప్రొటెక్ట్ చేయడానికి అన్ని చర్యలు తీసుకుందాం. సి.సి.ఐ., గురించి అన్నారు.

ఉ.10.30

సిసిఐ మూడు వేల రూపాయల మద్ధతు ధర ప్రకటించింది. ఇప్పటి వరకు మొత్తం 32 లక్షల క్వింటాళ్ల ప్రత్తిని కొనుగోలు చేస్తే దానిలో 24 లక్షల క్వింటాళ్ల ప్రత్తిని సిసిఐ కొనుగోలు చేసింది. Almost 75% is purchased by CCI . ఒకటి రెండు చోట్ల అదనంగా కొనుగోలు చేయాలంటే వారితో మాట్లాడి దానిని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. వరి ధాన్యము ప్రొక్యూర్‌మెంట్ బాగా పెరుగుతోంది. పోయిన సంవత్సరం ఇదే సమయానికి లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రొక్యూర్ చేస్తే, ఇప్పటికే 5.30 లక్షల టన్నులు ప్రొక్యూర్ చేయడం జరిగింది. ఎమ్ఎస్‌పి లు బాగా పెంచడమే కాదు, ఎమ్ఎస్‌పి కంటే ఒక్క రూపాయి కూడా తక్కువగా రైతు అమ్ముకునే పరిస్థితి లేకుండా, ప్రతి రైతు నుండి ఎమ్ఎస్‌పి ధరకు కొనిపించే బాధ్యత మాది.

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, ఈ రోజు స్వామినాథన్ కమీషన్ అన్నారు. ఎన్‌డిఏ ప్రభుత్వంలో స్వామినాథన్ కమీషన్ లేదు. అప్పుడు మన రాష్ట్ర బడ్జెట్ 30 వేల కోట్ల రూపాయలు, ప్రస్తుతం మన రాష్ట్ర బడ్జెట్ లక్ష వేల కోట్ల రూపాయలు. కాబట్టి అప్పటి దాంతో ఇప్పటి దానికి పోలిక లేదు. అప్పుడు నిత్యావసర వస్తువుల ధరలు ప్రజలకు అందుబాటులో ఉండేవి. అయితే వీరి నాలుగున్నర సంవత్సారాల పరిపాలన పుణ్యమా అని ఒకవైపు రైతులకు గిట్టుబాటు ధరలు లభించక, మరో వైపు సామాన్య ప్రజలు నిత్యావసర వస్తువుల ధరలు మార్కెట్‌లో కొనుక్కోలేని పరిస్థితి ఏర్పడింది. రైతుల పెట్టుబడి ఖర్చు అప్పట్లో తక్కువుగా ఉండేది. ఈ ప్రభుత్వం పుణ్యమా అని ఈ రోజు రైతుల పెట్టుబడి విపరీతంగా పెరిగి పోయింది. వ్యవసాయ గిట్టుబాటు ధర ఏ విధంగా ఉంటుదంటే పోయిన సంవత్సరం రైతు పంటకు ఎంత పెట్టుబడి పెట్టాడో దాని మీద ఈ సంవత్సరం గిట్టుబాటు ధరను నిర్ణయిస్తారు. కాని ఇప్పుడు ఉన్నటువంటి పద్ధతి ఎలా ఉందంటే మూడు సంవత్సరాల క్రితం రైతు పెట్టిన పెట్టుబడి ఆధారంగా గిట్టుబాటు ధరను నిర్ణయిస్తున్నారు. ఈ రోజు ఏ గ్రేడ్ ప్రత్తి పంటకు కనీస మద్దతు ధర మూడు వేల రూపాయలు ఉండాలి. కాని ఇప్పుడు కనీస మద్దతు ధర 2500 రూపాయలు మాత్రమే ఉంది.

మిస్టర్ స్పీకర్ః మీ ప్రధాన ఉద్దేశ్యం అర్థం అయ్యింది. రేట్లు పెంచాలని అడుగుతున్నారు. ఎస్....మినిస్టర్‌గారూ....

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః అధ్యక్షా, నేను గౌరవ సభ్యులకు మనవి చేసేది ఒకటే, బహూశా వారు వ్యవసాయం చేస్తారో లేదో నాకు తెలియదు కానీ, రైతులకు ఒక్క కూలీ మినహా మిగిలిన అన్ని ఖర్చులను తగ్గించడం, అదుపు చేయడం ఈ ప్రభుత్వం చేస్తున్నది. ఎరువులు, పురుగు మందులు, ఉచితంగా కరెంటు ఇవ్వడం, సబ్సిడీ మీద విత్తనాలు ఇవ్వడం, బి.టి ప్రత్తి విత్తనాల ధర తగ్గించడం, రైతులకు నీరు సరఫరా చేయడంలాంటి ప్రతి విషయంలో ధరలు తగ్గిస్తున్నాం. ఎమ్ఎస్‌పిలు పెంచుతున్నాము. ప్రొడక్టివిటీ పెంచుతున్నాము. అయినా ఇంకా కనీస మద్దతు ధర పెరగవలసిన అవసరం ఉందని రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వం పూర్తిగా భావిస్తోంది. దానికి ఖచ్చితమైన ప్రయత్నాలు చేస్తాం. మీరు మమ్ములను ఈ విషయంలో ఏ ఒక్క కోశానా కూడా తక్కువగా అంచనా వేసే ప్రయత్నం చేయవద్దు.

శ్రీ జి.కిషన్ రెడ్డిః అధ్యక్షా, ఈ రోజు మినిస్టర్‌గారు మాటల గారడితో రైతులకు సంబంధించి గిట్టుబాటు ధర విషయంలో, రైతు సంక్షేమం విషయంలో వారు ఉపన్యాసాలు చేసినంత మాత్రాన, అసెంబ్లీలో

మాట్లాడినంత మాత్రాన ఈ రోజు రైతుల ఆత్మహత్యలు ఆగవు. వ్యవసాయానికి మీరు ఉచిత కరెంటును ఇస్తున్నారు. మొత్తం ఉత్పత్తి ఖర్చులో ఉచిత కరెంటును మినహాయించినా రైతుకు గిట్టుబాటు ధర రావడం లేదు. ఈనాడు మొట్టమొదటిసారిగా యార్డుకు తీసుకుని వచ్చిన మిర్చి పంటకు గిట్టుబాటు ధర రాక రైతులు తగలబెట్టుకునే పరిస్థితి ఈ ప్రభుత్వంలో వచ్చింది. ఎక్కడా లేదు. తాను పండించిన పంటను రైతు ఎంతో ప్రేమగా చూసుకుంటాడు. అయినా ఈరోజు పంటను తగలబెట్టుకుంటున్నాడంటే రైతు పరిస్థితి ఎంత దుర్భరంగా ఉందో ఒకసారి ఆలోచించండి. కేవలం ఉపన్యాసాలిస్తూ, మేము రైతులకు అవి చేస్తున్నాం, ఇవి చేస్తున్నామంటే రైతులకు ప్రయోజనం కలగదు. గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రైతుల పట్ల ఈ ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తోంది. అసత్యపు ప్రచారం చేసుకుంటున్నారు. ముఖ్యమంత్రిగాని, మంత్రిగాని మాట్లాడుతూ, మేము ప్రాజక్టులు కడుతున్నాం, మీరు ఆగండని అంటున్నారు తప్ప రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నా, ప్రభుత్వం పట్టించుకోనందుకు నిరశనగా నేను వాకౌట్ చేసి వెళ్లుతున్నాను.

(బిజెపి పార్టీ గౌ.సభ్యులు శ్రీ జి. కిషన్‌రెడ్డి సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ డి. నరేంద్ర కుమార్ : స్పీకర్ సార్, రైతులకు గిట్టుబాటు ధరలు లేక ఆందోళన చేస్తున్న మాట వాస్తవమేనా అని అడిగితే మంత్రిగారు తమ సమాధానం లేదండీ అని చెప్పారు. కాని మార్కెట్ యార్డులకు తీసుకుని వచ్చిన పత్తిని కొనుగోలు చేయడం లేదని చెప్పి రైతులు రోడ్డెక్కి ఆందోళన చేసే పరిస్థితి మరి ఈ మంత్రిగారికి కనపడకపోతే ఏం చేయాలి అధ్యక్షా. మంత్రిగారు రోజూ చూస్తున్నారో లేదో నాకు తెలియదు. ఎందుకంటే స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేసే పరిస్థితి లేదు. అధ్యక్షా, దేశంలో CACP ప్రకటించిన ధరలు కంటే తక్కువగా గిట్టుబాటు ధరలు ప్రకటించిన ప్రభుత్వం దేశంలో ఏదైనా ఉందంటే అది కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని చెప్పక తప్పదు. రైతులకు అంత అన్యాయం చేశారు. అదే విధంగా ఈ రోజు చెరుకు రైతులు జిల్లాల్లో ఆందొళన చేస్తున్నారు. అయ్యా, ఉత్పత్తి ఖర్చులు పెరిగాయి, ప్రభుత్వం మాకు మద్ధతు ధర ప్రకటించే పరిస్థితులు లేవు ఈ రోజు చెరుకు పంటను తగలబెట్టుకుంటున్న సందర్భాలు కూడా మంత్రిగారికి కనపడటం లేదంటే, ఇక ఏం చెప్పాలి అధ్యక్షా? ఈరోజు మంత్రిగారు గొప్పగా చెప్పుకుంటున్నారు సి.సి.ఐ. ద్వారా పత్తిని కొనుగోలు చేయిస్తున్నామని. సిసిఐ యార్డుల దగ్గరకు పత్తిని తీసుకుని వెళ్లితే కొనుగోలు చేసే పరిస్థితి లేక buyers ( సిసిఐ) చేతులెత్తేసే పరిస్థితి ఉంది ఈరోజు. మరి అవన్నీ మంత్రిగారికి కనపడుతున్నాయో లేదో మాకు అర్థం కావడం లేదు. ధాన్యం మద్ధతు ధర గురించి ఈ రాష్ట్రంలో రెండు సంవత్సరాలుగా ఆందోళనలు జరుగుతున్నాయి. వరికి వేయి రూ.ల మద్ధతు ధర ప్రకటించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేసి, ప్రధానమంత్రి దగ్గరకు వెళ్లినా సరే ఇంతవరకు వేయి రూ.ల మద్ధతు ధర ప్రకటించని, తీసుకుని రాని మీరు ఈవేళ అంతా బ్రహ్మాండంగా ఉందని చెప్పే ప్రయత్నం చేయడం చాలా దురదృష్టకరం. అదే విధంగా మిర్చి రైతుల పరిస్థితి అదే విధంగా ఉంది. ఈవేళ మా జిల్లాలో మార్కెటు యార్డుకు తీసుకుని వచ్చిన మిర్చి కొనుగోలు కాకపోవడంతో అక్కడ ఉంచిన మిర్చి తగలబడితే, దానికి ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వలేదు. ఇక్కడేమో మీరు చాలా బ్రహ్మాండంగా చేస్తున్నామని చెపుతున్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక రైతులకు సరైన గిట్టుబాటు ధరలు లేక రైతాంగం అంతా విలవిలలాడుతున్నది, ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కాబట్టి ఈ ప్రభుత్వం యొక్క వైఖరికి, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించలేని వైఖరికి నిరశన తెలియచేస్తున్నాము. లక్ష కోట్ల రూపాయలతో బడ్జెట్ రూపొందించామంటున్నారు. కాని ఎన్నికల ముందు గిట్టుబాటు ధరల కొరకు ప్రత్యేకంగా రూ. 500 కోట్లు కేటాయిస్తామని చెప్పారు. మీరు

బడ్జెట్‌ను రూ. 30 వేల కోట్ల నుండి లక్ష కోట్ల రూ.లకు పెంచుకున్నారు తప్ప, బడ్జెట్‌లో గిట్టుబాటు ధరల కోసం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు ఈ ప్రభుత్వం .........

(తెలుగుదేశం పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అని అనసాగారు)

దాన్ని బట్టే పరిస్థితి అర్థమవుతోంది రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో ఏ మాత్రం చిత్తశుద్ధి ఉందో. కాబట్టి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించే విషయంలో , రైతు ఆరుగాలం కష్టపడినా, గిట్టుబాటు ధర కల్పించడంలో ఈ ప్రభుత్వం వైఫల్యం చెందినందుకు నిరశనగా మా యొక్క నిరశన తెలియచేస్తున్నాము అధ్యక్షా.

ఉ.10.40

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మేము ఇంతకు ముందే చెప్పాము ఈరోజు వ్యవసాయ శాఖ మంత్రిగారి సమాధానాలు నమ్మశక్యంగా లేవని. రైతులకు వ్యవసాయ ఉత్పత్తుల మీద అన్ని రకాలుగా లాభం వస్తోందని చెపుతున్నారు. బహుశా వారు పూర్తిగా వ్యవసాయం మీద ఆధారపడి లేరు. నేను అనేది ఏమిటంటే, (టమేటో చూపిస్తూ) ఈ టమేటోలకు ఇంతకు ముందు ఎంత మద్ధతు ధర ఉండేది, ఇప్పుడు ఎంత ఉంది, వినియోగదారుడు ఎంతకి కొంటున్నాడు, మీరు ఎంతకు ఇస్తున్నారని చెప్పేసి. ఇది వ్యవసాయ ఉత్పత్తి కాదా? పరిశ్రమల నుండి వచ్చిందా? కనీసం వాస్తవాలకు దగ్గరగా లేని పరిస్థితి ఉంది మంత్రిగారి సమాధానం. మరొకటేమింటే, ఈరోజు తోటల ఉత్పత్తులను తీసుకుని పోతే, అడ్డికి పావుశేరు కొంటున్నారు మహాప్రభో. నిమ్మకాయలు అయితే సిమెంట్ సంచి పది రూ.లకు కొంటున్నారు. దాన్ని పట్టించుకోవడానికి మనకు చేత కాదు. ఇటు ఉన్నప్పుడు మాత్రం పెద్దఎత్తున ఆందోళన. సీటు మారింది, మాట మారింది. నేను అనేదేమిటంటే అధ్యక్షా, మరొక వైపు నుండి పత్తికి సంబంధించి వ్యవసాయ ఖర్చులు పెరిగాయి. ఖర్చులు పెరిగిన తర్వాత కూడా అంతే ఇస్తున్నారు. గోధుమలకు ఇస్తున్నది ఎక్కువ. మీకు తెలుసు సార్, గోధుమ పంటలకు అయ్యే వ్యవసాయ ఖర్చు చాలా తక్కువ, దానికి వేయి రూ.లు ఇస్తున్నారు, అదనంగా ఇన్సెంటివ్‌లు ఇస్తున్నారు. కాని వరికి వేయి రూ.లు ఇస్తాం ఇస్తాం అంటున్నారు, ఇంతవరకు ఇవ్వలేదు. సార్, రఘువీరారెడ్డిగారు వ్యవసాయశాఖ మంత్రిగా కాకుండా, సమాచార మంత్రిగానో లేకపోతే కాంగ్రెస్ పార్టీకి ప్రచార మంత్రిగానో ఉంటే బాగుంటుందేమో! ఈ విధంగా ప్రజలకు అసత్యపు మాటలు చెప్పడం మంచిది కాదు. రైతులు గిట్టుబాటు ధర రాక అల్లాడిపోతూ చచ్చిపోతుంటే, అన్నీ బాగానే ఉన్నాయి, అంతా మెరిసిపోతోంది, మెరిసిపోతోంది అని చెప్పి మెరిసిపోయారు. ఇప్పుడు కూడా రైతు మెరిసిపోతున్నాడు, మెరిసిపోతున్నాడు అని చెపుతున్నారు. కాని ఖచ్చితంగా రైతు మీకు క్షవరం చేయడం ఖాయం. రైతు అల్లాడుతున్నా మీకు పట్టలేదు, రైతులకు సంబంధించిన మార్కెట్ దోపిడీ మీకు పట్టలేదు. జయతీఘోష్ కమీషన్ సిఫార్సులు అమలు చేస్తామని చెప్పి, మార్కెట్ దోపిడీ గురించి అసలు పట్టించుకునే లేదు. ఈ అంశాలన్నింటిని ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది, పేరుకు మాత్రం రైతు రాజ్యం అంటున్నది, కాని వాస్తవానికి పరిస్థితి భిన్నంగా ఉంది. మసిపూసి మారేడుకాయ చేసే విధంగా వ్యవసాయ శాఖ మంత్రిగారి మాయ మాటలు ఉన్నందుకు నిరశనగా, అన్ని పార్టీలు రైతుల సమస్యల గురించి ఆందోళన వ్యక్తం చేస్తున్నా, వ్యవసాయ శాఖ మంత్రిగారి పట్టించుకోని దానికి నిరశనగా, కనీస ఆలోచనకు రాకుండా మొద్దు నిద్రలో ఉన్న ఈ ప్రభుత్వ వైఖరికి నిరశనగా, రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరశనగా సిపిఎం పార్టీ సభ నుండి వాకౌట్ చేస్తున్నది అధ్యక్షా.

(సిపిఎం పార్టీకి చెందిన గౌ.శాసనసభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, వ్యవసాయ శాఖ మంత్రిగారు చాలా సుదీర్ఘంగా మాట్లాడుతూ, రైతు సంక్షేమ ప్రభుత్వం మాది అనే ఒక నినాదంతో మాట్లాడారు. గత ప్రభుత్వాల కంటే, మా ప్రభుత్వంలో మద్ధతు ధరలు, గిట్టుబాటు ధరలు బాగా పెంచగలిగాము, మాది రైతు సంక్షేమ ప్రభుత్వం అని గొప్పగా చెప్పుకుంటున్నారు. కాని ఈవేళ పారిశ్రామిక వస్తువుల ధరలు ఏ శాతం మేరకు పెరిగాయో ఆ దామాషాలో వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పెరిగాయా అని వ్యవసాయ శాఖ మంత్రి రఘువీరారెడ్డిగారు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకుంటే మంచిది. ఎవరి వీపు వారికి కనపడదు. అంతా బాగానే ఉందనుకుంటారు. వాస్తవానికి అన్ని వృత్తుల కంటే వ్యవసాయ వృత్తి రైతును నిలువు దోపిడికి గురి చేస్తున్నది. నిరాశ నిస్పృహల మధ్య రైతు విలవిలాడుతున్నాడు. అప్పుల ఊబిలో కూరుకునిపోతున్నాడు. ఎందుకంటే ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలు, మరో వైపు వ్యవసాయ ఖర్చులు పెరిగిపోయి, అనేక ఇబ్బందుకు గురవుతూ రైతు బతికే పరిస్థితి లేదు. సైడ్ ఇన్‌కమ్ ఉన్న వాళ్లకు కొంత వెసులుబాటు ఉంటే ఉండొచ్చు. కాని సామాన్య రైతు యొక్క జీవన పరిస్థితి గొర్రె తోక బెత్తెడు అన్న మాదిరిగా తయారయింది. వరికి వేయి రూ.ల మద్ధతు ధర ప్రకటించమని అన్ని పార్టీల వాళ్లు ఆందోళన చేశారు, ఢిల్లీ వరకు అఖిల పక్ష బృందం కూడా వెళ్లింది. మీరు కూడా చెప్పారు. శాసనసభలో ఆ మేరకు మీరు తీర్మానం కూడా చేశారు. అదే విధంగా స్వామినాథన్ కమీషన్, జయతీ ఘోష్ కమీషన్ సిఫార్సులు అమలు చేయమని కోరాం. అయితే వాటిని అమలు చేయడంలో ఎవరు వైఫల్యం చెందారని ప్రశ్నిస్తున్నాను. కేంద్రంలో మీరే ఉన్నారు, రాష్ట్రంలో మీరే ఉన్నారు, మీది రైతు సంక్షేమ ప్రభుత్వం అని చెపుతున్నారు కాని వాస్తవానికి ఆ విధంగా పరిస్థితులు లేవు. ఇప్పుడైతే చెరుకు రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. పత్తి రైతులు అయితే, ఇటీవల నా నియోజకవర్గంలోని హుస్నాబాద్ మార్కెట్ యార్డుకు వెళ్లితే అక్కడ పెద్దఎత్తున ఆందోళన చేస్తున్నారు. అక్కడ రైతుల్ని దోపిడికి గురి చేస్తున్న పరిస్థితి ఉంది. ఆ విధంగా ఒక్క పత్తి మాత్రమే కాదు, చెరుకు, పసుపు , వేరుశనగ, వరి, మిర్చి విషయాల్లో మార్కెట్ దోపిడిని ప్రభుత్వం అరికట్టలేకపోతున్నది. మార్కెట్లో రైతాంగానికి సరైన పద్ధతిలో మద్ధతు ధరలు ఇప్పించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందింది. అదే విధంగా హార్టికల్చర్ రంగంలోని బత్తాయి, మామిడి పంటల విషయానికి వస్తే, ఇక రైతులు పూర్తిగా నిలువు దోపిడేకి గురవుతున్నారు. 15 నుండి 20 శాతం వాళ్లు కమీషన్ తీసుకునే పరిస్థితి ఉంది. వ్యవసాయ శాఖ మంత్రిగా మీరు ఎప్పుడైనా మార్కెట్లకు వెళ్లి పరిస్థితుల్ని స్వయంగా పరిశీలించారా? రైతుల దోపిడీ గురించి ఆలోచించారా? ఏదీ ఆలోచించకుండా, అనర్గళంగా నేను మాట్లాడగలను అని అనుకుంటే, అది రైతుల కడుపుల్ని నింపదు. రైతులకు కడుపు నిండా అన్నం పెడితే తప్పా, వాళ్ల అప్పులు తీరిస్తే తప్పా, వాళ్ల బాధలు తీరితే తప్పా , వాళ్ల బతుకుల్లో వెలుగు నింపితే తప్పా వేరే మార్గం లేదు. అధ్యక్షా, వ్యవసాయశాఖ మంత్రిగారు ప్రచార శాఖ మంత్రో ఏమో నాకు తెలియదు కాని ఈ రకంగా తప్పుదోవ పట్టించే పద్ధతుల్లో బ్రహ్మాండంగా రైతులు ఉన్నారని చెప్పడం భావ్యం కాదు. మీరు చెప్పండి ఎక్కడకు వెళ్లదామో ! అక్కడకు వెళ్లి చూసి వద్దాం. పూర్తిగా తప్పుదోవ పట్టించే పద్ధతిలో, అబద్ధాలతో రైతులకు బాగా మేలు చేస్తున్నాం అని ప్రచారం చేసుకునే పద్ధతుల్లో ఈ మంత్రిగారి మాటలు ఉన్నందుకు నిరశనగా, రైతులకు మద్ధతు ధరలు ప్రకటించడంలో వైఫల్యం చెందినందుకు నిరశనగా, రైతు వ్యతిరేక చర్యలకు నిరశనగా, సిపిఐ పార్టీ సభ నుండి వాకౌట్ చేస్తున్నది.

(సిపిఐ పార్టీకి చెందిన గౌ.సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

డా.కె. నగేష్ : అధ్యక్షా, మంత్రిగారి సమాధానం చాలా బాధగా ఉంది. వ్యవసాయోత్పత్తులకు నూటికి నూరు పాళ్లు గిట్టుబాటు ధర కల్పించి, న్యాయం చేస్తున్నామనే పద్ధతిలో మంత్రిగారి సమాధానం ఉంది. ఈ విషయంలో టి.ఆర్.ఎస్. పార్టీ తరఫున ఒక్కటే చెపుతున్నాం. స్వామినాథన్ కమీషన్ మరియు జయతీ ఘోష్ కమీషన్ సిఫార్సులను అమలు చేసినా, రైతుల ఋణాలు మాఫీ చేస్తామని చెప్పినా, రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తామన్నా, పంటలు కొని పెడతామని చెప్పినా, రైతులకు తమ పంటలకు సంబంధించి తామే ధరలు నిర్ణయించుకునే అధికారం ఇవ్వనంత కాలం ఏ ప్రభుత్వం వచ్చినా రైతుకు న్యాయం జరగదని చెప్పగలను. 50 ఏళ్ల స్వతంత్ర భారతదేశ చరిత్ర మనకు ఉంది. కాబట్టి దీంట్లో మేము కోరేదల్లా ఒక్కటే బోర్లు ద్వారా, భూగర్భ జలాల ద్వారా వ్యవసాయం చేసుకునే వారికి, కాలువల ద్వారా వ్యవసాయం చేసుకునే వారికే ఒకే రేటు ప్రకటించే పరిస్థితి ఇప్పటికీ దాపురిస్తున్నది. ఆరుతడి పంటలను ప్రోత్సహించాలని ప్రభుత్వం చెప్పుకుంటూ వస్తోంది. డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ గురించి మనం చెప్పుకునే పరిస్థితిలో ఉన్నాం. మిరప, మిర్చి, వేరు శనగ, పసుపు, చెరుకు, బత్తాయి వంటి ఆరుతండి పంటలకు సంబంధించి మరి ఎకరం పది వేలు, ఇరవై వేలు, ముప్పై వేల రూ.లు ఖర్చు అయ్యే పంటలున్నాయి, అయితే టన్నుకు వేయి, రెండు వేల రూ.లు కూడా రాని పరిస్థితి ఉంది. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం ఒక ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. స్వామినాథన్, జయతీ ఘోష్ కమీషన్ల రిపోర్టులు ప్రకారం, వ్యవసాయ ఖర్చులు పోగా, కనీసం 50 శాతం లాభం అయినా రైతులకు వచ్చే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే, ఈ సభ ద్వారా రైతుకు నూటికి నూరు పాళ్లు న్యాయం చేసిన వాళ్లమవుతాం. అదే విధంగా కాలువల ద్వారా పండే పంటలకు, బోర్లు, డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పండే పంటలకు వేర్వేరు రేట్లు వచ్చే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అయితే ఇటువంటి చర్యలను ప్రభుత్వం తీసుకోనందుకు టి.ఆర్. ఎస్. పార్టీ నిరశన వ్యక్తం చేస్తోంది.

శ్రీ గుమ్మడి నర్సయ్య : అధ్యక్షా, గౌ. మంత్రిగారు వ్యవసాయ గిట్టుబాటుధరలకు సంబంధించిన విషయంలో మేము పెట్టుబడులు తగ్గిస్తున్నాం, రైతులకు ఉచితంగా కరెంటు ఇస్తున్నాము, పంటలు బ్రహ్మాండంగా ఉన్నాయి, గిట్టుబాటు ధరలు కూడా బాగానే ఇస్తున్నామని చెప్పడం జరిగింది. నిజంగానే వర్షాలు బాగా కురిపించారు. అయితే వర్షాలు బాగా కురిపించినందు వల్ల పత్తి చెట్లు పెరగక, కాయలు పెరగక , దిగుబడి తగ్గి వారు పెట్టిన పెట్టుబడి రాక తిరిగి రైతులు ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం ఏర్పడింది. కొనుగోలు విషయానికి సంబంధించి వాస్తవానికి సి.సి.ఐ. కొనడం లేదు. ఖమ్మంలోనూ, ఇల్లెందులోనూ వారంలో శని, ఆదివారాలు విడిచి పెట్టి మిగతా రోజుల్లో కొనుగోలు చేయాలి. కాని గత పది, పదిహేను రోజుల నుండి సిసిఐ అధికారులు ఎవరూ రాలేదు, పత్తిని కొనుగోలు చేయలేదు. మార్కెట్లో పత్తిని దాచి రైతులు ఎదురుచూస్తున్నారు. మరో పక్క వర్షం వస్తుందేమో అని రైతులు ఆందోళనతో ఉన్నారు. ప్రభుత్వం పత్తికి మూడు వేల రూ.లు, వరికి రూ. 930 ల మద్దతు ధర ఇస్తున్నట్లుగా ఇందాకే మంత్రిగారు ప్రకటించారు. బాగుంది. కాని వర్షానికి తడిసిన పత్తిని రూ. 200 నుండి 500 రూ.లకే కొంటున్నారు, వడ్లు అయితే రూ.600 నుండి 700 రూ.లకే కొంటున్నారు. రూ. 930 ఇవ్వడం లేదు మంచి ధాన్యానికి కూడా. మార్కెట్లో ఇటువంటి పరిస్థితులుంటే, ఇక్కడ మంత్రిగారు మాట్లాడుతూ రైతులంతా చాలా బ్రహ్మాండంగా ఉన్నారని చెపుతున్నారు. గవర్నమెంట్ ప్రకటించిన రేట్లు కూడా ఇవ్వడం లేదు. ఈ విధంగా పరిస్థితులుంటే, గిట్టుబాటు ధరలు కల్పించే విషయంలో ఏం చేస్తున్నారని అంటే, మేము ఉచితంగా కరెంట్ ఇస్తున్నాం, ఉచితంగా నీళ్లు ఇస్తున్నాం కాని రైతులు పెట్టుబడులు తగ్గించుకోవాలనే పద్ధతిలో చెపుతున్నారు. పెట్టుబడులు తగ్గించుకుందామంటే, మందు కట్టలు దొరకకుండా చేశారు. మందు కట్టల కోసం వెళ్లితే, రైతుల మీద లాఠీ ఛార్జీలు చేశారు, వాళ్ల మీద కేసులు పెట్టారు. రౌడీ షీటర్లు మాదిరిగా రైతుల మీద కేసులు పెట్టి పోలీసు స్టేషన్లో పెట్టారు. ఈ

పద్ధతుల్ని ఏమనాలి సార్? రైతుల్ని ఏ విధంగా ఆదుకోవాలి అనే విషయంలో ప్రభుత్వం కనీసం ఆలోచన చేయకపోవడాన్ని నిరశన వ్యక్తం చేస్తూ కూర్చొంటున్నాను.
ఉ.10.50

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, కిషన్ రెడ్డిగారు ప్రశ్న వేశారు కాబట్టి తను వాకౌట్ చేస్తే కాని ఈ ప్రశ్నకు ప్రాధాన్యత రాదని వాకౌట్ చేసారు. I can understand his sympathy. నేను ఆయన సెంటిమెంట్‌ను రెస్పెక్ట్ చేస్తున్నాను. పిల్లి కళ్లు మూసుకుని పాలు త్రాగితే ప్రపంచానికి కనపడదనా ? నేను అన్నానా, ఇప్పుడు పెరిగినవి అంతా బాగున్నాయి, ఇంక పెంచవలసిన అవసరం లేదని అన్నానా ? కనీస మద్దతు ధరను మేము బాగా పెంచగలిగాము, ఇంకా పెంచవలసిన అవసరం వుంది. కనీస మద్దతు ధరకు, గిట్టుబాటు ధరకు తేడా తెలుసుకుని వస్తే బాగుంటుంది. ఆ కనీస మద్దతు ధరను గతంలో కంటే బాగా పెంచిన మాట వాస్తవమా, కాదా ? పెంచాము, ఇంకా పెంచడానికి ప్రయత్నం చెస్తున్నాము. ఖర్చులు తగ్గిస్తూ వున్నాము.

ఈ రోజు వారు అంటున్నారు, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని. భారతీయ జనతాపార్టీ వారు అధికారంలో వుండగా అన్నారు, మేము ఢిల్లీ నుంచి పంపిన బియ్యం తిన్నది అరక్క రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈ రోజు మీరా రైతుల ఆత్మహత్యల గురించి మాట్లాడతారు ? మేము కమిట్ అయి వున్నాము. కనీస మద్దతు ధరను ఇంకా పెంచాలి. మేము దానికి కట్టుబడి వున్నాము. భవిష్యత్తులో ఇంకా పెంచే ప్రయత్నం చేస్తున్నాము.

భారతీయ జనతాపార్టీ ప్రభుత్వంలో వారు కేవలం రు.60 వరి ధాన్యం మీద పెంచితే మేము రు.350 పెంచాము. కాదనలేరు. కాటన్ కేవలం రు.1900 మాత్రమే వుంటే, దానిని రు.3000 లకు పెంచాము. దానిని కాదనలేరు. మెయిజ్ రు.525 వుంటే ఈ రోజు దానిని రు.840 చేసాము, కాదనలేరు. కాని ఇదంతా సరిపోతుందా అని అంటే నేను ఒక రైతుగా చెబుతాను, ఇంకా పెరగాలని. ప్రభుత్వం కూడా అదే పని చేస్తోంది.

కమ్యూనిస్టుల విషయానికి వస్తే, వారు నెక్స్ట్ అసెంబ్లీకి ఒక్కరు కూడా ఎంటర్ కాలేరు. I am telling on this day. ఒక్క సభ్యుడు కూడా అసెంబ్లీలోకి ఎంటర్ కాలేరు. వారు ఏమి మాట్లాడతారు ? వారు అధికారంలో వున్న వెస్ట్ బెంగాల్‌లోను, కేరళలోనూ కనీస మద్దతు ధర ఎంత వుండాలి, మీ ప్రభుత్వం నుంచి మీరు ఏమైనా చెప్పదలచుకున్నారా అని సిఎసిపి – ధరల నిర్ణాయక సంస్థ రాష్ట్ర ప్రభుత్వాలకు వ్రాస్తే, Is it not minimum responsibility of the State Government? కనీస మద్దతు ధర ఎంత వుండాలి అని కేంద్ర ప్రభుత్వానికి వ్రాయడం కూడా మీకు రాలేదు. ఈ కమ్యూనిస్టులు ఈ రోజు మాట్లాడతారు. ఈ రోజు ఆయన బత్తాయి, టొమాటో గురించి మాట్లాడుతున్నారు. బత్తాయి, టొమాటోలకు కనీస మద్దతు ధర వుందా ? ఇక్కడ నుంచి లైవ్ టెలికాస్ట్ వుంది, రైతులంతా వింటారని ఈ విధంగా మాట్లాడడం సరియైంది కాదు. ఈ రోజు we know our responsibility. వారి చేత చెప్పించుకోవలసిన అవసరం లేదు.

పాపం తెలుగుదేశం పార్టీ వారి పరిస్థితి చూస్తూ వుంటే జాలేస్తుంది. ఈ రోజు వారు రైతులకు చేరువ కావాలని, వారికి స్నేహితులు కావాలని ప్రయత్నం చేస్తున్నారు. నేను అడుగుతున్నాను. మీ 9 సంవత్సరాల కాలంలో కనీస మద్దతు ధరను పెంచాలని వ్రాసిన ఉత్తరం ఒకటి చూపించండి. ఈ రోజు వారు అంటున్నారు, కనీస మద్దతు ధర రు.1000 వుండాలని మేము ఆందోళన చేసాము, అందువల్లనే రు.930 అయిందని.

ఇంతకు ముందు వారు ఇంకొకటి అన్నారు, మేము ఆందోళన చేసాము కాబట్టే అప్పులు రద్దయ్యాయని. అంటే, మీరు చెప్పేది ఎట్లా వుందంటే, మీరు అధికారంలో వున్నపుడు మీరు ఏమీ చెయ్యలేరు. ప్రతిపక్షంలో వున్నపుడు చేయించుకునే శక్తి మీకు వుంది. అందువల్ల మీరు ప్రతిపక్షంలో వుండి బాగా చేయించగలుగుతారు. మీ పోరాటాలకు జడిసి మేము అప్పులు రద్దు చేస్తాము, ప్రోత్సాహకాలు ఇస్తాము, వడ్డీలు మాఫీ చేస్తాము, కనీస మద్దతు ధర కూడా మేము ఇస్తాము.

పైన దేవతలు తథాస్తు అంటారు. మీరు శాశ్వతంగానే ప్రతిపక్షంలో వుండాలి. ప్రతిపక్షంలో పోరాటాలు చేస్తేనే మేము చేయగలుగుతాము. మీరు అధికారంలో వుండగా చేయలేరు. మీరు ఈ విధంగా రైతులతో మార్కులు కొట్టెయ్యలేరు. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం రైతులకు అంకితమైన ప్రభుత్వం, రైతు ప్రభుత్వం . కనీసం వారికి సిగ్గుండాలి అధ్యక్షా.

( ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం )

వరి ధాన్యం కనీస మద్దతు ధర రు.520 వుంటే, వారి నాయకులు ముఖ్యమంత్రిగా వుండి కరీంనగర్‌కు పోతే, ఇదే రత్నాకర రావు గారు, జీవన్‌రెడ్డి గారూ ఎం.ఎల్.ఏలుగా వుండి, అయ్యా, కనీస మద్దతు ధర రు.520 వుంది, అది కూడా ఇవ్వడం లేదు, రు.400 కూడా రావడం లేదు, దానిని ప్రొటెక్ట్ చేయండని అంటే, ఇది మా బాధ్యత కాదు, కేంద్ర ప్రభుత్వం దగ్గరకు వెళ్లండని చెప్పిన పెద్ద మనిషి ఆయన. ఇందాక నరసయ్య గారు మాట్లాడారు. ఎక్కడైనా ఎవరికైనా రైతుకు కనీస మద్దతు ధర రాలేదని అంటే, it is our responsibility. తమరి ద్వారా రాష్ట్రంలోని ప్రతి రైతుకూ చెబుతున్నాను. కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు అమ్మవలసిన అవసరం లేదు. కనీస మద్దతు ధరను ఇంకా పెంచుతాము. సిసిఐ ద్వారా కాని, మార్క్‌ఫెడ్ ద్వారా కాని, లేకపోతే ఇందిరా క్రాంతి పథకం ద్వారా కాని రైతు పండించిన పంటలకు ప్రతి గ్రామునకు కనీస మద్దతు ధరను ప్రొటెక్ట్ చేయవలసిన బాధ్యత మాది. ఈ మాటను రైతాంగానికి మనవి చేస్తున్నాను.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి తిరిగి అంతరాయం )

MR SPEAKER: Question No. 9(9994) has been withdrawn at the request of the Member.

## ప్రభుత్వ భూముల అమ్మకం

ప్రశ్న నెం. 10(10030 )

సర్వశ్రీ నాగం జనార్ధన రెడ్డి(నాగర్ కర్నూల్), తలసాని శ్రీనివాస యాదవ్, పి.కేశవ్, కె.హరీశ్వర్ రెడ్డి, జి.సాయన్న, సిహెచ్.అయ్యన్నపాత్రుడు, జి.కిషన్‌రెడ్డి – గౌరవనీయులైన ఆర్థిక, శాసన సభా వ్యవహారాల శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

(అ) ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూములను విక్రయించి నిధులను మళ్లించడానికి గతంలో నిర్ణయించిందా ?

(ఆ) అయితే, విక్రయించడానికి అట్టి తగిన భూములను ప్రభుత్వం గుర్తించిందా ?

(ఇ) ఇప్పటివరకూ వివిధ సంస్థల ద్వారా విక్రయించిన భూములు లేదా ప్రభుత్వం నేరుగా విక్రయించిన భూముల విస్తీర్ణం ఎంత, ఇప్పటివరకు వసూలైన ఆదాయం ఎంత ?

(ఈ ) ఇంకా విక్రయించవలసిన భూమి విస్తీర్ణం ఎంత, అంచనా వేసిన ప్రణాళికలకు ఆశించిన ఆదాయం అంచనా ఎంత, వాటి వివరాలేమిటి ?

**ఆర్థిక, శాసన వ్యవహారాల శాఖా మంత్రి ( శ్రీ కె.రోశయ్య ):**

(అ) అవునండీ

(ఆ) అవునండి

(ఇ) విక్రయించడం కోసం 1187.86 ఎకరాల విస్తీర్ణం గల భూమిని ప్రతిపాదించడమయింది. ఇప్పటి వరకు రు.4802.77 కోట్ల మొత్తాన్ని వసూలు చేయడమయింది.

(ఈ ) 1664.53 ఎకరాల విస్తీర్ణం గల భూమిని విక్రయించవలసి వుంది. ప్రస్తుతం వున్న మార్కెటు పరిస్థితులను బట్టి ఆదాయాన్ని ఆశించడమవుతుంది.

శ్రీ టి. శ్రీనివాస యాదవ్ : అధ్యక్షా , మంత్రిగారు మొదటి ప్రశ్నకు ' అవునండీ ' అని సమాధానం చెప్పారు. నేను ఫైనాన్స్ మినిస్టర్ గారిని అడుగుతున్నాను. మీరు ఎన్నికల మానిఫెస్టోలో భూములు అమ్మి ప్రభుత్వాన్ని రన్ చేస్తారని ఎక్కడైనా చెప్పారా అనేది నా మొదటి ప్రశ్న. రెండో ప్రశ్నకు ' అవునండీ ' అని సమాధానం చెప్పారు. మూడో ప్రశ్నకు సమాధానంగా ' విక్రయించడం కోసం 1187.86 ఎకరాల విస్తీర్ణం గల భూమిని ప్రతిపాదించడమైంది ' అన్నారు. ఇందులో మీరు చెప్పిన రు.4802.77 కోట్ల మొత్తం సంవత్సరానికా, లేక మొత్తం వచ్చిందా అనేది చెప్పాలి. ఇక నాలుగో ప్రశ్నకు సమాధానంగా, 1664.3 ఎకరాల విస్తీర్ణం గల భూమిని విక్రయించవలసి వుందని మంత్రిగారు చెబుతున్నారు.

నాకు బయట తెలిసిన సమాచారం ప్రకారం అడుగుతున్నాను. ఈ 1664.53 ఎకరాలలో సెక్రటేరియట్ వుందా, అసెంబ్లీ వుందా ? ఛార్మినార్ వుందా ? గోల్కొండ వుందా, జూబ్లీ హాలు వుందా, హుస్సేన్‌సాగర్ వుందా అని అడుగుతున్నాను, మంత్రిగారు వాటికి స్ట్రెయిట్‌గా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

ఉ.11.00

రెండవది, ఈ రాష్ట్రంలో అన్యాక్రాంతమయిన భూములను అమ్మాలనే ఉద్దేశ్యం ఉందా? లేకుంటే, ప్రైమ్ భూములను ఎక్కడ పడితే అక్కడ అమ్మాలని ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదా? చివరకు ఒకవేళ ఈ అసెంబ్లీని అమ్మితే తరువాత సెషన్ ఎక్కడ పెడతారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

డా. కె.రోశయ్య: శ్రీనివాసయాదవ్‌గారు దీక్షలో ఉన్నారు. వారికి నమస్కరిస్తూ, సమాధానం చెబుతున్నాను. వారు ఆశిస్తున్న రీతిలో ఇవన్నీ అమ్మడానికి ప్రభుత్వం తయారుగా లేదు. వారు చెబుతున్నారు. నాలుగు నెలలు ఆగండి, వస్తామన్నారు వారు. వారు వచ్చిన తరువాత అమ్మమనండి. 1995లో ఈ రాష్ట్రంలో అధికారంలో ఉన్నది ఎవరు? జి.ఓ.యం.యస్.నెం: 234 ద్వారా తీసుకొన్న నిర్ణయంలో మొత్తం రెండు పేజీలు ఉంది. అంతా చదవను. ఒక్క పేరా మాత్రమే చదువుతాను. G.O. Ms. No. 234, contents of para reads “To start with on ballet basis, auctioning the Government lands shall be limited to suitable Government lands in Hyderabad and

Rangareddy District only. అంతే కాదు. రాజేందర్‌గారూ కూడా వినాలని కోరుతున్నాను. అసలు మరొక ఉత్తర్వులో ఉట్టి ల్యాండ్ అనేది జి.ఓ.ఎం.ఎస్. నెం: 293, తేది.31.5.2002లో బిల్డింగ్స్‌అని వారు అడిగారు. G.O. Ms. No. 293 dated 31.05.2002 reads "The Chief Commissioner of Land Acquisition, Andhra Pradesh will be regularly monitoring the progress of auction, lands, buildings." ఈ ఉత్తర్వు ఎవరు ఇచ్చారు. బిల్డింగ్స్ కూడా అమ్మమని ఎవరు చెప్పారు? వారు అమ్మమని ఆ రోజు చాలా విజ్ఞతతో చెప్పినా మేము ఒక్క బిల్డింగ్ కూడా అమ్మలేదు. వారు ఇచ్చిన ఉత్తర్వులో రెండు పేజీలు కాదు, నాలుగు పేజీలు ఉంది. ఎలా అమ్మాలనేది చెప్పారు.

( తెలుగు దేశం పార్టీ నుండి గౌ.వ సభ్యులు శ్రీ కె. అచ్చంనాయుడు అది కాదు, దీని గురించి చెప్పండి, దీనికి సమాధానం చెప్పండిఅని అనసాగారు )

ఇన్ని రోజులు కూర్చున్నా కనీస మర్యాదలు తెలియకుండా ఎలా ఎర్రన్నాయుడుగారు సారీ, అచ్చన్నాయుడుగారు. మీ అన్నగారి పేరు చెడగొడుతున్నావయ్యా.

(గా.వ సభ్యులు శ్రీ కె. అచ్చన్నాయుడు నుండి తీవ్ర అభ్యంతరాలు )

నా కంటేనా. కొంచెం సిగ్గు, లజ్జ, అభిమానం ఉండాలి. నీకు ఏమి సంబంధం, వారు అడిగారు. నువ్వు ఎవరివి అసలు, నువ్వు అరవటం ఏమిటి?

(గౌ.వ తెలుగు దేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి కొందరు ' మీకు ఉండాలి, మీకు ఉండాలి'అని మాట్లాడసాగారు )

మిస్టర్ స్పీకర్: కంటిన్యుయస్ ఇంటరప్షన్ ఎందుకు? మంత్రిగారు...

( అంతరాయం )

డా. కె. రోశయ్య: శ్రీనివాస్ యాదవ్‌గారు అడిగారు. వారికి సమాధానం చెబుతున్నాను. నువ్వు మధ్యలో ఏమిటి? రన్నింగ్ కామెంటరీ ఏమిటి? అనుభవం అంటే మర్యాద నేర్చుకోవాలి. మీరు మాట్లాడేటప్పుడు నేను మాట్లాడానా? ఏమి నరేంద్రా, మీరు మాట్లాడేటప్పుడు నేను మాట్లాడానా? ఎందుకయ్యా? మాట్లాడడం మీ ఇష్టమేనా? పర్మిషన్ అక్కరలేదా?

( గౌ.వ తెలుగుదేశం పార్టీ నుండి తీవ్ర అభ్యంతరాలు )

మిస్టర్ స్పీకర్: అచ్చంనాయుడుగారు, నరేందర్ రెడ్డిగారు కూర్చోండి. నరేంద్రకుమార్ గారు మీరు ఒక్క నిమిషం కూర్చోండి . దయచేసి అందరూ కూర్చోండి.

( అంతరాయం )

మొదలు మీరు కూర్చోండి.

డా. కె. రోశయ్య: నాకు ప్రశ్న వేశారు. తమ అనుమతి ప్రకారంగా లిస్ట్‌లో వచ్చింది. నేను ఆ ప్రశ్నకు సమాధానం చెబుతున్నాను. నేను రాజకీయ ప్రసంగం చేయడం లేదు. నేను వేరే వారి పేరు కూడా ఎత్తలేదు. గౌ.న శ్రీనివాసయాదవ్‌గారు మామూలుగా స్వామి దీక్షలో ఉన్నారని, వారికి నమస్కారాలతో ప్రారంభించి నేను

సమాధానం చెబుతున్నాను. ఎందుకండీ, ఈ ఆగ్రహం? సత్యం చెబుతుంటే వినే ధైర్యం లేదా? అబద్దాలు చెబుతుంటే వినాలా? సత్యం చెబుతుంటే ఈ జీ.ఓలు వారు ఇచ్చినవి కాదా? ఈ రాష్ట్రంలో స్పిన్నింగ్ మిల్స్ అమ్మింది ఎవరు? ఈ రాష్ట్రంలో కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలను కారుచౌకగా,మీ ఆస్థులలాగా అమ్ముకున్నది ఎవరు చెప్పండి. జవాబు ఒక్కటి చెప్పమనండి.

( గౌ.వ తెలుగుదేశం పార్టీ నుండి తీవ్ర అభ్యంతరాలు )

సార్, తమరు నాకు అనుమతి ఇవ్వాలి. గోల చేసి సభా కార్యక్రమాలకు అడ్డు తగులుతున్న వారిని బయటకు పంపించి నేను సమాధానం చెప్పాలి. దానికి అనుమతి కోరుతున్నాను. తమరు రిజల్యూషన్ మూవ్ చేయమంటే నేను మూవ్ చేస్తాను.

( గౌ.వ తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ స్థానాలలో నిలబడి మైక్ ఇస్తారా, లేదంటే రోశయ్యగారు క్షమాపణ చెబుతారాఅని అనసాగారు )

మిస్టర్ స్పీకర్ః మొదట మీరు అందరూ కూర్చోండి. మొదలు సభ ఆర్డర్‌లోకిరానివ్వండి. తరువాత నేను మ్యాటర్ స్టైట్ చేస్తాను.

( అంతరాయం )

అచ్చన్నాయుడుగారూ మీరు కూర్చోండి.

( అంతరాయం )

మనం చివరి ప్రశ్నలో ఉన్నాము. శ్రీనివాస్‌యాదవ్‌గారు కొన్ని ప్రశ్నలు అడిగారు. దీనికి మంత్రిగారు సమాధానం చెబుతున్నారు. .....

( అంతరాయం )

శ్రీ ఎం.ఏ. గఫూర్ మాటిమాటికీ బయటకు పంపిస్తామని బెదిరించడం ఏమిటి?

శ్రీ చాడా వెంకటరెడ్డిః ఈ పరిస్థితికి కారణం?

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః శ్రీనివాస్‌యాదవ్‌గారు కొన్ని ప్రశ్నలు అడిగారు. దానికి మంత్రిగారు రిప్లై ఇస్తున్నారు....

( గౌ.వ తెలుగుదేశం పార్టీ నుండి తీవ్ర అభ్యంతరాలు )

మీ ఇంటరప్షన్స్ ఏమిటి? నేను మాట్లాడుతూ ఉంటే కంటిన్యుయస్ ఇంటరప్షన్స్ ఏమిటి? కంటిన్యుయస్ ఇంటరప్షన్స్ మంచిది కాదు. మంత్రిగారు చెప్పిన తరువాత మళ్లీ వీరికి అవకాశం వస్తుంది. వీరికి అవకాశం రాకుండా అభ్యంతరాలు ఉంటే చెప్పండి. మంత్రిగారి సమాధానంలో అభ్యంతరాలు ఉంటే తరువాత అడగండి. జవాబు చెప్పేటప్పుడు కంటిన్యూయస్ ఇంటరప్షన్ ఏమిటి? మీరు అడిగేటప్పుడు చెప్పండి. వారు జవాబు చెప్పేటప్పుడు అడగడం బాగుండదు. ఎవరికయినా ఇంటరప్షన్ అవుతుంది.

( అంతరాయం )

మీరు మాట్లాడే సమయంలో ఇంటరప్షన్ ఉంటే ఇరిటేషన్ అవుతుంది. అది మంచిది కాదు. రిప్లై పూర్తి కానివ్వండి. మళ్లీ వారు మాట్లాడతారు.

( గౌ.వ తెలుగుదేశం పార్టీ నుండి తీవ్ర అభ్యంతరాలు )

డా. కె. రోశయ్యః తమ ద్వారా గఫూర్‌గారికి ఒక్కటే చెప్పదలచాను. గఫూర్‌గారు నాకు సలహా చెబుతూ ఉంటే, ఇదేనా మాటిమాటికీ ఇంటరప్షన్. ఇదేనా సభలో మాట్లాడే తీరు. సభ నడిచే తీరు ఇదా? రిజొల్యూషన్ ద్వారా బయటకు పంపించడం అనేది సంతోషం అనుకోబాకండి. గతి లేక సభను నడపలేని ఉద్ధేశ్యంతో తప్ప మరొక ఉద్ధేశ్యం కాదు. గఫూర్‌గారి ప్రక్కనే వారు కూర్చున్నారు. వీరు వారికి సలహా చెప్పాలి, ఏంటండీ?

మిస్టర్ స్పీకర్ః జవాబు పూర్తి కానివ్వండి. వారు జవాబు చెప్పిన తరువాత అడుగుతారు. వీరు మాట్లాడతారు.

( గౌ.వ తెలుగుదేశం పార్టీ నుండి కొందరు సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి క్షమాపణ చెప్పాలి, చెప్పాలిఅని అనసాగారు )

ఏమిటి క్షమాపణ? ఈ విధంగా ఇంటరప్షన్స్ ఏమిటి? ఇవన్నీ ఏమిటి? నోటీస్ చేయలేదా? కంటిన్యూయస్ ఇంటరప్షన్స్ ఏమటి? వారు కొన్ని ప్రశ్నలు అడిగారు. దానికి మంత్రిగారు సమాధానం చెబుతున్నారు. వారికి ఏదయినా అబ్జక్షన్ ఉంటే తరువాత వారు అడుగుతారు.ప్రశ్న అడిగేటప్పుడు ఫలానా బిల్డింగ్ అమ్మారాఅని అడిగారు, వారు దానికి సమాధానం చెబుతున్నారు.

( అంతరాయం )

ఇది మంచిది కాదు. మంత్రిగారిని సమాధానం చెప్పనివ్వండి. ఆ తరువాత వారు అడుగుతారు. మీరు అందరూ కూర్చోండి. : When you demand an apology, continuous interruptions are not good. He will complete the reply now. …..After the reply, you can talk….What is this? …Let him complete….What is happening here?….We will notice, but ignore it…He sticked on to it…..that is not good. Please sit down….. మీరు కూర్చోండి. మంత్రిగారూ మాట్లాడండి.

**ఉ.11.10**

(INTERRUPTIONS)

MR. SPEAKER: When you demand a policy you should also understand what you have done. Now, the reply will come from the Government side. Please sit down.

శ్రీ వి. నరేందర్‌రెడ్డిః మీరు ఒక రూలింగ్ ఇవ్వండిసార్.......

MR. SPEAKER: Do you want a ruling? Then I will get the entire proceedings and I will show it to you. నేను మిమ్మల్నీ,వాళ్లను, అందరు ఫ్లోర్ లీడర్లని కూర్చోబెట్టి ఏం జరిగిందో తెలుసుకున్న తరువాత తగిన యాక్షన్ తీసుకుంటాను. ఇప్పుడు దయచేసి కూర్చోండి.

శ్రీకె.రోశయ్యః సార్, నేను వారడిగిన మాటకు తప్ప ఒక్క మాట కూడా పొల్లుపోయి ఒక పార్టీనుద్దేశించి అనలేదు. ఆనాడు ప్రభుత్వంలో వున్నది వారే ఆ జీఒలు ఇచ్చిన విషయాన్ని చెప్పాను.

(తెలుగుదేశం పక్షం వైపు నుంచి అంతరాయం )

శ్రీ కె.రోశయ్యః అచ్చన్నాయుడు గారిని అచ్చన్నాయడు అనక ఏమంటారు? వేరే పేరుతో పిలవాలా? వారి నామధేయం అది కాక ఇంకా వేరే పేరుతో పిలుస్తారేమో నాకు తెలియదు. మీకు తెలిస్తే చెప్పండి.

(తెలుగుదేశం పక్షం వైపు నుంచి అంతరాయం )

సార్ గౌరవనీయులైన శ్రీనివాస్ యాదవ్ గారు ప్రశ్నలు వేశారు. వాటికి సమాధానం పూర్తి కాలేదు. అసెంబ్లీ బిల్డింగ్ అమ్ముతారా అన్నారు. సెక్రటేరియట్ అమ్ముతారా అన్నారు. అట్లాగే హుస్సేన్‌సాగర్ కూడా అమ్ముతారా అన్నారు. ఎవరైనా ప్రాణాలు తీసుకోవాలని దూకడానికి కష్టం కనుక వాటి జోలికి వెళ్లటంలా అన్నాను. సార్, సత్యాన్ని వింటానికి వారు తయారుగా లేరు. వాళ్లు ఊహించింది వేరే. జరుగుతున్న కార్యక్రమం వేరే. సత్యాన్ని వినటానికి సిద్ధంగా లేక, కార్యక్రమాలు జరగకుండా అర్థాంతరంగా, అడ్డగోలుగా మాట్లాడుతూ వుంటే సభను నడపాలా అక్కర్లేదా? సభను సక్రమంగా నడపడానికి మీకు సహకరించవలసిన నేను సభను సక్రమంగా నడపండని కోరుతూ వాళ్లు అక్కడ నుండి కదలకుండా కేకలు వేస్తూ వుంటే, నాకు సమాధానం చెప్పనివ్వకుండా, మీరిచ్చిన ఆదేశాలు కూడా లెక్క చేయకుండా వుంటే సభాపతికి సహకరించి సభను ఆర్డర్‌లోకి తీసుకురావడానికి రిజల్యూషన్ పెట్టాలా అని అడగటం తప్పు అని ఏ చట్టం చెబుతుంది? నేను అదే చేశాను. నేను ఒకటే మనవి చేస్తున్నాను. అచ్చన్నాయుడు గారు, నరేంద్ర గారు ఇందాక చాలాసార్లు మాట్లాడారు. వాళ్లు మాడ్లాడుతున్నప్పుడు నేను అడ్డుకున్నానా? శ్రీనివాస్ యాదవ్ గారు అడిగిన ప్రశ్నలను నేను విని నేను సమాధానం చెబుతున్నాను. వాస్తవాలు బైటికి వస్తుంటే తట్టు కోలేకపోతున్నారు. మీ మనసు కకావికలమైపోతున్నది. చాలా బాధతో, ఆవేదనతో వున్నారు. అయ్యో మనం ప్రశ్న వేసింది ఒకటి ఆ ప్రశ్నకు సమాధానం వల్ల మనకే ఎదురుదెబ్బ తగులుతుందన్న భయం తప్ప మరొకటి కాదు. ప్రభుత్వకార్యక్రమాలు నడపటానికి 1995లో కానివ్వండి, 2002లో కానివ్వండి జిఒలు ఇవ్వబడ్డాయి. వాటిని అలాగే కొనసాగిస్తున్నాము. అందువల్ల మేం కొత్తగా చేసింది కాదు. ఈ డబ్బును సవ్యంగా ఖర్చు పెట్టటానికి పబ్లిక్ ఆక్షన్‌ద్వారా వేలం వేయటానికి ప్రయత్నం చేస్తున్నాము తప్ప వేరే కాదు. ఈ భూముల విక్రయం ద్వారా ఆదాయం రావాలని గత సంవత్సర బడ్జెట్‌లో కాని మరియు ఈ సంవత్సరం బడ్జెట్‌లో కాని పెట్టి శాసనసభ ముందుంచి ప్రజల మీదపన్నులు వేయకుండా వారి మీద భారం పడకూడదని చేశాము. ఆ భూములను కాపాడడం కష్టమని 1995లో జారీచేసిన జిఒలో వుంది. దురాక్రమణల నుంచి కాపాడలేమని చాలా క్లియర్‌గా ఆ జిఒలో వుంది. మీరు చేసిందే మేము చేస్తున్నాము. మీరు మంచి చేస్తే ఆ మంచిని మేము కొనసాగిస్తున్నాము. ఒకవేళ మీరు చెడు నిర్ణయం చేస్తే దానిని మార్చుకోవలసివస్తుంది. ఇది మీరు మంచి నిర్ణయం అనుకున్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమౌతున్నాయని ఆవేదన పడ్డారు. నిజమే. భూములు వృథాగా పడివుండడం కన్నా, అన్యాక్రాంతమయ్యేకన్నా వాటిని విక్రయించాలనుకున్నాము. వాటిని కారుచౌకగా గాక పబ్లిక్ ఆక్షన్ ద్వారా విక్రయించమని చెప్పామే తప్ప ఏ ఒక్క ఎకరం కూడా ఎవరికో పాతిక వేలకో 50 వేలకో ఇవ్వలేదే? సభ సజావుగా నడపడానికి మీకు ప్రశ్నలు వేసే హక్కుంది. మాకు సమాధానం చెప్పే బాధ్యత వుంది. మీరు ప్రశ్నలు వేస్తున్నప్పుడు దానికి నేను సమాధానం చెప్పాలా అక్కర్లేదా? వారు సెక్రటేరియట్ అమ్ముతారా అంటే అమ్మము అని చెప్పాను. శాసనసభను అమ్ముతారా అంటే మాకు ఆ ఆలోచన లేదని చెప్పాలా అక్కర్లేదా? హుస్సేన్‌సాగర్‌ను అమ్ముతారా అంటే ఆత్మహత్యలు చేసుకోవాలనుకునే వారికి అది వుండాలి కదా అన్నాను. దీనిలో తప్పేముందో నాకు అర్థం కావటం లేదు. నేను సభా మర్యాదలకు ఎక్కడ భంగం కలిగించానో నాకు అర్థం కావటం లేదు. సభా మర్యాదలకు భంగం కలిగించే పనులు నేర్చుకోవటం ఈ వయసులో నా వల్ల కాదయ్యా. ఎదుటివారిని అత్యంత గౌరవప్రదంగా చూస్తున్నాను. ఒకరిద్దరు రోశయ్యా, రోశయ్యా అన్నారు. నరేంద్ర కుమార్ అంటే యువకుడు. చిన్నవాడు. పైగా మా జిల్లాకు చెందిన వాడు. వారి

తండ్రి గారితో నాకు బాగా స్నేహం. కాబట్టి నరేంద్రా అనిచనువుగా పిలుస్తాను. అదే వేరే వాళ్లయితే నరేంద్ర గారు అని పిలిచేవాణ్ణి. శ్రీనివాస్ యాదవ్‌ను శ్రీనివాస యాదవ్ గారు అని గౌరవప్రదంగానే పిలిచాను. ఇక అచ్చన్నాయుడు గారిది కూడా నాకు బాగా సన్నిహితమైన కుటుంబం. కాకపోతే దురదృష్టవశాత్తూ రన్నింగ్ కామెంట్రీ చేయటం ఆయన అలవాటు. సభలో అలా రన్నింగ్ కామెంట్రీ చేయటం మంచిది కాదు. ఆయన ఇంకా పైకి రావాలని కోరుతున్నా. మంచి పార్లమెంటేరియన్ కావాలని కోరుతున్నాను.

(తెలుగుదేశం పక్షం వైపు నుంచి అంతరాయం )

శ్రీ కె.కళా వెంకట్రావ్: సార్, రోశయ్య గారు పెద్దలు, చాలా అనుభవమున్న వారు. నేను సీనియర్ శాసనసభ్యుడినైనప్పటికీ వారిని చూసింది ఈ సభలోనే. వారు ఎప్పుడు కూడా బ్యాలన్స్ కోల్పోయే పరిస్థితి లేదు. కాని గత ఆరు మాసాల నుంచి బైట కాని, లోపల కాని అప్పుడప్పుడు ఎందుకో కొద్దిగా కోపానికొస్తున్నారు. దీనికి కారణమేమిటో తెలియదు. మంత్రులు మాట్లాడుతున్నప్పుడ సభ్యులు ఇంటర్‌ఫియర్ అవటంలో తప్పేమిటి? పోనీ అతనేమైనా ఫిల్తీ లాంగ్వేజ్ మాట్లాడారా? లేదే? కాని మంత్రి గారు ఉచ్చరించదగని మూడు మాటలు మాట్లాడారు. వారికున్న సీనియారిటీని బట్టి, వారికున్నవయసును బట్టి, వారికున్న బాధ్యతను బట్టి అటువైపు నుంచి మాట్లాడినా, ఇటువైపు నుంచి మాట్లాడినా తప్పే. ఎవరూ మాట్లాడకూడదు. కాబట్టి వారు విత్ డ్రా చేసుకుంటారా లేక తమరు ఎక్స్‌పంజ్ చేసి సభ్యుడేం మాట్లాడాడో ఆయన వివరణ ఇచ్చుకోవటానికి, ఇంతమందిలో ఆ మాటలు పడినందుకు ఆసభ్యునికి కూడా మాట్లాడడానికి అవకాశమివ్వాలని మీ ద్వారా నేను కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, ప్రతి మనిషికి, వారు చెప్పినట్లు సహనానికి హద్దుంటుంది. నాబాధ ఏమంటే సార్ ఇప్పుడు 11 గంటలు దాటిపోయింది. 8.30 నుంచి 9.30కి క్వశ్చనవర్ అయిపోవాలి. అనేకసార్లు ప్రయత్నం చేసినాకూడా అవటం లేదు. ఇవ్వాళ లాస్ట్ డే చాలా సమస్యలు చర్చించాల్సిన అవసరమున్నది. ఇది లాస్ట్ క్వశ్చన్. తమరు గతంలో నాకు సంబంధించిన చివరి ప్రశ్నకు ఒకటే ఉప ప్రశ్నకు అనుమతించారు. ఇది కూడా అట్లాగే అనుమతిస్తారనుకున్నాను. మీరు రెండు, మూడు ఉప ప్రశ్నలకు అనుమతించినా నాకు అభ్యంతరం లేదు. కాని అచ్చన్నాయుడు గారు ప్రశ్నలు అడగకుండా రన్నింగ్ కామెంట్రీచేయటం సమ్‌హౌ నేను జీర్ణించుకోలేని ఒక గుణం. ఈ రన్నింగ్ కామెంట్రీ అనేది ఏదో ఒక రోజు ఏదో కొద్ది సేపయితే ఫరవా లేదు. కాని నేను బాధతో రోజూ చెబుతున్నాను. ఇవ్వాళ కూడా నాయుడు గారిని రిక్వెస్ట్ చేశాను. మీరు రన్నింగ్‌కామెంట్రీ ఆపమన్నాను. కాదని చేస్తూనే వున్నారు. అప్పుడు పరుషమైన మాటలు వాడాను. సిగ్గు, లజ్జ లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నాను. అవి సభలో వాడకూడదు. ఎవాయిడ్ చేయాలి. కాని కొన్ని పరిస్థితులు చూస్తే ..... నేను కూడా బైటికెళ్లి లెజిస్లేటర్‌ని అని చెప్పటానికి కొంచెం తల దించుకోవలసి వస్తోంది. దురదృష్టవశాత్తూ ఒక స్నేహితుడు ఒక సినిమా ప్రివ్యూకు పిలిస్తే వెళ్లాను. మామూలుగా నేను హాలుకెళ్లి సినిమా చూసి 20 ఏళ్లవుతుందనుకుంటాను.

ఉ. 11.20

ఏదో ప్రివ్యూ వుంటే వెళ్లాను, వెనక లేడీస్ కూర్చొని వున్నారు. ఒకామె అంది – ఈయన రోశయ్యగారు కదా అని. అవును, శాసనసభలో చూడలేదా, దిక్కుమాలిన శాసనసభ్యులలో ఈయనొకడు అని ప్రక్కన వున్న మరొకామె అంది. ఇది ఎవరికి గౌరవం? ఎవరికి గౌరవం?

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

శ్రీ కె. రోశయ్య : సార్, అదీ వాళ్లు నేర్చుకుంది. ఈ పద్ధతి వద్దంటున్నాను. కూర్చొని కాకమ్మ కబుర్లు చెప్పడం, కూర్చొని చెయ్యి నోటికి అడ్డం పెట్టుకుని కూతలు కూయడం .....

శ్రీ కడియం శ్రీహరి : రోశయ్యగారూ, మీకు వద్దండీ అది.

శ్రీ కె. రోశయ్య : నేను అన్నాను.. నేను ఆవేదనలో తట్టుకోలేక మాట్లాడాను. సరైంది కాదు గానీ మాట్లాడాను. దాన్ని విత్‌డ్రా చేసుకోవడానికి నాకెటువంటి భేషజం లేదు. సభను సక్రమంగా నడుపుకోవడానికి , ప్రత్యేకంగా మీరు సహకరించమని కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాసయాదవ్ : సార్, గౌరవనీయులైన శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రిగారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ప్రధానంగా మావైపు నుంచి మాట్లాడితేనే మీకు వినిపిస్తుందా? లేక మీ వాళ్లు మాట్లాడినపుడు కూడా వినిపిస్తుందా? శాసనసభలో వుండే సభ్యులంటే అందరికీ గౌరవం వుండవలసిన అవసరం వున్నదా లేదా అన్నది మీరే చెప్పాలి. మావైపు నుంచి సమయం వృధా అయిందా లేక మీవైపు నుంచి అయిందా అన్నది మీరు చూసుకోవాలి. ఇక్కడ జరుగుతున్న అంశాలను ఎలక్ట్రానిక్ మీడియాలో, లైవ్ కాకపోయినా, న్యూస్‌లో చూస్తున్నాం . బాధ్యత గల హోంశాఖామంత్రిగారు నిన్న ఒక సభ్యుని ఉద్దేశించి ఏమన్నారనే విషయాన్ని ఒక పత్రికలో చూశాం . గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ఏవిధంగా ఒక సభ్యుని ఉద్దేశించి సంబోధించారో నేను ఇక్కడ చూడలేదు గానీ టి.వి. లో చూశాను. ఏయ్ కూర్చోవయ్యా, కూర్చో అని అనడం ..... మీరు ఏమి మాట్లాడుతారన్నది మీ ఇష్టానికి సంబంధించిన విషయం . But సభ్యులు అన్నపుడు కొద్దిగా గౌరవంగా మాట్లాడాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. మాకు మైకు ప్రాపర్‌గా రాదు, ఎప్పుడు పడితే అప్పుడు మైకు రాదు కాబట్టి మాకు ఆవేదన వుంటుంది. ఆ ఫ్రస్ట్రేషన్‌లో మేము అరుస్తుండవచ్చు, ఉద్రేకపడి వుండవచ్చు, కాదనడం లేదు. కానీ గౌరవ శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రిగారు బాధ్యత గల వ్యక్తి, వారంటే అందరికీ గౌరవం . కానీ ఈ మధ్య కాలంలో చూస్తున్నాం, నేను ఇప్పుడు ఆ విషయాల జోలికి వెళ్లదలుచుకోలేదు.

ఇక క్వశ్చన్ విషయానికి వస్తే, మాకు కొన్ని అనుమానాలున్నాయి. ఎందుకంటే ఏదైనా చేయగలిగే సత్తా కాంగ్రెస్ ప్రభుత్వానికి వుందనే ఉద్దేశ్యంతో కొన్ని క్వశ్చన్స్ అడిగాం . గత ప్రభుత్వంలో జారీ చేసిన జీఓ లు 234, 293 ల గురించి, ఆరోజు ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తులు, స్పిన్నింగు మిల్లులు, అదే విధంగా షుగర్ ఫ్యాక్టరీ ల గురించి మంత్రిగారు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రిగారిని ఒకటి రిక్వెస్ట్ చేస్తున్నాను. ఆరోజు హైదరాబాదు, రంగారెడ్డి జిల్లా, వైజాగ్‌లలో వున్న ఆస్తులకు సంబంధించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల రాష్ట్రంలో ఎంప్లాయిమెంటును జనరేట్ చేయడం జరిగింది. హైదరాబాదు సిటీ ఆస్తులు, రంగారెడ్డి జిల్లాలోని ఆస్తులను అమ్మి హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలలో అభివృద్ధి చేయడానికి ఆరోజు మా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. కానీ ఇక్కడ వున్న ఆస్తులు అమ్మి ఇడుపులపాయలో పెట్టడానికి కాదని మంత్రిగారికి సూటిగా చెప్పదలుచుకున్నాను. గౌరవ శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను, ఎందుకంటే – మీరు చెప్పిన ఆస్తులను అమ్మం, నాలుగు నెలల తర్వాత మీరు అధికారంలోకి వస్తే అమ్మండి – అని అన్నారు. మేము నాలుగు నెలల తర్వాత అధికారంలోకి వస్తున్న విషయాన్ని వారు గమనించారు కాబట్టి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈరోజు కోకాపేటలోని ప్రాపర్టీస్‌ను అమ్మేశారు. నార్సింగిలో ఎన్నో సంవత్సరాల నుంచి వ్యవసాయం చేసుకుంటున్న దళితుల భూములను

ఎకరానికి కేవలం రూ.  3.10 లక్షలను ఇచ్చి దౌర్జన్యంగా, బలవంతంగా లాగేసుకుని, తర్వాత అదే భూమిని ఎకరానికి రూ. 14కోట్ల చొప్పున ఈ ప్రభుత్వం అమ్మిన విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఒకవేళ ప్రభుత్వ ఆస్తులు అమ్మి ప్రభుత్వాన్ని రన్ చేస్తామంటే, మనం అవసరం లేదు.   ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారికిస్తే అతను అమ్మి డెవలప్ చేస్తాడు . ఈ విషయాన్ని గుర్తించుకోవలసిందిగా కోరుతున్నాను.  మనకున్న ఆస్తుల విలువ రియల్ ఎస్టేట్‌లో నాలిగింతలు, పదింతలు అయ్యే అవకాశం వుంది.  ఎక్కడ చూసినా దోపిడి జరుగుతోంది.  శంశాబాదులో  పెద్ద వాళ్ల భూములున్నాయని వాటిని వదలేసి కోకాపేటలో వున్న భూములను ఆక్షన్ వేస్తున్నారు.   హైదరాబాదు,రంగారెడ్డి జిల్లా ల ప్రజల అదృష్టం అనుకుంటా, ఎందుకంటే రియల్ ఎస్టేట్ మార్కెటు పడిపోయింది కాబట్టి ఆ ఆస్తులు మిగిలిపోయాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.  ప్రజల ఆస్తులు అమ్మడం సరైన పద్ధతి కాదు.    ప్రభుత్వానికి, ఫైనాన్స్ మినిస్టర్ గార్కి మనవి చేస్తున్నాను. ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తులు ఒకవేళ వున్నట్లయితే, రేపు పేదవాళ్లకు ఇళ్ల స్థలాలకు ఇవ్వడానికి,  ఇళ్లు కట్టించడానికి అవకాశం వుంటుంది.  దురాక్రమణ, అన్యాక్రాంతం అయిన భూములను అమ్మేయండి, మాకు అభ్యంతరం లేదు.   కానీ ఎక్కడ చూసినా ప్రైమ్ ల్యాండ్స్‌ను అమ్మేస్తున్నారు.   హౌసింగ్ బోర్డులో వున్న భూములను హౌసింగ్ బోర్డులో వున్న వారికి ఇవ్వకుండా అమ్మేస్తున్నారు.  అందరూ భయపడుతున్నారు సార్. మీ గాంధీ భవన్ ప్రక్కన భీంరావ్ వాడ వుంది.   కోర్టు డైరెక్షన్ ఇచ్చినప్పటికీ, ఆ స్థలాన్ని గాంధీ భవన్‌కు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు.  నేను కామెంట్ చేయడం లేదు గానీ, పేదవాళ్లు ఇబ్బంది పడుతున్నారనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.   నేనేమైనా తప్పు మాట్లాడితే దయచేసి క్షమించమని కోరుతున్నాను.

పదేపదే చెబుతున్నారు, మంత్రిగారు అది మంచి పద్ధతి కాదు,  ఏమన్నా అంటే నేను సస్పెండ్ చేసేస్తామంటున్నారు.  హైదరాబాదు సిటీ ప్రజలు  ఆందోళన చెందుతున్నారనే ఆవేదనతో నిన్నటి రోజున నేను హోం మినిస్టర్‌గారిని  ఉద్దేశించి ఆవిధంగా మాట్లాడిన మాట వాస్తవమే.   కానీ మీరు ప్రతిరోజు యాక్షన్ తీసుకుంటామంటున్నారు.  మీరు పదిసార్లు పంపినా  నేను లోపలికి వస్తాను.  ఎందుకంటే  నేను ప్రజల నుంచి వస్తాను కాబట్టి .   మీరన్న మాటలకు మావాళ్లు బాధ పడుతుంటే, ఇమ్మీడియేట్‌గా వారందరినీ బయటకు పంపిస్తానంటే ఏమిటి సార్ ఇది?  దయచేసి ఆలోచించండి,  ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తులను కాపాడమని కోరుతున్నాను.   అన్యాక్రాంతం, దురాక్రమణకు గురైన భూములను అమ్మితే ఫర్వాలేదు గానీ ప్రైమ్ ల్యాండ్స్‌ను అమ్ముతున్నారు.    మన రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటి వరకున్న ప్రభుత్వాలు ఈవిధంగా భూములు అమ్ముతూ పోయివుంటే ఈరోజు మనం ఇక్కడ వుండే వాళ్లమా?  ఈ విషయాన్ని గుర్తించాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య ః  సార్, శ్రీనివాస్ యాదవ్‌గారు చాలా చక్కగా మాట్లాడారు.  చాలా సంతోషం , వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.   మీరు మాట్లాడుతున్నది మేము వినాలి, తిరిగి నేను సమాధానం చెప్పేటపుడు ఏదైనా తప్పుంటే మీరు లేచి తప్పు మాట్లాడుతున్నారని చెప్పండి.  మిగిలిన వాళ్లకు కొంచెం సహనం, మిగతా వారికి కాస్త ఓపిక వుండాలి.   మీరు నాగురించి చెప్పారు, ఇటీవల కాలంలో కొంచెం ఉద్రేకపడుతున్నారని. నిజమే,   ఇక్కడ వున్న పరిస్థితులు, జరుగుతున్నటువంటి తీరు, మాట్లాడుతున్న మాటలను చూస్తుంటే ఆవేదన కలుగుతోంది, ఉద్రేకం కలుగుతోంది.

శ్రీ పి. కేశవ్ ః (మైకు లేదు) మీ వెనక వున్న మంత్రులు మాట్లాడితే మీకు వినబడదు గానీ, ఇక్కడ వున్న మేము మాట్లాడితే మాత్రం మీకు బాగా వినబడుతుంది, మీకు ఏ చెవి బాగా వినబడుతోందో అర్థం కావడం లేదు.

శ్రీ కె. రోశయ్య ః నిన్న చంద్రబాబు నాయుడుగారు కూడా అడిగారు, మీకు వినబడడం లేదా అని. నాకు అన్నీ సవ్యంగా వున్నాయి, నాకు ఏ రకమైన రోగం లేదని నిన్ననే చెప్పాను కదా, మళ్లీ అదెందుకు ఇప్పుడు రిపిటిషన్?

(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ పి. కేశవ్ నుంచి అంతరాయం )

కేశవ్ గారూ, You are a very very educated man, చాలా సివిలైజ్డ్ మేన్ అనుకున్నాను. కానీ ఈ మధ్య మీ పార్టీ క్రమశిక్షణలో ఏదో ఇరుక్కుపోయినట్లుగా వుంది .

ఉ.11.30

శ్రీనివాస్ యాదవ్‌గారు ఇది కామన్‌గా ప్రజా ప్రయోజనాల కోసం ఎక్కడైనా ఎంక్రోచ్‌మెంట్ అయితే చేయమన్నారు. ఇదెలా అమలైందంటే - The issue regarding protection of Government lands and their proper utilization శ్రీనివాస్ యాదవ్‌గారు మీరు కూడా వినండి.

The issue regarding protection of Government lands and their proper utilization has been engaging the attention of the Government for quite some time. Government land is getting encroached and unauthorized lay-outs have come up without proper civic amenities. Considering the importance attached for protection of valuable Government lands and prevention of encroachments, it is felt desirable that in areas where there is dire need for new housing colonies and other facilities, Government land which is not useful for any other public purpose and which is free from encroachment may be auctioned. ఆనాడు 1994లో ఎన్నికలు జరిగాయి. కాంగ్రెసు ప్రభుత్వం ఓడిపోయి తెలుగుదేశం ప్రభుత్వం వచ్చింది. స్వర్గీయ ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రిగా ప్రభుత్వం ఏర్పడింది. ఈ జిఒ నెం .234 తే.4.5.95 చాలా కాలంగా ప్రభుత్వ పరిశీలనలో ఉంది. వారు వచ్చిన తరువాత కాదు. అంతకుముందు నుండే పరిశీలనలో ఉంది. వీటిని ఎంక్రోచ్‌మెంట్ లేకుండా అమ్మాలని చెప్పారు. కరీంనగర్‌లో కలెక్టరేట్‌ను ఆక్షన్ వేశారు. దాని మీద హైకోర్టుకు వెళ్లారు.

The Hon'ble High Court of Andhra Pradesh in Writ Petition No. 7227 of 1999 filed by Mr. T. Jeevan Reddy of Karimnagar in its judgment second read above struck down the orders issued by the Government in GO so and so and date so and so and directed the State Government to amend the Andhra Pradesh Alienation of State Land and Revenue Rules, 1975 issued in GO No. so and so అంటే హైకోర్టు ఆనాడు అమ్మిన పద్ధతిని తప్పు పట్టింది . హైకోర్టు ఇచ్చిన తీర్పును దృష్టిలో పెట్టుకొని సవరించుకున్నారు. ఆనాడు ఆక్షన్ చేసిన పద్ధతి వేరు. 2007-08 బడ్జెట్‌లో శాసనసభ ముందు ఉంచి బడ్జెట్‌లో ఆదాయాన్ని ఎలా ఎస్టిమేట్ వేశామో, ల్యాండ్స్ అమ్మకం ద్వారా ప్రజల మీద పన్నుల భారం వేయకుండా, కొత్త పన్నులు వేయకుండా నిరర్థకంగా ఉన్న భూములను అన్యాక్రాంతం అవుతున్నాయని, వాటిని అమ్మి రు.6వేల కోట్లు బడ్జెట్‌లో చూపించాను. అనుకున్నంత రాలేదు కాని కొంత తగ్గింది. అలాగే ఈ సంవత్సరం రు.12వేల కోట్లు చూపించాము. అది సుమారు రు.2వేల కోట్లు కూడా రాలేదు. మార్కెట్‌లో కొంత స్లంప్ వచ్చింది. అందుకని ప్రభుత్వం తక్కువ

ధరకు అమ్మడానికి ఇష్టపడడం లేదు. శ్రీనివాస్ యాదవ్‌గారు అన్నట్టు హైదరాబాదులో ఉన్న స్థలాలన్నీ అమ్మి ఇడుపులపాయలో ఖర్చు పెట్టడానికి కాదు. ఎక్కడైనా మా యాక్షన్స్‌లో ఇడుపుల పాయలో పెట్టాలని కాని ఉందా? హైదరాబాదు, రంగారెడ్డిలో ఉన్న ఆస్తులు తప్ప మిగతావి ఎక్కడా అమ్మడానికి, పెట్టడానికి వీలు లేదని జిఒలో ఉంది. తెలంగాణావాదిగా, హైదరాబాద్ వాసిగా, ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులుగా దానిని మీరు ఆమోదిస్తారా? ఆ రోజున అది మీ నోటీసులో ఉంది ఎందుకు పట్టించుకోలేదో నాకు తెలియదు. గత చరిత్ర చెప్పి ఉద్రేకపరచడం ఎందుకని సాఫీగా పోతే వారు అనేకమైన ప్రశ్నలు వేశారు. మీరు ఈ భూములు ఎవరికో ఇచ్చారని, అమ్మారని అన్నారు. ఎపిఐఐసి కాని, ఎవరికైనా కాని ప్రతి ఎకరమూ పబ్లిక్ ఆక్షన్ పెట్టి అమ్మాము. వైజాగ్ లో ఉన్న భూములను పబ్లిక్ ఆక్షన్ ద్వారా అమ్మడానికి జిఒ జారీ చేశాము.

2003లో ఒక సంఘటన జరిగింది. ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబుగారు శాసనసభను రద్దు చేసి ఎన్నికలకు వెళదామని నిర్ణయం తీసుకున్నారు. వారికి రాజ్యాంగబద్ధంగా ప్రభుత్వంలో కొనసాగే హక్కు ఉంది. కాని వారు శాసనసభను రద్దు చేస్తామంటే మేము వారికి అడ్డు చెప్పలేదు. శాసనసభ రద్దు అయింది. ఆ సమయంలో ఉన్న ప్రభుత్వాన్ని కేర్ టేకర్ ప్రభుత్వం అంటాము. భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుండి ఏ రాష్ట్రంలో అయినా ఎప్పుడైనా అలాంటి పరిస్థితి వచ్చినప్పుడు కేర్ టేకర్ గవర్నమెంట్‌గా ఉండమని, ఫలానా వ్యక్తిని ముఖ్యమంత్రిగా ఎన్నుకునే వరకు చూస్తుండమని అంటారు. ఆ రోజులలో గచ్చిబౌలీలో 400 ఎకరాల భూమిని ఉదయం క్యాబినెట్ పెట్టి ఎకరం రు.50వేల చొప్పున, స్పోర్ట్స్‌మెన్‌ను తయారు చేయడానికి హైదరాబాదులో ఉన్న ఏడు స్టేడియమ్స్ నిర్వహణకు కావలసిన వాటిని ప్రభుత్వం ఫ్రీగా ఇవ్వాలి, లైటింగ్ ఛార్జ్ చేయకూడదు, పని చేసే వారికి జీతాలు ఇవ్వాలి కాబట్టి వాళ్లకు రు.2.5 కోట్లు సంవత్సరానికి ఇస్తామన్నాము. అక్కడున్న బిల్డింగ్ మీరు వాడుకోండి. మరొక 500 ఎకరాలు మామిళ్లపల్లిలో ఎకరం రు.25 వేల చొప్పున అమ్మితే అది కోర్టులో ఆగింది. దానిని మొన్న మీరు ఎందుకు రద్దు చేయకూడదని అన్నారు. రాజశేఖర్ రెడ్డిగారు ఉన్నా, ఎవరు గెలిస్తే వారే ముఖ్యమంత్రిగా ఉంటారు. కంటిన్యుయిటీ ఉంటుంది. ఐఎమ్‌జి భారత్‌తో లండన్ కోర్టుకు వెళ్లి తేల్చుకోవాలంటే ఎలక్టెడ్ గవర్నమెంట్ కాదు. డిజెలొ అయిన వారు కేర్ టేకర్‌గా ఉండి కొంచెం చూస్తుండమంటే రొటీన్‌గా వ్యవహరిస్తే ఎలా? ఇప్పటి ప్రభుత్వం నడక తీరు ట్రాన్స్‌పరెంట్‌గా అమ్ముతున్న అమ్మకాలను తప్పుపడుతున్నారు. సహేతుకంగా తప్పు పడితే ఫరవాలేదు. కొంతమంది మిత్రులు హైదరాబాద్, రంగారెడ్డిలో అమ్ముతున్నారని అంటున్నారు. ఆ జిఒలోనే హైదరాబాదు, రంగారెడ్డి అని ఉంది.
ఉ 11.40

( అంతరాయం )

సార్, ఇందాక మిత్రులు ఎవరో అన్నారు. కిషన్ రెడ్డి గారికి నేను పదే,పదే చెబుతున్నాను. మీరు మాట్లాడదల్చుకున్నప్పుడు పర్మిషన్ తీసుకొని మాట్లాడండి. ఏమిటండీ ఇది. మీరు ఇప్పుడు అన్నది అది కాదు. ఏమిటండీ ఇదీ? ఏంటిది? మీకు అధికారం .........

( అంతరాయం )

నువ్వు సింగిల్ సభ్యుడివి. సమయం మొత్తాన్ని నువ్వు తీసుకోడానికి నీకు అధికారం లేదు, ప్రపోర్షనేట్‌గా నువ్వు తీసుకోవాలి. నేను మంత్రిని. ప్రజల చేత ఎన్నికైనటువంటి ప్రభుత్వంలో శాసన సభ వ్యవహారాలు చూసే మంత్రిని.

( అంతరాయం )

సార్, వారిని కూడా కంట్రోల్ చెయ్యాలి. ఆయన కూర్చొని చాలా మర్యాదగా వుండవలసి వుంటుంది. వారు మాట్లాడుతూ వుంటే నేను కూర్చుంటాను. వారికి కూర్చునే ఓపిక లేదు. ఏమిటి సార్ ఇది? వారు ప్రశ్న వేశారు, ప్రశ్నకు సమాధానం చెప్పవలసిన బాధ్యత వుంది. సమయాన్ని జాగ్రత్తగా వాడుకోవలసిన సందర్భం వుంది. మీరు ఈ ప్రశ్నకు ఒక ఉప ప్రశ్న అన్నారు. ఒకటి కాదు, నాలుగు వేశారు. నాలుగింటికి సమాధానం చెప్పాను, ఏ ఒక్క దానికి కూడా పొరపాటు చేయలేదు, పారదర్శకంగా చేస్తున్నాము. పారదర్శకంగానే వుంటుంది ఈ ప్రభుత్వం అనే మాటను మనవి చేస్తున్నాను.

MR. SPEAKER : Yes, that is enough. ఇక సరిపోయింది.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు (అనుబంధము - 1)

Both the SNQs are deemed to have been answered.

MR. SPEAKER : Now Tea Break for then minutes.

(The House then adjourned at 11.42 AM for Tea)

("టీ" విరామానంతరం సభ మ. 12.08 నిముషములకు ప్రారంభమైనది)

(గౌరవసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ కడియం శ్రీహరి: " Hon'ble Speaker" అని మేమే అన్నాము సార్.

MR. SPEAKER: Thank you for welcoming me.

శ్రీ చాడా వెంకటరెడ్డి: సార్, జీరో అవర్ తీసుకోండి.

మిస్టర్ స్పీకర్: కొన్ని అనౌన్స్‌మెంట్ ఉన్నాయి. వాటి తరువాత జీరో అవర్‌ని తీసుకుందాము.

## ప్రకటనలు

### 1. ప్రశ్నల జాబితాలో చేరని ప్రశ్నలను సభాసమక్షము నందు ఉంచుట గురించి

(1) I am to announce to the House that as per the proviso to Rule 41 and also sub rule (7) of Rule 51 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, answers to **7** Starred Questions and **21** Un-starred Questions and **2** Short Notice Questions, which were not included in the lists till 05.12.2008 are placed on the Table of the House. They shall form part of the proceedings of the House.

### 2. శాసనసభ బిజినెస్ ప్రకారం అడ్మిట్ కాబడిన ఆయా డిపార్ట్‌మెంట్స్ నుండి జవాబురాని అంశములను గురించి

(2) I am to announce to the House that in respect of the Starred, Un-starred and Short Notice Questions and Notice under Rule 74 and 344, which were admitted and communicated to the Departments for which answers have not been received, the Ministers concerned are directed to furnish replies directly to the Members.

## సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు

MR. SPEAKER: All the papers listed in the agenda are deemed to have been laid on the Table of the House.

1. A copy in each of the Annual Report and Memorandum of the Andhra Pradesh Public service Commission for the year 2005-06, as required under Clause (2) of Article 323 of the Constitution of India.

2. A copy of the Report of the Comptroller and Auditor General of India (Civil) for the year ended 31st March, 2008, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

3. A copy of the Report of the Comptroller and Auditor General of India (Finance & Appropriation Accounts) for the year ended 31st March, 2008, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

4. A copy of the Report of the Comptroller and Auditor General of India (Commercial) for the year ended 31st March, 2008, as required under Section 19 (A) of Comptroller and Auditor General's (DPC Act), 1971 and Constitution of India.
5. A copy in each of the Consolidate Audit and Review Report on the Accounts of Zilla Parishads/ Mandal Parishads for the years 1998-99 to 2004-05, as required under Article 11 (2) of the Andhra Pradesh Audit Act, 1989.

6. A copy of the statement on Quarterly Review of the trends in receipts and expenditure in relation to the budget at the end of the first quarter of the financial year 2008-09, as required under Section 11 (1) of the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management Act, 2005.

7. A copy in each of the 26th and 27th Annual Reports & Accounts for the years 1998-99 and 1999-2000 of the Leather Industries Development Corporation of Andhra Pradesh Limited, as required under Section 619-A (3) of the Companies Act, 1956, along with reasons for delay.

8. A copy of the Justice P. Ramakrishna Raju, Commission of Inquiry Report on the allegations leveled against certain sale transactions made in respect to lands in Survey Nos. 613 (new 119), 664 and 721 of Nadergul Village, Saroornagar Mandal, Rangareddy District along with Memorandum of the action taken Report on the recommendations of Commission of Inquiry, as required under Section 3 of the Commission of Inquiry Act, 1952 and

9. A copy of the 87th Annual Report & Accounts of the Singareni Collieries Company Limited for the year 2007-08, as required under Section 6719-A of the Companies Act, 1956.

## జీరో అవర్

శ్రీ కె. ప్రతాప్‌రెడ్డి: అధ్యక్షా, మా వరంగల్ జిల్లాలోని జనగాం పట్టణంలో 1975 వ సంవత్సరంలో పది మండలాలకు సంబంధించి గ్రామీణ ప్రాంత పేద విద్యార్థుల కోసం ఒక ప్రైవేట్ సంస్థ డిగ్రీకళాశాలను స్థాపించారు. ఆ కాలేజీని మొదట బి.ఏ, బి.కాం కోర్సులతో ప్రారంభించారు. 1981 వ సంవత్సరంలో గ్రాంట్

ఇన్ ఎయిడ్‌ను అమలుచేశారు. 1984 సంవత్సరంలో బి.ఎస్.సి (ఎం.పి.సి), (బి.జెడ్.సి) కోర్సులను కూడా ప్రవేశపెట్టారు. విద్యార్థుల డిమాండ్ ప్రకారం అక్కడ జాబ్ ఓరియెంటెడ్ కోర్సులు అవసరమైన దృష్ట్యా బి.కాం (కంప్యూటర్స్) , బి.ఎస్.సి (కంప్యూటర్స్) కోర్సులను కూడా ప్రారంభించారు. అందుకు కావలసిన స్టాఫ్‌ను కూడా మేనేజ్‌మెంట్ భర్తీ చేసింది. మేనేజ్‌మెంట్ కమిటీ రిక్వెస్ట్ ప్రకారం, ప్రభుత్వం, 05.07.2003న ఈ కాలేజ్‌ని టేకోవర్ చేసింది. గవర్నమెంట్ కాలేజీని టేకోవర్ చేసిన తరువాత ఎయిడెడ్ స్టాఫ్‌ని మాత్రమే రెగ్యులరైజ్ చేశారు.

మ.12.10

ఎయిడెడ్ సిబ్బందిని మాత్రమే ప్రభుత్వ సిబ్బందిగా ట్రీట్ చేశారు. 5.7.2003 నాటికి దాదాపు ముగ్గురు ఫుల్ టైం టీచర్లు, పన్నెండు మంది పార్ట్‌టైం టీచర్లు, ఆరుగురు నాన్‌టీచింగ్ స్టాఫ్ పనిచేస్తున్నా వీరిలో ఎవరినీ కూడా ప్రభుత్వ సర్వీసులో విలీనం కానీ, రెగ్యులరైజ్ కానీ చేయలేదు. 2003నుంచి తమను రెగ్యులరైజ్ చేయమని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కానీ ఇంతవరకు ఎలాంటి ఉత్తర్వులు రాలేదు. గత నవంబర్ నెలలో వారంతా నిరాహార దీక్ష కూడా చేశారు. ప్రభుత్వ కళాశాలల లెక్చరర్లు, సిబ్బంది, అన్ని పార్టీలవారు వారికి మద్దతు తెలియజేశారు. అయినప్పటికీ ఇంతవరకు ప్రభుత్వంనుంచి ఎలాంటి ఉత్తర్వులు రాలేదు. వెంటనే ఏ.వి.వి. డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న నాన్ గవర్నమెంట్ స్టాఫ్‌ను అనగా పార్ట్‌టైం, ఫుల్‌టైం లెక్చరర్లతోబాటు నాన్ టీచింగ్ స్టాఫ్‌ను కూడా వెంటనే ప్రభుత్వంలో విలీనం చేసి, వారు సర్వీసులో చేరిన నాటినుంచి సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ కళాశాలలో దాదాపు రెండువేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. విద్యార్థులకు సరిపడినంతగా బోధన, బోధనేతర సిబ్బంది లేరు. విద్యార్థుల సంఖ్యను బట్టి 61 మంది లెక్చరర్లు ఉండాలి కానీ ప్రస్తుతం పద్దెనిమిది మంది మాత్రమే పనిచేస్తున్నారు. ఇంకా దాదాపు 43 మంది లెక్చరర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి కావున ప్రభుత్వం వెంటనే ఆ ఖాళీలను విద్యార్థులకు సరిపడినంతగా భర్తీ చేయాలని, అదే విధంగా బోధనేతర సిబ్బంది ఖాళీలను కూడా నియమించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకవెళ్లి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, అంగన్‌వాడీ వర్కర్లకు సంబంధించిన సమస్యను ప్రస్తావిస్తున్నాను. ప్రభుత్వం ఇటీవల జీవో నం.41,42 విడుదల చేసి అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లకు సంబంధించిన అజమాయిషీని గ్రామ పంచాయతీలకు అప్పజెప్పి ఐసిడిఎస్‌ను బలహీనపరచే విధంగా చర్యలు తీసుకోవడం అత్యంత బాధాకరం. రాష్ట్ర వ్యాప్తంగా దీని విషయమై అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు ఆందోళన చేస్తున్నారు. ఏమీ లేనిదానిని సమస్య చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుండడంతో అంగన్‌వాడీ వర్కర్లు ఆందోళనకు గురవుతున్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రిగారు, సంబంధిత మంత్రిగారు కూడా ఆలోచించాలి. ఇప్పటికే వారిచేత కాని పనులు కూడా చేపిస్తున్నారు. గుర్రాలతో తొక్కించవద్దనే పేరుతో మీరు అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు పెద్దఎత్తున మీరు ఏనుగులతో తొక్కించే కార్యక్రమం చేపట్టడం అత్యంత బాధాకరం . కావున వారి న్యాయమైన కోర్కెలను తీర్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు కూడా

మధ్యాహ్న భోజనం పెడుతున్నారు. కానీ అంగన్‌వాడీ సెంటర్లలో ఆరు సంవత్సరాల పిల్లలకు కూడా భోజనం అందించడంలేదు. పిల్లల తల్లిదండ్రులు భోజనం తెచ్చి ఇస్తే పెడతామంటున్నారు. పిల్లలను ఉదయం తొమ్మిది గంటలనుంచి సాయంత్రం మూడున్నర గంటలవరకు ఉంచుకుని తల్లిదండ్రులు తెచ్చిన భోజనం పెడతారట. ఇది ఏమి న్యాయం? ఇపుడున్న పరిస్థితుల్లో గత ముప్పై రోజులనుంచి అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుంది. వారిని అన్ని విధాలుగా వేధింపులకు గురిచేస్తున్నారు. దానికితోడు ఇప్పుడు గ్రామ పంచాయతీలలోని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు వారిపై అజమాయిషీ ఇవ్వడంతో వారింకా వేదనకు గురవుతున్నారు. అంగన్‌వాడీ వర్కర్లను, ఆయాలను ఏడిపించడమంటే మహిళా లోకాన్ని కించపరచడమే అవుతుంది తప్ప మరొకటి కాదు. ఇదే సమస్యపై నల్గొండలో కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్నవారిని చితకబాదారు. ఆ విషయం పత్రికల్లో కూడా వచ్చింది. ఆ విధంగా చేయడం మీరు వారిని ఏనుగులతో తొక్కించిన పరిస్థితి కాదా? పీనుగలను తినేవారు పోయి ఏనుగులు తినేవారు వచ్చారనే పరిస్థితిని తీసుకువచ్చారు. మనం ఎటువైపు పోతున్నాం. అంగన్‌వాడీ వర్కర్లమీద జరిగిన దాడిని మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇందుకు అన్ని విధాలుగా ప్రభుత్వం బాధ్యత వహించాలి. ముఖ్యమంత్రిగారు, మహిళా సంక్షేమ మంత్రి కూడా ఇప్పుడు సభలో ఉన్నారు కాబట్టి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించడంకోసం ఒక సమావేశాన్ని ఏర్పాటుచేయాలని కోరుతున్నాను.

శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి : అధ్యక్షా, ఈ విషయం నోట్ చేసుకున్నానని చెబితే సరిపోతుంది కానీ సమస్య తీవ్రతనుబట్టి ఒకటి, రెండు మాటలు చెబుతాను. ఇటీవలనే అంగన్‌వాడీ కార్యకర్తలందరూ గ్రీవెన్స్ రెడ్రసల్ మీటింగ్ ఏర్పాటుచేసుకుని అందులో చర్చించడం జరిగింది. వారు 28 అంశాలను డిమాండ్ చేయగా, ప్రతి ఒక్క అంశంమీద కూలంకషంగా చర్చించడం జరిగింది. అందులో 16వ అంశంలో వారే అంగన్‌వాడీ సెంటర్లు మూడున్నర గంటలవరకు పనిచేసేందుకు అంగీకరించడం జరిగింది. పెద్ద పిల్లలు, ఆడపిల్లలు, ఇంట్లో ఉండేవారు చిన్నపిల్లల బాధ్యత ఉంది కాబట్టి వారికి వెసులుబాటు కల్పించి, స్కూళ్లకు పంపించేందుకు మేం పనిచేస్తున్నాం కాబట్టి మూడున్నర గంటలవరకు పనిచేస్తామని తల్లిదండ్రులకోరిక మేరకు వీరు ఒప్పుకున్నారు. అంతకు ముందు మూడున్నర గంటలవరకు తెరిచి ఉంచాల్సి ఉన్నా, మేం ఆ సమయాన్ని ఒకటిన్నరవరకు తగ్గించాం. పిల్లలు ఉన్నా, లేకపోయినా వారి కోరికమేరకే మూడున్నరవరకు పెంచడం జరిగింది. అంగన్‌వాడీ కేంద్రాలపై అజమాయిషీని గ్రామ పంచాయతీలకు అప్పచెప్పమన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టుల్లో పనిచేసే వారందరూ గ్రామాల్లోనే ఉంటారు కాబట్టి వారిపై అజమాయిషీని స్థానిక గ్రామ పంచాయతీలకు పర్యవేక్షణకోసం అప్పగించడం జరిగింది. నెలలో మూడుసార్లు సరైన కారణాలు చెప్పకుండా రాకపోయినా, అయిదు రోజులు వరుసగా గైర్హాజరైనా అటువంటివారిమీద చర్య తీసుకోవడానికి పర్యవేక్షణ మాత్రమే వారిపై ఉంటుంది. వారు స్థానిక సంస్థలకు అధికారాలను బదలాయించాలని అడిగిన మేరకు వారికి బాధ్యతలను అప్పగించడం జరిగింది.

శ్రీ నోముల నర్సింహయ్య : అన్ని పక్షాల నాయకులతో ఒక సమావేశం ఏర్పాటుచేయమనండి.

శ్రీ జే.సి.దివాకరరెడ్డి : అధ్యక్షా, గ్రామ పంచాయతీలకు అధికారాలు ఇవ్వాలని అంటున్నారు. అంగన్‌వాడీ సెంటర్ల పర్యవేక్షణ గ్రామ పంచాయతీలకు అప్పగిస్తే మరలా అ అంశాన్ని ఇక్కడ సభలో రెయిజ్ చేస్తున్నారు. వీరి ద్వంద్వ వైఖరి అర్థం కావడంలేదు.

(శ్రీ నోముల నర్సింహయ్య, శ్రీ ఎం .ఏ.గఫూర్‌లనుంచి అంతరాయం)

శ్రీ ఎం .ఏ .గఫూర్ : అధ్యక్షా, ఒక మీటింగ్‌ను అందరు ఫ్లోర్ లీడర్స్‌తో ఏర్పాటుచేయమని మీరు డైరక్షన్ ఇవ్వండి.

శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి : అధ్యక్షా, ఇందులో అంగన్‌వాడీ అసోసియేషన్స్ బాగా ఇన్‌వాల్వ్ అవుతున్నాయి. వారు కోరినప్పుడు మీటింగ్‌లు పెడుతున్నాం. దానికి సంబంధించిన వారందరితో మాట్లాడుతూనే ఉన్నాం. అందుకు అవసరమైన చర్యలను తీసుకోవడం జరుగుతుంది. దీనిలో కూడా రాజకీయం చేయకపోతే చాలా సక్రమంగా నడుస్తుంది. రాజకీయాలు చేయడంతో వేరే విధంగా అవుతుంది. చిన్న పిల్లలకు, బాలింతలకు, గర్భనతులకు న్యాయం చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది. సహృదయంతో అందరూ సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : ఇది చాలా అన్యాయం సార్.

శ్రీ ఎం .ఎ.గఫూర్ : అధ్యక్షా, అందరు ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ పెట్టమనండి.

శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి : అధ్యక్షా, అందరు ఫ్లోర్ లీడర్స్‌తొ మీటింగ్ పెడితే ఏమవుతుందో మనకందరకు తెలుసు. ఎక్కడైనా అంగన్‌వాడీ వర్కర్లు ఇబ్బందులు పడుతున్నారని వ్యక్తపరుస్తుండడంతో వారితో మీటింగ్ పెట్టడం జరుగుతుంది. మరలా పునఃపరిశీలన చేయడం జరుగుతుంది.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, అందరు ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ పెడితే ఏమవుతుంది? ఏమైనా అవుతుందనుకొంటే ఇంక ఈ అసెంబ్లీ ఎందుకు?

మిస్టర్ స్పీకర్ : వారితోగానీ, వారి ప్రతినిధులతోగానీ మీటింగ్ ఏర్పాటుచేయమని కోరుతున్నారు.

శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి : అధ్యక్షా, దీనికి సంబంధించి యూనియన్ నాయకులను పిలవడం జరిగింది. వారితో మాట్లాడుతున్నాం. ఇప్పటికి రెండు, మూడు సార్లు మాట్లాడాం. వారితో మాట్లాడడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. మమ్మల్ని పిలవండి అంటున్నారు. వారి యూనియన్స్ చర్చల్లో పాల్గొంటున్నాయి.

(సీపీయం సభ్యులు వెల్‌లోకి వచ్చారు)

(అంతరాయం)

శ్రీ చాడ వెంకటరెడ్డి : అధ్యక్షా, శాసనసభా పక్ష నాయకులతో మీటింగ్ పెట్టమనండి. సంబంధిత అంశంపైన మాట్లాడతాం. వేరే అంశాలపై మాట్లాడడం కదా.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : మీరు మీ సీట్లకు వెళ్లండి.

(సీపీయం సభ్యులు తమ సీట్లకు వెళ్లారు)

MR.SPEAKER : Would you call a meeting with party representatives?

శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి ః అధ్యక్షా, ఇప్పటికే దీనికి సంబంధించిన యూనియన్ లీడర్లతో చర్చించడం జరుగుతుంది. పంచాయతీలకు అప్పజెప్పామంటున్నారు కాబట్టి పంచాయతీరాజ్ మంత్రిగారు, నేను వారు ఎవరిని పిలవమంటే వారిని పిలిచి మీటింగ్ ఏర్పాటుచేయడం జరుగుతుంది.
మ.12.20

శ్రీ చాడా వెంకటరెడ్డి ః అధ్యక్షా, కోస్టల్ కారిడార్‌కి సంబంధించిన, సెజ్‌లకు సంబంధించిన అంశం. ఇది ప్రశ్న రూపంలో వచ్చినా చర్చకు రాలేదు. ఇప్పుడు కాల్ అటెన్షన్‌లో వచ్చినా దాని పైన చర్చకు వస్తుందన్న కాన్ఫిడెన్స్ లేక జీరో అవర్‌లో తప్పనిసరి పరిస్థితుల్లో ప్రస్తావించవలసి వచ్చింది. అక్కడున్న ప్రజల ఆందోళనను, ఆవేదనను గమనంలోకి తీసుకొని మీ దృష్టికి, సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నాను. మీకు తెలుసు, శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి నెల్లూరు జిల్లా తడ వరకు సముద్రతీర ప్రాంతం . కోస్తా తీరంలో మొదటి ఫేజులో 603 కిలోమీటర్లు, సెకండు ఫేజులో 603నుంచి 972 కిలోమీటర్ల వరకు తీర ప్రాంత భూములను తీసు కోవడానికి ప్రభుత్వం నిర్ణయించి 34 జీఓను విడుదల చేసి దానిపైన చర్యలు తీసుకొంటున్నది. అయితే దీనికి సంబంధించి విశాఖపట్టణం నుండి .... ప్రభుత్వమేమో మేమేమీ భూములను తీసుకోవడం లేదని చెబుతున్నది. కానీ మా దగ్గర చాలా ఉదాహరణలున్నాయి. విశాఖపట్టణం నుండి కాకినాడ మధ్య గల మండలాల్లో భూము లను ఎవరూ కొనగూడదు, అమ్మగూడదని రిజిస్ట్రేషన్ విభాగాన్ని ఆదేశించిన విషయం నిజం కాదా? దానికి సంబంధించి క్లియర్‌గా నేను మంత్రి గారిని అడుగుతున్నాను. అలాగే అచ్యుతాపురం మండలంలో APIIC ద్వారా 9600 ఎకరాలు భూసేకరణ చేసింది వాస్తవం కాదా? రాంబిల్లి మండలంలో కూడా 5600 ఎకరాలు భూమి సేకరించింది నిజం కాదా? రైతులకేమో రు.1 లక్షా 90 వేల నుండి నుండి మీరు రు.2లక్షల 20 వేల వరకే ఇచ్చి అదే కంపెనీ పెట్రో అండ్ పెట్రో కెమికల్స్ ఇన్వెస్టిమెంట్ రీజియన్ వాళ్లకు రు.63 లక్షలకు ఎకరం చొప్పున అమ్ముకుంటున్నారు. ఇది నిలువు దోపిడీ జరుగుతున్న, ఆవేదపడుతున్న పరిస్థితుల్లో మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. నిజాంపట్నం ఓడరేవుకు సంబంధించి 2000 ఎకరాలు అవసరమయితే 25000 ఎకరా లను ఎందుకు సేకరిస్తున్నారు? దానికి సంబంధించి ప్రభుత్వం ఇచ్చే వివరణ ఏమిటని తమరి ద్వారా అడుగు తున్నాను.

పెట్రో కెమికల్స్ సముద్ర తీర ప్రాంతంలో వచ్చినందు వల్ల ఈ కలుషిత జలాలన్నీ సముద్రంలోకి వది లితే సముద్రంలోని చేపలు చనిపోతాయి. దాని ప్రభావం మొత్తం పర్యావరణం మీద కూడా పడుతుంది. సముద్రం మీద ఆధారపడ్డ లక్షలాది మంది మత్స్య కార్మికులు కూడా వృత్తి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుంది. తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చేదేమంటే ఫిషరీస్ డెవలప్‌మెంట్ అథారిటీ పేరుతో నోటిఫికేషన్ ఇచ్చి మొత్తం అన్నీ మండలాలలో కూడా భూములు తీసుకోవడానికి జీఓ ఇచ్చిన విషయం నిజం కాదా అని అడుగు తున్నాను. అలాగే దాదాపు 13, 14 కంపెనీలకు లెటర్లు ఇచ్చి ఈ భూములను సేకరించుకోవడానికి ప్రయ త్నించి అసలు మేము ఎకరం భూమి కూడా తీసుకోలేదని చెప్పి తప్పుదోవ పట్టిస్తున్నారు. అలాగే 34 జీఓను రద్దు చేసినా 373 జీఓ ను ఎందుకు రద్దు చేయలేదని తమరి ద్వారా నేను ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. అలాగే నిన్న హృదయవిదారకమైన బాధాకర సంఘటన ఏమంటే మహబూబ్‌నగర్ జిల్లా పోలేపల్లి సెజ్‌లో బాధితురాలు కందుల నాగమ్మ అనే ఆమె సరియైన నష్టపరిహారం అందక ఆవేదనతో ఆత్మహత్య చేసుకున్నది. సెజ్ బాధితు లను ఆదుకోవడానికి ప్రభుత్వమేమన్నా ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తుందా? లేదా? ఎవరైతే భూములను కోల్పోతున్నా రో, ఆస్థులను కోల్పోతున్నారో వారు తీవ్రంగా నష్టపోతున్న పరిస్థితి ఉంది. అందువలన ప్రభుత్వం కోస్టల్ కారిడా

ర్‌కు సంబంధించిన అంశాలపై అన్నీ పార్టీల మీటింగును ఏర్పాటు చేయడం లేదా ఫ్లోర్ లీడర్స్‌తోనైనా సమావేశం ఏర్పాటు చేయడానికి ముందుకు వస్తుందా లేదా అని తమరి ద్వారా నేను ప్రశ్నిస్తున్నాను. దీనికి సంబంధించిన విషయంలో ప్రభుత్వం ఇప్పటి దాకా 34 జీఓను రద్దు చేశాం, మేము ఇప్పటి దాకా ఒక్క ఎకరం కూడా తీసుకోలేదని చెబుతున్నది. మా దగ్గర ఆధారాలన్నీ ఉన్నాయి. ప్రజలందరూ ఆందోళనలో, ఆవేదనలో ఉన్నారు కాబట్టి స్పష్టమైన సమాధానం ప్రభుత్వం వైపు నుంచి రావాలని అడుగుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : వీళ్ల ఆందోళనను అర్థం చేసుకున్నాం, నేను నోట్ చేసుకున్నాను, సరైన చర్యలు తీసుకొంటాం .

(శ్రీ చాడా వెంకటరెడ్డిచే సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : వెంకటరెడ్డి గారూ, You have gone on record అక్కడ జరిగిన వివరాలన్నీ చెప్పారు. ప్రభుత్వం నోట్ చేసుకున్నది. జీరో అవర్‌లో ఇంత కంటే మాట్లాడటానికి స్కోప్ ఎక్కువ లేదు.

(శ్రీ చాడా వెంకటరెడ్డిచే సభకు అంతరాయం)

మీరు జీరో అవర్‌లో ఒక ముఖ్యమైన విషయాన్ని ప్రస్తావించారు. దానికి సంబంధించిన మంత్రి గారు మాట్లాడతారు. మంత్రి గారూ, మీరు మాట్లాడండి.

శ్రీ మోపిదేవి వెంకట రమణారావు : గౌరవసభ్యులు తెలియచేసిన ఈ కోస్టల్ కారిడార్‌కు సంబంధించిన అంశం మీద గత మూడు రోజుల నుంచి ప్రభుత్వం వైపు నుంచి రిప్లై ఇవ్వడానికి మేము కూడా సిద్ధంగానే ఉన్నాం . కాకపోతే సమయాభావం వల్ల అవకాశం రాలేదు. ఏది ఏమైనప్పటికీ గౌరవ సభ్యులు శ్రీ చాడా వెంకట రెడ్డి గారు అనేక అంశాలను లేవనెత్తారు. ఆ అంశాలకు కోస్టల్ కారిడార్‌కి ఏ విధమైన సంబంధం లేదు. తరువాత కోస్టల్ కారిడార్‌కు సంబంధించి జీఓ నెం.34 ను రద్దు చేయడం జరిగింది. కాబట్టి దీనికి సంబంధించి ఏ విధమైన ఆందోళన చెందవలసిన అవసరం లేదని గౌరవ సభ్యులకు తమరి ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ చెంగల వెంకట్రావు(పాయకరావుపేట) : అధ్యక్షా, మా పాయకరావు పేట నియోజక వర్గంలో ఎస్.రాయవరం మండలంలో ఇంచుమించు 150 ఎకరాలు మేడికొండ అనే ఒక ఆసామి చేతిలో కబ్జా చేయబడియున్నది. దాంట్లో గతంలో మేము ఇద్దామనుకున్నా కూడా కోర్టులో పెండింగులో ఉండటం వల్ల ఏమీ చేయలేకపోయాం . కానీ అక్కడ ఉండే దళితులకు 10 మందికి భూ పంపిణీ కార్యక్రమంలో పట్టాలు ఇచ్చినప్పటికీ కూడా అక్కడ రెవిన్యూ యంత్రాంగం అక్కడున్న దళితులందరికీ పొసెషన్ ఇవ్వలేదు. ఆ భూములను ఎవరైతే ఆక్రమించుకున్నారో అతను వాళ్ల మీద దాడులు చేయిస్తే నేను ఆ విషయాన్ని డిడిఆర్‌సి మీటింగ్‌లో కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి వాళ్లందరికీ పొసెషన్ ఇప్పించడం జరిగింది. కానీ ఇంకా 140 ఎకరాలు అతని ఆక్రమణలో ఉంది. నేను డిడిఆర్‌సిలో అడిగితే డిడిఆర్‌సి ఛైర్మన్ నెల రోజుల్లో ఇస్తామన్నారు, ఇప్పటికీ ఆరు నెలలైనా ఇవ్వని పరిస్థితి ఉంది. నేను శాసనసభలో జీరో అవర్‌లో కూడా అడిగాను. ఇవాల్టికి కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది. ఈ 140 ఎకరాల భూమిని మిగతా దళితులు, పేద వారికి పట్టాలు ఇస్తారా లేదా అని స్పష్టంగా తెలియ చేయవలసిన అవసరం ఉంది. అక్కడ ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎంపీపీ భర్త ఆక్రమణ చేసుకున్నాడు కాబట్టే అక్కడున్న దళితులకు అన్యాయం జరుగుతున్నది. ముఖ్యమంత్రి గారు ఉన్నారు కాబట్టి నాకు సమాధానం చెప్పాలి. కోర్టులో పెండిం

గులో ఉంటే నేను అడిగేవాణ్ణి కాదు. కోర్టు క్లియర్‌గా చెప్పింది ఆ 140 ఎకరాలను అక్కడ ఎవరైతే అర్హులు న్నారో వాళ్లకివ్వమంటుంటే, ఒక కాంగ్రెస్ ఎంపిపి చేతిలో ఉంది కాబట్టే ఇది ఇవ్వడం లేదు. నేను సంవత్సరం నుంచి ఎన్ని సార్లు సభ దృష్టికి తీసుకు వచ్చినా న్యాయం జరగడం లేదు కాబట్టి తగిన నాయం చేయమని కోరు తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : నోట్ చేసుకున్నాం సార్, We will get it examined.

మ. 12.30

SRI PASHA KHADRI

یداحمد پاشاہ قادری: جناب اسپیکر صاحب! کل 6 ڈسمبر ہے۔ ہماری ملک کی جمہوریت پر ایک بدنما داغ اس دن لگا تھا جس کو صدیوں تک کوئی
ں سکتا۔ میں آپ کے ذریعہ اور ریاستی حکومت کے ذریعہ مرکزی حکومت سے یہ کہنا چاہتا ہوں کہ چھ ڈسمبر 1992ء کو بابری مسجد کو شہید کر دیا گیا تھا
سال لبرہان کمیشن کو قائم کیا گیا تھا، اور ہر سال اس کمیشن کی میعاد میں توسیع دی جارہی ہے۔ نہ صرف ہندوستان کا، بلکہ پوری دنیا کا یہ ایک واحد
ہے جس نے سولہ سال کی تکمیل کے بعد بھی اپنی رپورٹ پیش نہیں کی۔ یہ ایک نیا تجربہ ہے۔ حیرت ہوتی ہے کہ سولہ سال کا اتنا طویل عرصہ گذرنے
بھی مرکزی حکومت ہر سال اس کی میعاد میں توسیع دیتی جاتی ہے، جبکہ یہ اتنا سنگین معاملہ اور مسئلہ ہے۔ ہمارا مطالبہ یہ ہے کہ لبرہان کمیشن کی رپورٹ
طلب کیا جائے اور اس کمیشن کی میعاد میں مزید توسیع نہ دی جائے۔ اس کے ساتھ ساتھ ہر مسلمان کی یہ خواہش ہے کہ بابری مسجد اسی مقام پر دوبارہ
اور ہمارا ابھی یہی مطالبہ ہے۔ عدالت میں مقدمہ زیر دوراں ہے۔ مسلم پرسنل لا بورڈ کی جانب سے یہ مقدمہ لڑا جارہا ہے۔ ہمارا مرکزی حکومت
ی مطالبہ ہے کہ وہ مسلسل سماعت کے ذریعہ اس مقدمہ کا جلد سے جلد فیصلہ کرے۔ عدالت کا جو بھی فیصلہ ہوگا، اس کو یقیناً ہر کوئی قبول کرے گا، لیکن
ل بات یہ ہے کہ بابری مسجد کی شہادت کے بعد کے واقعات کے مقدمات کے فیصلے ہو جاتے ہیں، لیکن بابری مسجد کا فیصلہ آج تک نہیں ہوتا۔
Reac کا فیصلہ ہو جاتا ہے، لیکن action کا فیصلہ نہیں آتا۔ تو ہمارا یہی مطالبہ ہے کہ بابری مسجد کو اسی مقام پر دوبارہ تعمیر کیا جائے اور لبرہان
ی میعاد میں مزید توسیع نہ دی جائے، اور اس کی رپورٹ کو طلب کیا جائے، اور بابری مسجد مقدمہ کی مسلسل سماعت کے ذریعہ اس کا جلد سے جلد فیصلہ
ئے۔ کمیشن کی جو رپورٹ ہوگی اور اس کا جو فیصلہ ہوگا، یقیناً ہم کو امید ہے کہ بابری مسجد کی شہادت کے جو لوگ ذمہ دار ہیں، ان کے خلاف سخت سے
روائی کی جائے گی۔

دفرید الدین: اسپیکر صاحب! معزز رکن اسمبلی نے جو کہا ہے، میں نے اس کو نوٹ کر لیا ہے۔ لیکن یہ مسئلہ مرکزی حکومت سے تعلق رکھتا ہے، اور
حکومت کو اس سلسلہ میں توجہ دلانے کی ہم کوشش کریں گے۔

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, నేను ఉదయం కూడా వాయిదా తీర్మానం ఇవ్వడం జరిగింది. మీ ఆదేశం మేరకు చేతివృత్తులు, కులవృత్తులు ఏవైతే వున్నాయో ఆ సమస్యల మీద నేను జీరో అవర్‌లో ప్రతిపాదిస్తున్నాను. ముఖ్యంగా, చేనేతకార్మికులు సుమారు 83 మంది 2008 లో ఆత్మహత్యలు చేసుకున్నారు. మార్చి నెలలో ఇద్దరు, జూన్‌లో ఒకరు, జూలైలో 8 మంది, ఆగస్టులో ఇద్దరు, సెప్టెంబరులో ఆరుగురు, అక్టోబర్‌లో ఐదుగురు, నవంబర్‌లో 41 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. మొత్తం కలుపుకుని సుమారు 83 మంది చేతివృత్తి కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు. గీత కార్మికులు కల్లు దుకాణాలు మూసివేయడంతో సుమారు 11 మంది హైదరాబాదు నగరంలో ఆత్మహత్యలు చేసుకున్నారు. మత్స్య కార్మికులు ఉపాధిని

కోల్పోతున్నారు. ఈ రోజు మీరు సెజ్‌ల పేరిట, కోస్తా కారిడార్‌ల పేరిట భూములు ఇవ్వడంతో, పోర్టులు ఏర్పాటు చేయడంతో మత్స్యకారులు కూడా చాలా ఆందోళనతో వున్నారు. కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, స్వర్ణకారులు, రజకులు, నాయీ బ్రాహ్మణులు, మేదర, దర్జీ, ముదిరాజ్, మూచ్, కటిక, అరెకటిక, వాయిద్య వృత్తి, నీరుడి, కావల్కార్ లాంటి అనేకమంది ఈ రోజు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల కారణంగా వాళ్ల జీవన వ్యయం పెరిగి, మనం వాళ్లకిస్తున్న సహాయ సహకారాలు సరిపోక, ఈ రోజు అనేక రకాలుగా చేతివృత్తుల వారు కుటుంబాలను పోషించలేక, ఆత్మగౌరవాన్ని చంపులేక ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులున్నాయి.

ప్రభుత్వం నుంచి బీసీ, ఎస్సీ, మైనారిటీ, వికలాంగుల, మహిళా కార్పోరేషన్ల నుంచి వాళ్ల ఉపాధి కోసం లోన్‌లు ఇచ్చే సాంప్రదాయమేదైతే వుందో, ప్రభుత్వమైతే శాంక్షన్ చేస్తుందే తప్ప, బ్యాంకుల నుంచి వాళ్లు చెప్పులు అరిగేలా తిరిగినా.... చెప్పులే లేవు చాలామందికి.. చెప్పులేసుకుని తిరిగే అవకాశమే లేదీ వృత్తులవాళ్లకి. ఒకవేళ చెప్పులు వేసుకుని ఈ బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ కూడా ఏ ఒక్క బ్యాంకు కూడా లోన్‌లు ఇవ్వడం లేదు. ఈ రోజు బీసీ, ఎస్సీ కార్పోరేషన్ల ద్వారా మనం మార్జిన్ మనీ ఇవ్వడానికి సిద్ధంగా వున్నప్పటికీ, బ్యాంకుల వాళ్లు లోన్‌లు ఇవ్వక ఈ రోజు వాళ్లు ఉపాధి కోల్పోయి, వలసలు పోతున్నారు, ఆత్మహత్యలకు గురౌతున్నారు, కుటుంబాలను పోషించలేకపోతున్నారు, పెళ్లిళ్లు చేయలేకపోతున్నారు. నిదానంగా ఈ కులవృత్తుల వాళ్లు, చేతివృత్తుల వాళ్లు కనుమరుగయ్యే ప్రమాదమున్నది, ఆ వ్యవస్థ నిర్వీర్యమౌతోంది కాబట్టి ప్రభుత్వం వీళ్లకి ప్రత్యేకంగా నిధులు కేటాయించి, చేతివృత్తుల వాళ్లని, కులవృత్తుల వాళ్లని ఆదుకోవాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, నాకు తెలిసినంతవరకు జీరో అవర్‌లో ఒకే ఇష్యూ వుంటుంది. నా స్నేహితుడు చాలా ఇష్యూలు చెప్పారు. ఏమైనప్పటికీ నోట్ చేసుకుని, మేము తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి ): అధ్యక్షా, డైరెక్ట్‌గా ఇది గౌరవ ముఖ్యమంత్రిగారికే తెలియజేస్తున్నాను. బీడీ వర్కర్లకు గత నాలుగు సంవత్సరాలు నుంచి వేతనం పెంచమంటున్నాము. తరువాత మెట్‌పల్లిలో బీడీ కార్మికులకు ఒక హాస్పటల్ కట్టించాలని అనుకున్నాము. అదీ రాలేదు. బీడీ కట్టలపై పుర్రెగుర్తు, తేలు గుర్తు పెట్టే విషయం ఒకటున్నది. మల్లాపూర్‌కు వచ్చినప్పుడు ఆ గుర్తులను తీసివేయిస్తామని చెప్పారు. ఆ గుర్తును తీసేపించారు. కానీ మళ్లా పెడతామని బీడీ వర్కర్లందరినీ టెన్షన్‌లో పెడుతున్నారు. ఆ పుర్రెగుర్తును పెట్టకుండా ఏర్పాట్లు చేయాలని, బీడీ వర్కర్ల వేజెస్‌ను పెంచేందుకు మీ చాంబర్‌లో అన్నా ఒక మీటింగ్ పెట్టాలని కోరుతున్నాను. నేను డైరెక్ట్‌గా ముఖ్యమంత్రిగారిని రిక్వెస్ట్ చేసేదేమంటే, బీడీ వర్కర్ల వెల్ఫేర్ చూసేదొకటి, నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత నా నియోజకవర్గంలో నేను చెప్పిన పనులు, చెప్పని పనులు అన్నీ కూడా చేస్తున్నారు. మీకు తెలుసు, తిరుమల ఇంజనీరింగ్ కాలేజీ ఒకటి రాలేదు, అదొక్కటి వచ్చేలా చూడండి. తరువాత రీహాబిలిటేషన్ గ్రామాలకు సంబంధించి ఇంతవరకు డబ్బులు రాలేదు...

మిస్టర్ స్పీకర్ : రాములు గారూ... జీరో అవర్‌లో వున్నారు మీరు.

శ్రీ కొమిరెడ్డి రాములు : అల్లూరి రాజిరెడ్డి రోడ్డు డబుల్ చేయించండి. మీ దగ్గరో, ఇంకొక దగ్గరో కూర్చోబెట్టి మొత్తం మీద చేయించండి, ఎవరు జవాబిస్తారో చెప్పండి సార్. ఒక్కటేమో, బీడీ వర్కర్ల వెల్ఫేర్

మీద, ఒకటి తిరుమల ఇంజనీరింగ్ కాలేజీ వున్నది, ఒకటి ఎస్ఆర్ఎస్పీ ముంపు గ్రామాలకు రీహాబిలిటేషన్ డబ్బులు ఇప్పించడం వున్నవి.

MR. SPEAKER : Minister garu... the first item relating to Beedi workers will be made a note

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : సార్, బీడీ వర్కర్ల గురించి నేను నోట్ చేసుకున్నాను. చర్యలు తీసుకుంటాము.

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఎల్లందు) : అధ్యక్షా, రైతుల మీదా, గిరిజనుల మీద పెట్టినటువంటి కేసులను ఎత్తివేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ నేను మాట్లాడుతున్నాను. ఎరువుల కొరత సమయంలో రైతులు ఆందోళన చేస్తే, వారి మీద కేసులు పెట్టి, అరెస్టులు చేయించి జైలుకు పంపించి, మళ్లా వాళ్లకి పలకలు పట్టించి ఫోటోలు తీయించి, జిల్లాలోని అన్ని మండలాల్లో పోలీసు స్టేషన్లలో రౌడీ షీటర్లులాగా ఫోటోలు పెట్టారు. రైతుల ఫోటోలను పోలీసు స్టేషన్లలో తీసివేయాలని, వాళ్ల మీద పెట్టిన కేసులను ఎత్తివేయాలని, అలాగే గిరిజనుల మీద ఫారెస్టు అధికారులు, పోలీసు డిపార్టుమెంటు అధికారులు కేసులు పెడుతున్నారు. పోలవరం ప్రాజెక్టు పునరావాసం కోసం ఆందోళన చేసినటువంటి గిరిజనులపై కేసులు పెట్టారు. అట్లాగే, గిరిజన, గిరిజనేతర భూవివాదాల సందర్భంగా రైతుల మీద కేసులుపెట్టారు. మరివన్నీ చూస్తుంటే, రాజశేఖర్‌రెడ్డి గారి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుల మీద పెట్టిన చాలా రకాల కేసులు ఎత్తివేయడం జరిగింది. మరి, ఈ గిరిజనుల మీద పెట్టిన ఈ కేసులను ఎందుకు ఎత్తివేయడం లేదో? గిరిజనుల మీద ప్రభుత్వానికి వున్న ప్రేమ ఏమిటో దీన్ని బట్టి అర్థమవుతున్నది.

అలాగే పశ్చిమ గోదావరి జిల్లాలో సీపీఐ నారాయణ గారి మీద రాజద్రోహం కేసు పెట్టారు. ఆయనతోబాటు అక్కడున్నటువంటి గిరిజన ప్రజానీకం మీద కూడా కేసులు పెట్టారు. ఆయనొక్కడి మీద మాత్రం ఆ ఒక్క సెక్షన్ తీసేశారు, మిగతా గిరిజనులపై మాత్రం ఆ సెక్షన్‌తోబాటు కేసులు నడుపుతున్నారు. వాళ్లని జైళ్లలో పెట్టి, కొంతమందికి బెయిల్ రాకుండా చేసారు, కొంతమంది బయటకు వెళ్లినా గాని వాళ్లని కండీషన్ల మీద పోలీస్ స్టేషన్లకు పిలుస్తున్నారు. ఆ విధంగా కోర్టులు చుట్టూ తిప్పుతున్నారు. వీళ్లంతా గిరిజనులు. అయినా గిరిజనుల మీద రాజద్రోహం కేసు పెట్టడమేమిటి సార్? గిరిజనుల మీద పెట్టిన ఆ రాజద్రోహం కేసులను గాని, మిగతా కేసులను గాని వెంటనే ఎత్తేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలిచ్చారు. పోలీసులను కూడా చాలా రెస్ట్రెయిన్‌గా వుండమన్నారు, ఇప్పటికే పోలీసులు చాలా రెస్ట్రెయిన్‌గా వున్నారు. కొన్ని చోట్ల తప్పనిసరి పరిస్థితుల్లో కేసులు పెట్టారు. ఎక్కడైనా రైతుల మీద కేసులు వుంటే, ఎత్తేయాలని ముఖ్యమంత్రి గారు ఆదేశాలిచ్చారు. ఆ ప్రకారం హోం శాఖ కూడా నడుచుకుంటుంది. ఏ ఒక్క రైతు మీద కూడా కేసులుండవు, వుంటే కూడా తీసేస్తాం.

శ్రీ పి. విష్ణువర్ధన్‌రెడ్డి (ఆలూరు): అధ్యక్షా, నవనిర్మాణ్ నగర్ అనే ఒక బస్తీ జూబ్లీహిల్స్‌లో వుంది. ఆ బస్తీ గత 25 సంవత్సరాల నుంచి వుంది. అక్కడ నివాసముండేవారు రెగ్యులరైజేషన్‌కు అప్లై చేసుకున్నారు. జి.ఓ. 166 ప్రకారం, 2003 కి ముందు ఏదైతే 80 స్క్వేర్ యార్డ్స్ క్రింద ఏదైతే ఫ్రీ రెగ్యులరైజేషన్ చేస్తామని

గవర్నమెంట్ అందో, ఆ ప్రకారంగా వాళ్ల రెగ్యులరైజేషన్ కోసం అప్లై చేసుకున్నారు. కానీ, ప్రభుత్వం నుంచి ఏ స్పందన రాలేదు. జూబ్లీహిల్స్‌లో వున్న ఆ బస్తీకి సంబంధించిన రెండు ఎకరాల భూమిని డిన్ అని ఒక కంపెనీకి.. డెక్కన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వాళ్లకు ఇవ్వడం జరిగింది. ఆ విధంగా ఇవ్వడం వల్ల, ఆ బస్తీలోని వాళ్లకి ఎటువంటి నోటీసులూ ఇవ్వకుండా వాళ్ల ఇళ్లను డెమాలిష్ చేయడం జరిగింది. చేయడమే కాకుండా, వాళ్లకు దగ్గర్లోని ఎల్లమ్మబండలో స్థలం చూపిస్తామని 60 మందికి చూపించి, మిగతావన్నీ బినామీ పేర్ల మీద వున్నవి. ఇప్పటికీ ఆ కుటుంబాలన్నీ రోడ్ల మీదే వున్నాయి. కాబట్టి, ఇమిడియట్‌గా వాళ్లకి సహాయం చేయాలి. మరి ఈ రెగ్యులరైజేషన్ చేయడానికి ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడం లేదు? ఈ జూబ్లీహిల్స్ షేక్‌పేట్ మండలం క్రిందకు వస్తుంది కాబట్టి, షేక్‌పేట్ మండలంలో పెద్దవాళ్లందరూ గవర్నమెంట్ ల్యాండ్ కోసం అప్లై చేసుకున్నప్పుడు, వాళ్లకి చేయడానికి గవర్నమెంట్ ముందుంటుంది కానీ, పేదవాళ్లకి ఫ్రీ రెగ్యులరైజేషన్‌ను ఎందుకు ఆపిందో నాకు తెలియదు. పేద వాళ్లకి న్యాయం చేయాలని మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను అధ్యక్షా.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను అధ్యక్షా, we will take appropriate action.

మ. 12.40

శ్రీ కె. ధర్మశ్రీ (మాడుగుల): మాడుగుల మండలంలో ఇరిగేషన్ ప్రాజెక్టులు ఎక్కువగానే వున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత కూనవరం-రైవాడ రిజర్వాయర్‌ను ఆధునీకరణకు చేపట్టి 40% వృధాగా పోతున్న నీటిని సేవ్ చేసి అక్కడున్నటువంటి ఆయకట్టుదార్లకు ఇస్తున్నప్పటికీ ప్రత్యేకంగా మాడుగుల మండలంలో వృక్కిగడ్డ, పాలగడ్డ, తారకరామ అనే మూడు రిజర్వాయర్లు వున్నాయి. కేవలం 10 శాతం పనులు పెండింగ్‌లో వున్నాయి. 90 శాతం పనులు పూర్తి అయినవి. పెండింగ్‌లో వున్న పనులకు సంబంధించి ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు క్లారిఫికేషన్ కోసం పంపిస్తుంటే ఎప్పటికప్పుడు queries వేసి పంపిస్తున్నారు. మంత్రివర్యులు దీని మీద దృష్టి పెట్టి కేవలం రూ. 50 లక్షలు రిలీజ్ చేస్తే నాలుగు ప్రాజెక్టులు పూర్తి అవుతాయి. ప్రభుత్వం చాలా చిత్త శుద్ధితో ఇప్పటివరకు ఈ నాలుగు ప్రాజెక్టులకు రూ.78 కోట్లు ఖర్చు పెట్టినా మిగతా పనులను వచ్చే రెండు మాసాలలో పూర్తి చేసుకున్నట్లయితే అదనంగా 5 వేల ఎకరాల ఆయకట్టు కలవడానికి, ఆథరైజ్డ్ ఆయకట్టుదార్లకు నీరు ఇవ్వడానికి అవకాశం వుంటుంది. చివరగా కొర్రైల్ సబ్ మైనర్ కెనాల్ అనేది కోనార్ రిజర్వాయర్‌కు సంబంధించి వుంది. దీని పనులు ప్రారంభించడానికి ఎస్.ఇ గారు ఎప్పటికప్పుడు నివేదికలు పంపిస్తున్నా అక్కడ ఇన్-ఫ్లో సరిపోదని సీ.ఇ గారు రిజెక్ట్ చేస్తున్నారు. ఎస్.ఇ గారు పాజిటివ్ రిపోర్ట్ వ్రాసి పంపించారు కాబట్టి మంత్రి గారు దీని మీద దృష్టి పెట్టి కొర్రైల్ సబ్ మైనర్ కెనాల్‌కు కేవలం రూ.25 లక్షలు మంజూరు చేస్తే సుమారు 350 ఎకరాలకు అదనంగా నీరు ఇవ్వడానికి అవకాశం వుంటుంది. ఇప్పుడు ఆథరైజ్డ్ ఆయకట్టుదార్లకు నీరు ఇవ్వలేని పరిస్థితి వుంది. మొత్తం రూ. 60 లక్షలతో నాలుగు ప్రాజెక్టులు పూర్తి అయి సుమారు 5 వేల ఎకరాలకు అదనంగా నీరు ఇవ్వడానికి అవకాశం వుంటుంది కాబట్టి వీటిని వెంటనే పూర్తి చేసినట్లయితే జలయజ్ఞంలో భాగంగా ప్రభుత్వానికి కూడా మంచి పేరు ప్రతిష్ట వస్తుంది. ముఖ్యమంత్రి గారు కూడా ఎంతో చక్కని నిర్ణయం తీసుకొని చేస్తున్నారు కాబట్టి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఇరిగేషన్ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: గౌరవ శాసన సభ్యులు ప్రస్తావించిన విషయాన్ని ప్రభుత్వం తప్పనిసరిగా పరిశీలిస్తుందని, అవసరమైతే మరల వారితో కూడా మరొకసారి చర్చించి సరైన నిర్ణయం తీసుకుంటామని ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

MR SPEAKER: Yes, we have 4 condolences. I will just move the motion…it is already quarter to one, that's enough now….

శ్రీ ఏ.ఎస్. మనోహర్ (చిత్తూరు): చాలా సంతోషం సార్. గత మూడు అసెంబ్లీ సమావేశాల నుండి అడిగినా అవకాశం ఇవ్వకపోయినా ఈ సారి అవకాశం ఇచ్చారు. ముఖ్యంగా,రాష్ట్రంలో ఇందిరా క్రాంతి పథకం "వెలుగు" ప్రాజెక్ట్ క్రింద గత 6,7 సంవత్సరాలుగా పనిచేస్తున్న 6500 మంది ఉద్యోగులను పర్మనెంట్ చేస్తామని ముఖ్యమంత్రి గారు మాట ఇచ్చినా ఇంతవరకు చేయలేదు. వీళ్ళలో చాలామంది MVKs, CCS, AMS లుగా చేస్తున్నవారు, ఇంకా ఇతర విధాలుగా పనిచేస్తున్న వారున్నారున్నారు కొబట్టి వారినందరిని పర్మనెంట్ చేయాలని కోరుతున్నాను. అలాగే అదే శాఖలో సంఘమిత్ర లో పనిచేస్తున్న వాళ్ళకు కూడా పే ఫిక్సేషన్ చేసి వారికి ఆర్థికంగా సహాయపడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. ప్రాబ్లమ్ సాల్వ్ కూడా అయింది. మరల మీరు దానిని రాజకీయం చేసే ప్రయత్నం చేయవద్దు.

శ్రీ ఎస్. రామలింగారెడ్డి(దొమ్మాట): దొమ్మాట నియోజక వర్గంలో రెండు వందల గ్రామాలకు సంబంధించిన మూడు లక్షల ప్రజల సమస్య ఇది. గౌరవ ముఖ్యమంత్రి గారు స్వయంగా ఇచ్చిన హామీ కూడా అమలు కావడం లేదు కాబట్టి ముఖ్యమంత్రి గారు దీని మీద స్పందించాలని మీ ద్వారా రిక్వెస్ట్ చేస్తున్నాను. సిద్దిపేట నియోజక వర్గానికి తెలంగాణ ఉద్యమ సారధి ప్రియతమ నాయకుడు కెసిఆర్ గారు ఎలాగైతే లోయర్ మానేరు నుండి 150 గ్రామాలకు మంచినీరు అందించే స్కీమ్ తెచ్చారో ఆ స్ఫూర్తితో మా దొమ్మాట నియోజక వ ర్గానికి కూడా మంజీరా నీరు ఇవ్వాలని మేము చేసిన రిక్వెస్ట్‌కు ప్రభుత్వం స్పందించి స్కీమ్ మంజూరు చేసినా కూడా ఇంతవరకు పనులు వేగవంతం కాలేదు. 2007 వ సంవత్సరంలో మెదక్ జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశాన్ని జిల్లా కేంద్రం సంగారెడ్డిలో ముఖ్యమంత్రి గారు నిర్వహించినప్పుడు అక్కడున్న ఇఎన్‌సీ గారి హామీ తీసుకొని 2008 వ సంవత్సరం మే నాటికే సింగూరు జలాల నుండి దొమ్మాట నియోజకవర్గ ప్రజలందరికి మంచినీరు సరఫరా చేస్తామని హామీ ఇచ్చినప్పటికి ఇంతవరకు అమలు జరగలేదు. ఎక్కడి గొంగళి అక్కడే అన్నట్లు పనులు వేగవంతం కావడం లేదు. మూడు, నాలుగు నెలల్లో ఎన్నికలు వచ్చే పరిస్థితి వచ్చింది కాబట్టి, వాస్తవంగా మూడు లక్షల మంది గుక్కెడు మంచినీటి కోసం ఎదురు చూస్తున్నప్పటి ఈ స్కీముకు డబ్బులు ఎందుకు కేటాయించడం లేదు? ఎందుకు పనులు జరగడం లేదు? పెద్ద, పెద్ద కంపెనీలు కాంట్రాక్టు తీసుకున్నప్పటికి ఏ ఒక్కరు పనిని ప్రారంభించక పోయినా RWS Department ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదు. దీనిపై ముఖ్యమంత్రి గారు స్పందించాలని కోరుతున్నాను.

MR SPEAKER: Any one Minister can make a note of this.

SRI PONNALA LAKSHMAIAH: I have made a note of this. ముఖ్యమంత్రి గారు ఇచ్చిన అన్ని వాగ్దానాలను కూడా వివిధ దశలలో అమలు పరుస్తున్నాం. ఇది కూడా వాటిలో భాగంగా అమలుపరచే దిశలో వున్నాం.

శ్రీ బి. సారయ్య(వరంగల్): రాష్ట్రంలో హైదరాబాద్ తరువాత వరంగల్ పెద్ద నగరం. సుమారు 7 లక్షల నుండి 8 లక్షల వరకు జనాభా వున్న వరంగల్ కార్పోరేషన్‌లో 53 డివిజనులున్నారు. ఈ మధ్యనే గౌ. ముఖ్యమంత్రి గారు ప్రతి మండలానికి రూ. 90 లక్షలు అభివృద్ధి కోసం ఇవ్వడం జరిగింది. వరంగల్ కార్పోరేషన్‌కు కూడా ఒక కోటి రూపాయలు ఇవ్వడం జరిగింది. అక్కడ సిసి రోడ్లు, డ్రైనేజి చాలా అధ్వాన్న పరిస్థితి వున్నాయి కాబట్టి కార్పోరేటర్లంతా చాలా ఆందోళన చెందుతున్నారు. వరంగల్ కార్పోరేషన్‌లో వున్న 53 డివిజన్లకు గాను ప్రతి డివిజన్‌కు రూ. 10 లక్షలు చొప్పున ఇవ్వవలసిందిగా ఈ సందర్భంగా మీ ద్వారా ప్రభుత్వాకినికి విజ్ఞప్తి చేస్తున్నాను.

SRI N RAGHUVEERA REDDY: I will make a note of this.

MR SPEAKER: Now, Condolence motions.

## సంతాప ప్రతిపాదనలు

### 1. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ బలుసు రామారావు మృతిపట్ల

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Balusu Rama Rao, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Sri Balusu Rama represented from Peddapuram Assembly Constituency of East Godavari District during 1983 to 1985 and 1985 to 1989. He rendered enormous services for the poor, down trodden and weaker sections of the Society.

He expired on 2nd November, 2008.

### 2. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ టి.ఎస్. శ్రీనివాసులు రెడ్డి మృతిపట్ల

"This House places on record its deep sense of sorrow at the demise of Sri T.S. Srinivasulu Reddy, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Sri T.S. Srinivasulu Reddy represented Thambalpally Assembly Constituency of Chittoor District during 1978 to 1983. He rendered enormous services for the development of his Constituency.

He expired on 13th November, 2008.

### 3. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ తుమ్మల వెంకట రమణా రెడ్డి మృతిపట్ల

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Tummala Venkatramana Reddy, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Sri Tummala Venkatramana Reddy represented Metpally Assembly Constituency of Karimnagar District during 1999 to 2003. He strived hard for the development of his Constituency.

He expired on 13th November, 2008.

### 4. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీమతి పత్తి మణెమ్మ మృతిపట్ల

"This House places on record its deep sense of sorrow at the demise of Smt Prathi Manemma, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Smt Prathi Manemma was represented Penugonda Assembly Constituency of West Godavari District during 1983 to 1985 and 1985 to 1990. She was the Minister for Women & Child Welfare during the 1986-87 in the Cabinet of Sri N.T. Rama Rao. She participated in Quit India Movement and was in jail for 16 days. She strived hard for the development of her Constituency.

She expired on 3rd December, 2008.

(The House then observed two minutes of silence in respect of departed Souls)

మ. 12.50

MR. SPEAKER : Now, we will continue the short discussion on "Babli Project". The discussion is already over. The Minister for Major Irrigation will give reply to the discussion.

(ఈ దశలో టి.ఆర్.ఎస్ సభ్యులు "కాంగ్రెస్ నాయకుల్లారా! మా గుండెల్లో చోటు కావాలన్నా మేము వేసే ఓటు కావాలన్నా తెలంగాణా తీసుకురండి. తెలంగాణా లేకుండా మా ఊరికి రావద్దు " అనే ప్లకార్డులతో పోడియం వద్దకు వచ్చారు. తదుపరి 'తెలంగాణాపై శాసనసభలో తీర్మానం చెయ్యాలి' అనే నినాదాలిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు. )

బాబ్లీపై మినిష్టరు గారి రిప్లై ఉంటుంది . Let the reply be completed. During the B.A.C., meeting there was a consensus that we should adopt a unanimous resolution. The Government is coming forward with a resolution. ముఖ్యమంత్రిగారు రిజల్యూషన్ మూవ్ చేస్తారు. బాబ్లీపై షార్ట్ డిస్కషన్ ఉంటుంది.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు చట్టసభలో తీర్మానాన్ని ప్రవేశపెడతారు. అందుకు అనుమతి ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

(పోడియం వద్ద ఉన్న టి.ఆర్.ఎస్ సభ్యులనుండి సభకు అంతరాయం )

MR. SPEAKER: I will take up the issues as per agenda. నిన్న చర్చ పూర్తయింది ఇప్పుడు గవర్నమెంట్ రిప్లై ఉంటుంది. బాబ్లీ అంశం పూర్తయిన తరువాత తదుపరి అంశం తీసుకుంటాము. I request the Members to go back to their seats.

## ప్రభుత్వ తీర్మానము

**" గోదావరి నదిపై బాబ్లీ మరియు 11 ఇతర ప్రాజెక్టుల అక్రమ నిర్మాణం చేపట్టి నందున వాటిని తక్షణమే ఆపివేయుటకు వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా కేంద్రాన్ని కోరుతూ "**

**(ఆమోదించబడినది)**

DR. Y.S. RAJASEKHARA REDDY: Speaker sir, I beg to move:

" That the House expresses its concern and urge upon the Government of India to take all possible steps to ensure immediate stoppage of the illegal projects on Godavari River namely Babhali and eleven other projects.

The Babhali Project, which is being constructed in the foreshore area of SRSP is blatantly illegal. The other eleven projects are in the violation of the Godavari water dispute Tribunal Award. These projects, if allowed would cause irreparable loss to the State of Andhra Pradesh.

The House unanimously resolves to request the Government of India immediately to take all possible steps to stop the illegal projects on Godavari River by Maharashtra State. "

MR. SPEAKER: Resolution moved.

( టి.ఆర్.ఎస్ సభ్యులు పోడియం వద్ద నిలబడి" తెలంగాణా కాంగ్రెస్ ఎమ్ఎల్ఏల్లారా నోళ్లు విప్పండి'', 'జై తెలంగాణా, జై జై తెలంగాణా' అని నినాదాలివ్వసాగారు)

Please go back to your seats. We are going as per the agenda. (టి.ఆర్.ఎస్ సభ్యులను ఉద్దేశించి) ఈ అంశం మీద మీరు కూడా మాట్లాడండి. హరీష్‌రావుగారు మీకంతా తెలుసు కదా.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, ఈ తీర్మానాన్ని మేము పూర్తిగా బలపరుస్తున్నాము. అయితే, నేను ముఖ్యమంత్రిగారిని డిమాండ్ చేసేదేమంటే ఈ తీర్మానంతోనే లాభంలేదు 294 మంది ఎమ్ఎల్ఏలందరం కలిసి ఢిల్లీకి వెళ్లి పోరాడదాము. ఎట్టి పరిస్థితులలోనూ 12 ప్రాజెక్టులను ఆపవలసిన అవసరమున్నది. అందుకు ముఖ్యమంత్రిగారిని నాయకత్వం వహించవలసిందిగా నేను కోరుతున్నాను. ఈ రోజు ఈ తీర్మానం పెట్టి వదిలేస్తే రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతుంది. తెలంగాణాలోని వెనుకబడిన ఆరు జిల్లాలు ఎడారిగా మారిపోయే ప్రమాదం ఉంది. 18 లక్షల ఎకరాలను పూర్తిగా నష్టపోయే పరిస్థితి వస్తుంది. దయచేసి మీరు లీడర్‌షిప్ తీసుకోండి, మేమందరం సహకరిస్తాము, మా సంఘీభావాన్ని

ప్రకటిస్తాము. ఎట్టి పరిస్థితులలో బాబ్లీ గానీ మిగిలిన 11 ప్రాజెక్టులను ఆపవలసిన బాధ్యత మీది. మహారాష్ట్ర ప్రభుత్వం మీది, ఢిల్లీలో ప్రభుత్వం మీది. ఆంధ్రలో మీరున్నారు. ఈ విధంగా తెలంగాణా ప్రజలకు అన్యాయం చెయ్యనివ్వద్దండీ. దయచేసి ఈ విషయంలో అన్నివిధాలా పోరాడదాము. టిఆర్ ఎస్ వాళ్లు అనధికార తీర్మానం పెట్టారు. మీరు కూడా ఆరోజు చెప్పారు. మీరు ఆ తీర్మానం పెట్టండి మేము సహకరిస్తాము.

( టిడిపి సభ్యులు తమ హర్షధ్వానాలు తెలియచేశారు. )

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఈ రోజు ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాము. దాదాపు 2004లో మొదలు పెట్టి మహారాష్ట్ర వారు ఇప్పటికే 10 ప్రాజెక్టులు పూర్తి చేశారు. 11 వ ప్రాజెక్టుకు గేట్లు పెట్టలేదు కానీ మిగతా వాటన్నింటికీ గేట్లు కూడా పెట్టేశారు. నేనదేమంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఉంది. అందరము యునానిమస్‌గా వెళ్లి పోరాడదాము. ఏదో కంటితుడుపుగా తీర్మానం పెడితే చాలదని, ఆ ప్రాజెక్టులను నిలిపి వేయాల్సిన అవసరం ఉందని తమ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికిమనవి చేస్తున్నాను, అదే విధంగా టీఆర్ఎస్ సోదరులు చేస్తున్న అనధికార రిజల్యూషన్‌కు ఖచ్చితంగా అవకాశమివ్వవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(పోడియం వద్ద టిఆర్ఎస్ సభ్యులు జై తెలంగాణా, జై జై తెలంగాణా అని నినాదాలివ్వసాగారు)

శ్రీ చాడ వెంకటరెడ్డి : అధ్యక్షా, ఈ రోజున ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మేము బలపరుస్తున్నాము. ఇందుకు సంబంధించి కేంద్రప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికి ముఖ్యమంత్రిగారే స్వయంగా నడుంబిగిస్తే బాగుంటుంది. ఈనాడు మొత్తం 42 మంది పార్లమెంటు సభ్యులు, అదేవిధంగా శాసనసభ్యులమందరం కలిసి పార్లమెంటుకు వెళ్లి ఇల్లీగల్‌గా కడుతున్న ప్రాజెక్టును ఆపడానికి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావలసిన అవసరముందని నేను తమద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అలాగే, తెలంగాణా అంశంపై తప్పనిసరిగా ప్రభుత్వం వైపు నుండి కూడా తీర్మానం ప్రవేశపెట్టి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MR. SPEAKER: Once again I am requesting the Members to go back to their seats.

మ.1.00

( టిఆర్ఎస్ శాసన సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ ఇ.రాజేందర్:అధ్యక్షా, తెలంగాణా జిల్లాలకు జీవనాడి అయిన ప్రాజెక్టు అయినప్పటికి కూడా ఈ ఉమ్మడి రాష్ట్రంలో 52 సంవత్సరాల కాలంలో మాకు న్యాయం జరగలేదు. కాబట్టి ఇవాళ మేము కోరేది ఇవాళ అన్ని పక్షాలు, అన్ని పార్టీల వాళ్లు కూడా తెలంగాణాపై తీర్మానం చేయాలని చెబుతున్నారు. దాని ప్రకారంగా దయచేసి మా హక్కులను కర్బ్ చేయడానికి, స్పీకర్‌గారు తెలంగాణా బిడ్డగా మేము వ్యవహరిస్తున్నాము.

మిస్టర్ స్పీకర్: మీరు ఒక్క నిముషం వినండి, ఇప్పుడు కన్‌ఫ్యూజన్ క్రియేట్ చేస్తున్నారు. రాజేందర్‌గారు, మీరు వినండి, ఇప్పుడు ఇది బాబ్లీ సబ్జెక్టుపైన రిజల్యూషన్ మూవ్ అయినది దాని పైన మాట్లాడండి. ఆ తరువాత ఎజండాలో వున్నది ఆ విధంగా వెళ్లండి, మీరు పూర్తి చేయండి.

శ్రీ ఇ.రాజేందర్: అధ్యక్షా, మేము ఇంతకు ముందే చెప్పాము, ఇది మా తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన ప్రాజెక్టే, కాని తెలంగాణా రాష్ట్రం రాకుండా మా ప్రాజెక్టులలోకి నీళ్లు రావు. తెలంగాణా రాష్ట్రం రాకుండా మా ఉద్యోగాలు రావు. తెలంగాణా రాష్ట్రం రాకుండా మా బ్రతుకులు బాగుపడవని 52 సంవత్సరాల క్రితమే వినిపించింది. కాబట్టి మేము అనధికార తీర్మానం మువ్ చేస్తాము. దానిని ఎలా చేయాలని చెప్పి కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: రాజేందర్‌గారు, మీరు ఈ రిజల్యూషన్ కంటే ఎక్కువ తరువాత వచ్చే నాన్ అఫిషియల్ రిజల్యూషన్ గురించి మాట్లాడారు You have spoken entirely on your resolution only. I have told you that I will take it up in an order.

(టిఆర్ఎస్ శాసన సభ్యుల నుంచి అంతరాయం)

What is this?

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, బాబ్లీ ప్రాజెక్టుపైన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మా పార్టీ తరుపున మద్దతు ఇస్తున్నాము. ఇది రెండో తీర్మానం . ఇంతకుముందు కూడా బాబ్లీ ప్రాజెక్టుపైన ఒక తీర్మానం పెట్టాము. ఆ తీర్మానం ఢిల్లీకి చేరివుంటుంది. ఎందుకంటే అసెంబ్లీ ద్వారా పంపి వుంటారు మరి అది ఎక్కడకు పోయిందో తెలియదు. ఇది రెండవ తీర్మానం, ఇంతకుముందు చెప్పినట్టు తెలంగాణా ప్రజలకు సంబంధించిన, 6 జిల్లాలకు సంబంధించిన జీవనాడి అయినటువంటి ఈ యొక్క గోదావరి నది జలాలు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పరిరక్షణ కోసం ఈ యొక్క తీర్మానానికి మద్దతు ఇస్తున్నాము. అదే విధంగా తెలంగాణాకు సంబంధించిన అనధికార తీర్మానాన్ని నేను ఇంతకు ముందే శాసన సభలోప్రవేశపెట్టాను. అప్పుడు టిఆర్ఎస్ శాసన సభ్యులు అధికార పక్షాన ఉన్నారు, అప్పుడు నాకు సపోర్టు చేయలేదు. ఇప్పుడైనా వాళ్లు ముందుకు వచ్చి అనధికార తీర్మానం పెట్టుకున్నారు. ఇప్పుడు అయినా ఆ తీర్మానానికి అవకాశం ఇవ్వండి. మేము అందరం కూడా అనధికార తీర్మానానికి సపోర్టు చేస్తామని కోరుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మినిస్టర్‌గారు ఈ బాబ్లీ ప్రాజెక్టుపైన చర్చ బాగా జరిగింది. Would you like to respond to that?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ అంశం మీద.............అవును బిఎసిలో బాబ్లీ ప్రాజెక్టువల్ల తెలంగాణాకు నష్టం జరుగుతుందని అన్నారు. తెలంగాణా ఆయకట్టుకు నీరు ఇవ్వవలసిన అవసరం లేదా?

(అంతరాయం)

(AT THAT JUNCTURE, THE HON'BLE MEMBERS, WHO WERE DISRUPTING THE HOUSE BY STANDING AT THE PODIUM RUSHED TO THE PLACE OF SRI PONNALA LAKSHMAIAH AND OBSTRUCTED THE HON'BLE MINISTER FROM GIVING REPLY)

MR. SPEAKER: That is not right. Let there be some order in the House.

(అంతరాయం)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, చాలా విషయాలు ప్రస్తావించవలసిన అవసరం వుంది.

(అంతరాయం)

MR. SPEAKER: (ADDRESSING SRI T. HARISH RAO) The Minister has a responsibility to give reply to the debate. హరీశ్వరరావుగారు వారికి బాధ్యత వుంది. I request the Members to go back to their seats.

(అంతరాయం)

Rajender Garu! You ask your Members to resume their seats

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, బాబ్లీ ప్రాజెక్టు విషయంలో తెలంగాణా ఆయకట్టును పరిరక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అనేక విషయాల మీద చర్చించవలసిన అవసరం వున్నది. ప్రతిపక్షాలు ఎన్నో అవస్తవాలు సభ ముందరకు తీసుకొని వచ్చారు.

(అంతరాయం)

MR. SPEAKER: This is not proper. I request the Members to resume their seats.

(అంతరాయం)

Ramalinga Reddy, it is not proper on your part. You are named. The House cannot function like this.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, ఈ బాబ్లీ ప్రాజెక్టు విషయంలో కాని మహారాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న 11 అక్రమ ప్రాజెక్టుల విషయంలో కాని చాలా విషయాలు ప్రజలకు తెలియచేయవలసిన అవసరం వున్నది. ఇది నా బాధ్యతగా ప్రభుత్వ పరంగా సమాధానం చెప్పవలసిన అవసరం వున్నది.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారిని సమాధానం ఇవ్వనీయండి .

(INTERRUPTIONS)

The question is:

" That the House expresses its concern and urge upon the Government of India to take all possible steps to ensure immediate stoppage of the illegal projects on Godavari River namely Babhali and eleven other projects.

The Babhali Project, which is being constructed in the foreshore area of SRSP is blatantly illegal. The other eleven projects are in the violation of the Godavari water dispute Tribunal Award. These projects if allowed would cause irreparable loss to the State of Andhra Pradesh.

The House unanimously resolves to request the Government of India immediately to take all possible steps to stop the illegal projects on Godavari River by Maharashtra State. "

(PAUSE)

The motion was adopted and the Resolution was passed.

## పన్నెండవ శాసన సభ పదిహేనవ సమావేశపు గణాంక వివరముల పట్టిక

MR. SPEAKER: The statistics of the entire proceedings of the House will be placed on the Table of the House. Now, with the permission of the House I adjourn the House sine die.

(Then the House adjourned sine die at 1.06 p.m.)